*Issued*— 9-4-1955

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## THURSDAY, 13th MAY 1954

## VOLUME VII — No. 4

*CONTENTS*


| | | |
|---|---|---|
| I | Questions and Answers | 253—284 |
| II | Point of order re: discussion of non-official Bills and Resolutions | 284—285 |
| III | Motions — Motion re: disapproval of the policy of the Government regarding the non-allotment of a day for discussion of the Ramamurthy Committee Report on Prohibition | 285—286 |
| IV | Adjournment Motion re: Closure of 33 schools in Guntur District | 286—290 |
| V | Non-Official Business; | |
| | (A) BILLS— | |
| | (1) The Madras Village Panchayats (Andhra Amendment) Bill, 1954 | 290—292 |
| | (2) The Madras Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1954 | 292—293 |
| | (3) The Andhra University (Andhra Amendment) Bill, 1954 | 293—294 |
| | (B) RESOLUTIONS— | |
| | Inclusion of hutments in Gramakantham | 294—334 |


PRINTED BY SREE PANDURANGA PRESS, ELURU
FOR THE SUPERINTENDENT
ANDHRA GOVERNMENT PRESS
KURNOOL

1955

# ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Thursday, the 13th May 1954**

The House met in the T. L N Sabha Hall, University Campus, Waltair, at Nine of the clock, Mr. Speaker (The hon Sri N. Venkatramaiya) in the chair.

## QUESTIONS AND ANSWERS

### STARRED QUESTIONS

*Re-employment in the Electricity Department.*

*481 Q. .—Sri K. KRISHNA RAO — Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(*a*) Further to answer to question No. 876, dated 22-7-53, in the Madras Legislative Assembly, whether any of the 3,341 employees referred to in the answer, have been taken back into service in the Electricity Department; and

(*b*) if so, how many?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(*a*) Yes.

(*b*) Six hundred and fiftysix (656).

yes అంటే 'అవును'. Six hundred and fifty six అంటే ఆరు వందల యాభైయారు.

Sri K. KRISHNA RAO:—3341 Electricity Department పనివారలను తగ్గింపుచేశామని అన్నారు. అందులో 656 మందిని తిరిగి తీసుకొన్నామని చెప్పారు. మిగిలిన వారిని తీసుకొంటారా లేక కొత్తవాండ్లను తీసుకొను చున్నారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఈ మొత్తం లో మన ఆంధ్రలోనే గాక, మద్రాసు రాజధానిలో కూడ తీసి వేయబడినవారు ఉన్నారు. వాండ్లందరిని మనము తీసుకొనుటకు వీలులేదు. ఆంధ్రలో తీసివేయ బడినవారు 1581. వారికి provision చేస్తూఉన్నాము.

Sri C. SUBBARAYUDU — ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో Fitter లు, మొదలయిన పనివార్ల కొరతవల్ల పనులు కుంటుపడుతూ ఉన్నవి. వాటిని భర్తీ చేయుటకు ప్రభుత్వం ఏమైనా చేసిందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI —15 వందల మంది తీసివేయబడిన వారిలో అనేకరకముల పనివారు ఉన్నారు. గాని వాండ్లందరు కూడా Electricity Department కు పనికిరారు. వాండ్లలో చాలామంది casual labourers ఉన్నారు.

Sri P. PUNDARIKAKSHACHARYULU —ఆంధ్ర రాష్ట్ర విభజన సందర్భమున ఎక్కడి సరకులు అక్కడ stop చేయడం జరిగింది. ఆ works ను ఇప్పుడు resume చేశారా?

The Hon. Sri N. SANJEEVA REDDI :— అన్ని works resume చేశాము.

Sri T. POTHA RAJU — ఈ తీసుకొన్నటువంటి 656 మందిని ఏఏ categor es లో వేశారు ? N. M. R. లో వేశారా?

The Hon. Sri N. SANJEEVA REDDI.— అన్ని categories లోను ఉంటారు. వాండ్ల లేబరునుబట్టి పనులను బట్టి వేశాము Separate question వేస్తే పూర్తి జవాబు ఇస్తాను.

Sri M. VEERABHADRAM — O. S. S. క్రింద తీసుకొన్నారా ? workers change క్రింద తీసుకొన్నారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI — Separate question వేస్తే చెప్తాను.

Sri T. N. VENKATASUBBA REDDI :—Will the Government assure us that whenever there are vacancies in the posts of linesmen, supervisors etc. the men who are retrenched among these 3,341 employees will be given preference if they are eligible to those posts?

The Hon. Sri N. SANJEEVA REDDI :— I can, assure the hon. Member that that will be done. In fact

that should be the general policy of the Government and shall certainly try to adopt it.

Sri M. HANUMANTHA RAO:— అధ్యక్షా, ఆంధ్ర దేశంలో 1000 మందికి పైగా తీసివేయబడినవారు ఉన్నారు ఆరు వందలవరకు, ఇంతవరకు తీసుకొన్నారు. ఈ పాతవారిని కావలసినపుడు పనికి తీసుకొంటారా?

The Hon Sri N SANJEEVA REDDI — అదే T. N. వెంకటసుబ్బారెడ్డిగారు అడిగిన ప్రశ్న. వాండ్లు పనికి ఉపయోగపడేటట్లైతే, పాతవాండ్లకే preference ఇస్తాము.

*Recovery of the amount spent on works under the Madras irrigation tanks improvement Rules.*

*482. Q. — Sri G YELLAMANDA REDDI — Will the Hon. the Minister for Land Revenue be pleased to state :

(a) whether the Government propose to recover the invested amount spent on works under rule 6 of the Madras Irrigation Tanks Improvement Rules 1950 ;

(b) if so, whether the ayacutdars were informed of this fact prior to the execution of the works, and

(c) if not, whether the ryots can pay the same in these hard days ?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) Yes

(b) Yes, whenever possible.

(c) The capacity of the ryots to pay the cost of the work under ths present condition is taken into consideration.

Sri B. KRISHNAMURTHY RAO:— అధ్యక్షా, Madras Irrigation Tanks Improvement Rules of 1950 చెప్పుతారా?

The Hon. Sri K. KOTI REDDI:— అరగంట కొంచెం పైగా పట్టుతుంది.

Sri B. KRISHNAMURTHY RAO:— అయితే main principles మాత్రం చెప్పండి.

The Hon. Sri K. KOTI REDDI:— సారాంశము, రైతువారీగాని ఇనాందారీ ఎస్టేటులలో గాని, చెరువుల capacity ని increase చేయవలసి వచ్చినగాని efficiency ఎక్కువ చేయవలసి వచ్చినపుడుగాని, దానిని గవర్నమెంటు రిపేరుచేయించి, దానివల్ల లాభముపొందే వారివద్దనుంచి, 500% వరకు గవర్నమెంటు వసూలు చేయవచ్చును. అని చట్టముయొక్క ఉద్దేశం.

Sri G. YELLAMANDA REDDI — కాని మొత్తం కూడా వసూలుచేస్తామనే మరతు రైతుల శక్తినిబట్టి చూస్తే సరిఅయి నదికాదు. రైతులకు improvement చేస్తామని నోటీసు చేయకుండా కూడ చేశారా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఈ సందర్భంలో చావళ్ళవద్దగాని tank ల వద్దగాని నోటీసు ఇచ్చివుండవచ్చును. చెరువును వృద్ధిచేయుటవల్ల రైతు ఎంతలాభమును పొందునో అందులో గవర్నమెంటుకు అర్థభాగము ఇవ్వవలెనని ఉద్దేశం.

Sri G. YALLAMANDA REDDI :— చిన్న ప్రాజక్టులను పూర్తిచేయటానికి ఎంతకాలము పట్టుతుంది, ఈ లోగా రైతులు వద్దనుండి, డబ్బు వసూలు చేయటం వల్ల, వాళ్ళు చాలా యిబ్బంది పడుచున్నారు.

The Hon. Sri K. KOTI REDDI :— రైతుల యొక్క శక్తిని బట్టి ఆలోచిస్తాం. ఈ డబ్బు ఒక దినంలో వసూలు చేయ మని చెప్పటంలేదు. ఇన్‌స్టాల్‌మెంట్ ప్రకారం వసూలు చేస్తారు.

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఆ ప్రాజెక్టులు పూర్తిగా అమలులోనికి వచ్చిన తరువాతనే - వాటివల్ల రైతులు వుపయోగము పొందిన తరువాతనే వారి వద్దనుండి కలెక్షన్ చేయటం మొదలు పెట్టుతారు.

Sri R. SIDDANNA GOWD :— పెద్ద ప్రాజక్టు ప్రణాళికలకు, చెరువుల రిపేర్లుకు, వీటి విషయములో రైతుల వద్దనుండి, డబ్బు

వసూలుచేయుటం వల్ల, దుర్భిక్ష పరిస్థితులలో నున్న రైతులకు చాలా కష్టముగా నున్నదను సంగతి ప్రభుత్వమునకు తెలుసునా ?

The Hon. Sri K. KOTI REDDI —ఇదిఒక చట్టముప్రకారం వసూలు చేయబడు చున్నది. చెరువుల capacity హెచ్చు చేసినప్పుడు - వాటిని సరిగా మార్చవలసి వచ్చినప్పుడు, ఏవిధంగానైనా వాట్లను అభివృద్ధి చేయవలసి నప్పుడు - ప్రభుత్వం ఆ విధంగా మరమ్మతులుచేసి - ఆ రైతుల వద్దనుండి, అర్ధభాగం వసూలుచేయుటం జరుగుతుంది. అదిగూడ ఏ instalments ప్రకారమో చేయబడుతుంది.

Sri P. PUNDARIKAKSHACHARYULU — ఈ చెరువులు చాలా కాలముగా జమీందారుల హయాములో, వారి స్వాధీన ములో, వుండి రిపేర్సు లేకుండా వుండిపోయినవి. ఇప్పుడు వాటిని గురించి జమీందారులకు, రైతులకు మధ్య చాలా తగాదాలు ఏర్పడటం వల్ల రైతులు చాలా యిబ్బందులు పడుచున్నారు. ఈ చెరువులను improvement చేస్తే - అక్కడి రైతులు కొంతడబ్బుగూడా యిచ్చుకుంటామని రైతులు అర్జీలు పెట్టుకున్న సంగతి ప్రభుత్వమునకు తెలియునా ?

The Hon. Sri K. KOTI REDDI - ఆ చెరువుల capacity ని హెచ్చు చేసే సందర్భములో గవర్నమెంట్ తప్పక సహాయం చేస్తుంది.

Sri L. LAKSHMANA DAS - జమీందారీల, area లలో యీ Tanks improvements చాలా రోజులనుండి జరుగుట లేదనే సంగతి ప్రభుత్వమునకు తెలుసునా ? ఇప్పుడు వాటిని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకున్నారు. అటువంటప్పుడు, రైతుల వద్దనుండి డబ్బు వసూలుచేయడం బాగుండలేదని, చెప్పుచున్నాను.

The Hon. Sri K. KOTI REDDI :—Grow More Food Campaign క్రింద, అర్జంటుగా, కొన్ని మరమ్మతులు చేసి - అటువంటి చోట్ల డబ్బువసూలు చేయుటం జరిగింది. ఇరిగేషన్ అభివృద్ధిచేసే దానికి, స్పెషల్‌గా కొన్ని మరమ్మతులు అర్జంటుగా కావలసి వచ్చింది. ఆ విధంగా ఏర్పాట్లు చేసి ఆ రైతులవద్ద నుంచి, వారికి పండిన పంటలో, సగము వంతు మాత్రమే తీసుకొన్నటకు ప్రభుత్వం నిర్ణయించింది,

Sri C. SUBBARAYUDU — ఇప్పుడు tanks అంతాగూడా చాలా సంవత్సరములనుండి original capacity వున్నవాటినిగూడ, బాగుచేయించటములేదు. కాని, రైతులవద్దనుండి, డబ్బులు వసూలు చేయటం జరుగుతున్నది. దానినిగురించి ప్రభుత్వం ఏమైనాఆలోచిస్తుందా?

The Hon. Sri K. KOTI REDDI — తప్పకుండా తీసుకుంటుంది. ప్రభుత్వం వారు, మరమ్మతులు చేశిన చెరువుల మీద, ముందు వారికి లాభం వచ్చిన తరువాతనే, వారివద్దనుంచి అక్క ఫ లాభం, వసూలు చేయటం జరుగుతుందని, చెప్పచున్నాను.

Sri D. DASARATHARAMAIAH NAIDU:— ఈ చెరువుల inprovemants ను అధికాహారోత్పత్తి దృష్ట్యానూ- జమీందారులచే అనాదరణ పొందిన దృష్ట్యాను, ప్రభుత్వం చేయదలపెట్టినది. అటువంటప్పుడు రైతులవద్దనుండి. డబ్బు వసూలుచేయకుండా వుండటానికి ప్రభుత్వం ఆలోచింపుతుందా ?

The Hon. Sri K. KOTI REDDI .— జమీందారీ చెరువులకు వాటి capactiyనిబట్టి, rate fix చేశాము. నాలుగు మూడు సంవత్సరాలకు ఒక్కసారి పండితే land revenue తగ్గిస్తాం. ఆ చెరువులకు water supply హెచ్చుచేసినప్పుడు వాటిని improve చేసి, capacity ని వృద్ధిచేసినప్పుడు అందువల్ల, 4, లేక మూడుసంవత్సరములకు ఒకసారి పండే పంటగాకుండా ప్రతి సంవత్సరం పంట పండితే water rate వగయిరాల క్రింద land రివిన్యూ వృద్ధిచేయువలసి వస్తుంది. ఆ value ప్రకారం, సగంపంట రైతులవద్దనుండి వసూలు చేయువలసి వుంటుంది.

Sri S. NARAYANAPPA :— అనంతపురం జిల్లా చాలా కానుకబడినప్రాంతమని, అన్నిట చెరువులకుచేసిన మరమత్తులకుగాను, రైతులవద్దనుండి ఎట్టి విరాళాలు వసూలుచేయవద్దనియు, అచటి రైతులకు తగినమైన సహాయం జరగాలనియు, ప్రభుత్వమునకు ఒక విన్నపము జిల్లా వుత్పత్తిసంఘముద్వారా పంపుకున్నాము. ఆ విషయమై ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుందా ?

The Hon. Sri K. KOTI REDDI :— అది గూడ ఆలోచనలో వుంది. ప్రతి జిల్లాకు ప్రతిసంవత్సరం, కొంత funds

allot చేస్తూ వుంటాము. దాని ప్రకారం ఆ జిల్లా కలెక్టర్లు నెర వేరుస్తూ వుంటారు. అంతకంటే అర్జంటుగా సహాయం చేయ వలసి వుంటే, ఆ జిల్లా కలెక్టరు మా కు వ్రాస్తే దానిని గురించి ప్రభుత్వం తగు చర్య తీసుకోటానికి ప్రయత్నిస్తుంది.

Sri K. GOVINDA RAO :—ఇప్పుడు ఈ Tank Improvement Rules క్రింద మామూలుగా వాటి maintenance and repairs వసూలు చేయమని చెప్పారు. కాని జమీందారీ ప్రాంతాలలో 4, 5 సంవత్సరాలనుంచి ఎటువంటి మరమ్మతులు లేకపోవడంవల్ల అనేక తరీ భూములు కుష్కి భూములుగా తయారయ్యాయి. ఆ కుష్కి భూములను తరీ భూములుగా చేయడంలో వాటికి కొత్త ఆయకట్టు క్రింద వాటికి అదనంగా వసూలుచేయడం జరుగుచున్నది. ఇది చాలా అన్యాయం. పేద రైతాంగం చాలా బాధపడుతుంది. కరువు ప్రాంతాల్లో వారు అనేక preferences యిస్తామని చెబుతూనే మరొక వైపు ఈ విధంగా చేయడం మంచిది కాదని ప్రభుత్వం గమనిస్తుందా? ఇది వసూలు చేయకుండా చేస్తారా?

The Hon. Sri K. KOTI REDDI — Net value fix చేసేటప్పుడు, ఈ contribution fix చేసేప్పుడు ఇవన్నీ కూడా consider చేసే contribution fix చేస్తారు.

Sri G. NAGESWARA RAO —ఇదివరకు ప్రభుత్వమువారు అభివృద్ధి చేసిన చెరువులు ఎన్ని? ఆ ప్రాంతములలో రైతాంగమువద్ద వసూలు చేసిన డబ్బు ఎంతో చెబుతారా?

The Hon. Sri K. KOTI REDDI :— నోటీసుంది.

Sri R. VENKATAJAGGA RAO :—అధ్యక్షా! ఇదివరకు జమీందారీ ప్రాంతాలలో వున్నటువంటి రైతాంగం దగ్గర జమీందార్లు శిస్తులు వసూలు చేస్తూ, ఆ శిస్తులతో ఆ tank beds ను మరమ్మతు చేస్తూవుండేవారు, అటువంటిది, మన ప్రభుత్వం ఆ జమీందారీలను abolish చేసిన తరువాత, ఆ పన్నులు వసూలు చేస్తూ, ఈ మరమ్మతు పనులకు ఎందుచేత అదనంగా పన్నులు వేస్తున్నారని అడుగుతున్నాను.

The Hon. Sri K. KOTI REDDI : ఇదివరకే చెప్పాను. ఇది ఒక జమీందారీలను hand over చేసుకొన్న ప్రాంతాలకే కాదు, అన్ని ప్రాంతాలకూ apply అవుతుంది. Grow

More Food Campaign వచ్చినపుడు ఈ చట్టాన్ని చేశాం, జమీందారీల ప్రాంతాలలో కూడ ఏవైనా మరమ్మతులు చేసినప్పుడు, దానివల్ల, వాటి capacity increase అయితే అపుడు దానికి water rates వేయవచ్చును. దానివల వచ్చే లాభాన్ని కొంతవరకు గవర్నమెంటు తీసుకోవడం న్యాయంగానే వుంటుంది.

Sri K. V. RAMESAM :— జమీందారీ ప్రాంతాలలో ఎకరాకు యింతఅని లేక lumpsum గా యింత rent అని fix చేసి ఆ ప్రకారము వసూలు చేస్తున్నారు. అటువంటప్పుడు అక్కడ tank repair చేస్తే, రైతులవద్ద అదనంగా rent కోరడం న్యాయంకాదు. రెండవది, నూరు ఎకరాలకు water supply చేసే అవకాశం వున్న చోట, 150 ఎకరాలకు water supply చేయడానికి అనుకూలం కలుగజేసినట్లైతే అదనంగా వచ్చే 50 ఎకరాలకు Betterment Tax వేయడం న్యాయంగాని, ఈ నూరు ఎకరాలకు అదనంగా entrance చేయడం న్యాయము కాదు. ఎక్కడైతే, extra areas దీనివల్ల లాభము పొందుతారో, ఆ extra area కు ఈ tax ను limit చేసి, మిగిలినటువంటి area కు ఇది లేకుండా చేయవలసి యుంటుంది, ఆ విధంగా చేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

Mr. SPEAKER— No answer.

Sri PRAGADA KOTAIAH —అధ్యక్షా! Irrigation cannals ను ఏటా ఏటా అభివృద్ధి చేసేటప్పుడు దాని ఆయకట్టుక్రింద ఉన్నటువంటి భూములకు భూమిశిస్తు, నీటితీరువ అదనంగా వసూలు చేయాలంటున్నారు. చెరువులు మరమ్మతు చేసే సందర్భంలో అంతకు ముందువున్న భూమిశిస్తు నీటితీరువతో మాత్రం సంతృప్తిపడుతున్నారు. దీనికి అదనంగా ఎందుకు వసూలు చేయకూడదు.

The Hon. Sri K. KOTI REDDI :— Irrigation కు దీనికి సంబంధం లేదు, దీనికికూడ అదనంగా వసూలు చేయవలసిందంటే, అదికూడ ఆలోచన చేస్తాము.

Sri P. GUNNAYYA :— అధ్యక్షా! శ్రీకాకుళం జిల్లాలో జమీందారీ చెరువులు యింతవరకుకూడ మరమ్మతు లేక రైతులు చాలా యిబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వంవారు జమీందారీ ప్రాంతాలలో

మరమ్మతులు చేస్తున్నారుగాని, ఇనాందారీ చెరువులు ఎక్కడా మరమ్మతు కాలేదు. అందువల్ల అక్కడ రైతులు గోలచేస్తున్నారు. కనుక ఆ ఇనాం చెరువులను బాగుచేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొంటుందా ?

The Hon Sri K KOTI REDDI — ఇప్పుడు జమీందారీలలో వుండేటటువంటి చెరువుల మరమ్మతులు కొంతవరకు జరుగుతూ వున్నాయి. ప్రతి సంవత్సరం కొంతకొంత చేస్తున్నారు. మరియు, ప్రతి సంవత్సరం కొంత హెచ్చుగా చేయడానికికూడ ప్రయత్నం చేస్తున్నారు.

*Public Accounts Committee of the composite Madras State.*

*483 Q. Sri K. KRISHNA RAO — Will the Hon. the Minister for Finance and Law be pleased to state

(a) whether the Andhra Government have addressed a communication to the Madras Government to include representatives of the Andhra Legislative Assembly to serve on the Public Accounts Committee of the Composite Madras State to examine and report on the 1950-51 accounts of the Composite State and place the report before the Andhra Legislature as per Section 46 of the Andhra State Act; and

(b) if so, the reply received from the Madras Government in this behalf?

The Hon. Sri T. VISIWANATHAM:—

(a) No, Sir. There is no provision of Law for inclusion of members of this Assembly in a Committee constituted by the Madras Legislative Assembly.

(b) Does not arise.

మొదటిభాగానికి సమాధానము "లేదు" అనుటచేత నంటే, ఈ అసెంబ్లీలో ఉన్నటువంటి సభ్యులను చెన్నపట్నం అసెంబ్లీవారు నియమించినటువంటి కమిటీలో సభ్యులుగా వేయడానికి ఎక్కడా శాసనంలో అవకాశములేదు. రెండవ భాగానికి, సమాధానమివ్వనక్కరలేదు.

Sri K. KRISHNA RAO:— ఆంధ్ర బిల్లు ప్రకారం, తరువాతవచ్చే సంవత్సరములో, లెక్కలుచూచిన రిపోర్టు ఆంధ్రశాసన సభలో

పెట్టాలని ఉన్నది. అందువల్ల 1950-51 Account చర్చకు తీసుకొనవచ్చును. దీంట్లో ఇరువురూ పాల్గొని దానిమీద వచ్చిన రిపోర్టు ఇక్కడ పెట్టడానికి అవకాశం ఉన్నది. ఆ ప్రకారం మద్రాసు ప్రభుత్వమునకు ఎందుకు వ్రాయలేదని అడుగుచున్నాను.

The Hon. Sri T VISWANATHAM — Appropriation and Audit Reports ముందు, ఈ రెండు రాష్ట్రాలకు ఒకటే ఉండినది. ఇప్పుడు, రాష్ట్రం విభజన అయినది. కనుక ఆ రిపోర్టు ఈ రెండు శాసనసభలలో ప్రత్యేకంగా చర్చించబడుతుంది. ఇక్కడ శాసన సభలో మనము పెడతాము. అక్కడకూడ వారు పెడతారు, అంతేగాని ఇరువురు కలిసి చర్చించేందుకు వీలుండదు.

Sri T. NAGI REDDI :- ఇక్కడకూడ చర్చిస్తామని తెలుసును. అయినా, మన ఇద్దరికి సంబంధించినటువంటి లెక్కలు జమాఖర్చులు గురించి అక్కడ చర్చించే టటువంటి సందర్భములో ఈ శాసనసభ్యులుకూడ ఉండడం న్యాయము. దీనికి ప్రభుత్వము భయపడవలసిన అవసర మెందుకు ?

The Hon. Sri T. VISWANATHAM —మనము మనము కలిసిఉన్న రోజులలో చాలావరకు joint గా వ్యవహారం జరుపుకొన్నాము. ఇప్పుడు, రాష్ట్ర విభజన అయిన తరువాత ఇదివరకు అయినటువంటి రిపోర్టు గురించి మనము ఇక్కడ మనకు సంబంధించి నంతవరకు చర్చించుకో వచ్చును. అక్కడ వారు వారికి సంబంధించి నంతవరకు చర్చించుకో వచ్చును. ఈ విధంగా చర్చించుకొన్న తరువాత ఏమైన ఆ ప్రభుత్వానికి తెలియజేయ వలసియుంటే తెలియజేయ వచ్చును. అంతేగాని, మనము వారి కమిటీలో పాల్గొనడం గాని, వారు మన కమిటీలో పాల్గొనడం గాని వైపరీత్యంగా ఉంటుంది. ఆ విధంగా చేస్తే అసలు విభజన కోసమైన ఏర్పాట్లే అనవసరమై యుండును.

Sri T. NAGI REDDI—మంత్రిగారు ఈ శాసన సభలోని సభ్యులు ఆ కమిటీలో మాట్లాడడం వైపరీత్యంగా ఉంటుందని అన్నారు. ఈ లెక్కలు ఇద్దరికి సంబంధించి నటువంటివి. సమిష్టిగా వ్యవహరించ వలసి యుంటుంది. కనుక ఇప్పుడు ఉన్నటువంటి Public Account Committee లో ప్రవేశముంచడానికి ప్రయత్నించవలసి [illegible]

తున్నాము. మనము సమిష్టిగా ఉన్నటువంటి రోజులలో ఖర్చు చేసినట్టు వంటి ఆ డబ్బును గురించి ఒకసమిష్టి చర్చ అవసరమని భావిస్తున్నాము. ఆలా కాకుండా ఎవరికివారు తమకు సంబంధించి నంతవరకు, వారు చర్చించుకొని నిర్ణయము చేసుకొనడంవల్ల ఫలితం ఏమి ఉండదు. ఇప్పటికైనా ఆంధ్ర ప్రభుత్వము ఈ Public Account విషయములో శాసన సభ్యులయొక్క అభిప్రాయాన్ని తీసుకొని ఈ శాసన సభ్యులు అందులో చర్చించడానికి వీలుగా Combined Public Accounts Committee కి అంగీకరించాలని మద్రాసు ప్రభుత్వానికిసూచిస్తుందా!

The Hon Sri T. VISWANATHAM — ఈ విషయంలో ఏమి వ్రాయనక్కరలేదు. మనము చర్చ చేసుకొనే టప్పుడు సరైనా సమస్యలు మన Accounts Committee లో తేలినట్లైతే అప్పుడు చెన్నపట్నం గవర్నమెంటుకు వ్రాసి వాటి మీాద సంజాయిషీ ఇవ్వవలసిందని అడుగలేము. అదే విధంగా వారు చర్చించుకొని ఏమైనా సమస్యలు ఉన్నట్లైతే, వారు మనకు వ్రాస్తారు. అంతేగాని, వారి కమిటీలో మనముచేరి, మన కమిటీలో వారు చేరి చర్చించు కొనడం అసంభవము. దానివల్ల ప్రయోజనం ఏమి ఉండదు.

Sri B. KRISHNAMURTHI RAO — అధ్యక్షా సమిష్టి రాష్ట్రపు జమాఖర్చు లెక్కల పరిశీలన, ఆ రాష్ట్రమునుండి విడిపోయి నప్పటికిని అటుమద్రాసు ప్రభుత్వము గాని, యిటు ఆంధ్ర ప్రభుత్వము గని చట్టరీత్యా కలిసే కూర్చుని ఒక నిర్ణయానికి రావటానికి అవకాశము లేనప్పుడు ఆంధ్రరాష్ట్ర శాసనసభ సభ్యులకు అవకాశము వుంటుందని ఊహించుకొని మద్రాసు ప్రభుత్వాన్ని కోరడం యాచించి నటువంటిది గదా అని ప్రశ్నిస్తున్నాను?

The Hon. Sri T. VISWANATHAM—అటువంటి ఊహ మనస్సులో పెట్టుకొన నవసరంలేదని మనవి చేస్తున్నాను. కాని మద్రాసు ప్రభుత్వం నుంచి సంజాయిషీ కావాలని కోరితే ఆ గవర్నమెంటు ఆ విషయమై వ్రాస్తారు.

Sri K. RAJAGOPALA RAO:— అధ్యక్షా, మంత్రిగారు చమత్కారంగా జవాబు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో వున్నపుడు ఖర్చు చేసిన ఖాఖుంటు ఎకౌంట్సు గాన, అవి ఖాఖుంటు కమిటీవల్ల నే

పరిశీలింప వలసి యున్నందున, యీవిషయములో జాయింటుగా పరిశీలించుటకు ఈ ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వముతో ఏర్పాటు చేస్తుందా?

The Hon. Sri T. VISWANATHAM — చమత్కారం యేమీ కాదు. ఇది మామూలు వ్యవహారము. ఆ విధమైన ఏర్పాటు ఏమీ అవసరము లేదు.

*Constructive Programme under Community Project area at Velpanur Village*

* 484 Q—Sri M. VENKATASUBBA REDDI :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state ,

(a) whether it is a fact that on 25th of December, last, a camp to carry out constructive programme under Community Project area was organised to be inaugurated by the Honourable Sri D. Sanjeevayya at Velpanur village by the students of the Osmania College, Kurnool;

(b) whether the Government granted any amount to carry out the construction work in the above said village; and

(c) if not, why not ?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) Yes, Sir

(b) Rs. 500/—was sanctioned by the Collector.

(c) Does not arise.

Sri M. VENKATASUBBA REDDI :— ఆ రోజు సమావేశములో అసలు కలెక్టరుగారి అశ్రద్ధవల్ల నిర్లక్ష్యభావమువల్ల ఆ పైకము శాంక్షన్ చేయబడలేదన్న విషయం తెలిసిన మంత్రిగారు ఆ రోజు వేల్పనూరుకు పోకుంటే కర్నూలులోనే వుండిపోయారని, విద్యార్థులు, గ్రామప్రజలు నిరాశచెంది చివరకు వాపసుపోయినారన్న వార్త నిజమేనా? అలా జరిగివుంటే యికముందైనా అలా జరుగకుండా చూస్తారా?

13th May 1954]

The Hon. Sri D. SANJIVAYYA :— ఇందులో కలెక్టరు గారి అశ్రద్ధ యేమీా లేదు. కలెక్టరుగారు రెండు రోజుల క్రితమే ఆ డబ్బును మంజూరు చేశారు. కాని ఆ మంజూరు చేసిన పుత్తరువు ఉస్మానియా కాలేజీ Principal కు చేరని కారణమువల్ల విద్యార్థులు అక్కడికి వెళ్ళలేదు. మంత్రిగారు వెళ్ళలేదు. అక్కడికి వెళ్ళినవారు Constuctive programme లో పాల్గొని వెళ్ళారు

Sri C. PULLA REDDI — అక్కడ క్యాంపు ఎన్నిరోజులు జరిగింది? గవర్నమెంటు ఖర్చు ఎంత? రస్తా ఎంతదూరము తయారయింది?

The Hon. Sri D. SANJIVAYYA:— పుల్లారెడ్డిగారు వేసిన ప్రశ్నవంటిదానికి నేను యిదివరకే సమాధానము చెప్పాను. వారు గమనించియున్నట్లు లేదు.

Sri T. NAGI REDDI — రెండురోజుల క్రితమే కలెక్టరుగారు ఒక పుత్తరము ప్రిన్సిపాల్ గారికి వ్రాశారనిన్నీ అది ప్రిన్సిపాల్ గారికి చేరలేదని అంటే ఆ పుత్తరము రెండురోజుల్లో చేరదుకనుకనే వ్రాశారా?

The Hon. Sri D. SANJIVAYYA:— ప్రిన్సిపాల్ గారికి వ్రాసింది అయిదురోజులు క్రితము ఒక పుత్తరము వ్రాస్తే, అది అందాలంటే కొంత వ్యవధి యివ్వవలసి వుంటుంది.

Sri T. NAGI REDDI — రెండు రోజులలో చేరుతుందో, చేరదో అనే విషయం కలెక్టరుగారికి తెలియదా?

The Hon. Sri D. SANJIVAYYA :— కలెక్టరుగారు పంపించారు అని అంటున్నారు. కాని ప్రిన్సిపాల్ గారు చేరలేదని అంటున్నారు.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— ఈ ప్రశ్న వేసింది Congrerss Constructive Programme గురించికదా?

The Hon. Sri D. SANJIVAYYA :— Congress కు [illegible] Constuctive Programme, కృషికార్ లోక్‌పార్టీకి

ఒక Programme, కమ్యూనిస్టుపార్టీకి ఒక ప్రోగ్రాము అనేది యేమి ఉండదు.

Mr. SPEAKER — Question No 485.

Sri T. NAGI REDDI — మంత్రిగారు లేరండి. అందువల్ల యీ ప్రశ్న రేపటికి వాయిదా వేయండి.

Mr SPEAKER — The Question will come up tomorrow.

*Guards discharged from Service in Anantapur.*

*486 Q. Sri T LAKSHMINARAYANA REDDI — Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state · the number of guards discharged from service in August and September 1953 in Anantapur ?

The Hon. Sri P. THIMMA REDDI —

No forest guards were discharged from service in August 1953. Eighteen were discharged in September 1953.

Sri T. LAKSHMINARAYANA REDDI — ఈ 18 మందిలోను యింతవరకు ఎంతమందికి తిరిగి ఉద్యోగాలు యిచ్చారు. ఇప్పుడు వున్నవారిలో తిరిగి ఖాళీలుపడినప్పుడు వారికి వుద్యోగాలు యివ్వటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri P. THIMMA REDDI — వారిలో 11 మందికి వుద్యోగాలు యివ్వడం జరిగింది. కొంతమందిని బర్తరఫు చేశారు. మిగతా అయిదు కేసులు విచారణలో వున్నవి.

*Expenditure under Fuel and Lubricants in the Rayalaseema Power System.*

*487 Q. Sri K. KRISHNA RAO — Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the special reasons that led to the increase in expenditure under fuel and lubricants of Rs. 3,2 lakhs between 1950 51 and 1951-52 in the Rayalaseema Power

System the number of units generated having become nearly doubled during the period, while over a ten fold increase in the number of units generated between 1949-50, and 1950-51 resulted in increase of expenses under fuel and lubricants by only Rs. 0.38 lakhs ;

(b) the corresponding figures of expenditure under fuel and lubricants in the Rayalaseema Power System during 1952-53 and the number of units generated in the said year , and

(c) the amount of expenditure under fuel and lubricants in the Rayalaseema Power System during the first half of 1953-54 and the number of units generated in the said half year ?

The Hon. Sri N. SANJEEVA REDDI —

(a) The variations are mainly due to (i) inclusion of the units of hydro electric energy purchased from Mysore Government at Bellary and Hindupur (ii) fluctuations in tha cost of fuel and lubricants and (iii) the book expenditure on fuel and lubricants not representing the exact physical quantity used in the year since the book adjustments may include previous year's arrears.

(b) In 1952-53, the number of units generated was 8.37 millions and the cost of fuel and lubricants was Rs. 11.79 lakhs.

(c) During the first half of 1953-54, the number of units generated was 4.95 millions and the cost of fuel and lubricants was Rs. 6.46 lakhs.

Sri K. KRISHNA RAO:— అధ్యక్షా, ఈ Hydro Electric power తీసుకున్నందువల్ల, దానిలో మార్పులు వచ్చినవి అన్నారు. అది చాలా చౌక అయినప్పుడు cost ఎందుకు జాస్తి అవుతుంది ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— Units cost ఎక్కువ కాబట్టి Electricity Cost ఎక్కువ అవుతుంది. Hydro-Electric Power తీసుకున్నందువల్ల cost జాస్తి కావడంలేదు. Fuel cost ఉన్నది అని చెప్పాము. అందులో

ప్రతిది ఒకే రకంగా వుండదు. ఒకప్పుడు 200% కు increase అవుతుంది. అప్పుడు ఖరీదు జాస్తి అవుతుంది. మొన్న నేను మదనపల్లి వెళ్ళినప్పుడు నేను విచారించాను, ఒక్కొక్కప్పుడు రెండువందల నుంచి మూడువందల పరసెంటువరకూ గూడా increase కావచ్చు. It is not paying. We have discussed it with the Chief Engineer and we will try to reduce it as much as possible. ఒకే సంవత్సరములో కొన్ని స్టేషన్సులో fuel cost ఖరీదు తగ్గుతుంది. అంతా ఒకే సంవత్సరంలో కాదు. కొన్ని స్టేషనులలో రైల్వే స్టేషనుకు storage దగ్గరగావుంటే ఖరీదు తగ్గుతుంది. దూరముగా వుంటే జాస్తి అవుతుంది. అందువల్ల యీ variation రావటమగుచున్నది. మదనపల్లి communication కు చాలా దూరములో వుంది కాబట్టి cost ఎక్కువఅయితే కావచ్చు. Madanapalli is costlier, than Cuddappah. I quite see that. I had the same doubt as you have. But that was the explanation given to me.

Sri S. NARAYANAPPA :— ఇప్పుడు మైసూరు ప్రభుత్వం నుంచి మన ఆంధ్రప్రభుత్వంవారు ఒక contract basis మీద కొన్ని Kilowats, Electricity ని తీసుకుంటున్నారు. అయితే బళ్ళారి జిల్లాలో ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాత ఏడుతాలూకాలు బళ్ళారితో సహా మైసూరుప్రాంతమునకు వెళ్ళిపోయాయి. వారివద్దనుంచి మనం ఎంత వరకు తీసుకుంటూ వచ్చామో వివరించవలయుననియు, మొన్న మేము అనంతపురంలో జిల్లా ప్లానింగుబోర్డు సమావేశమయినప్పుడు 10 వేలు కిలోవాట్సు కావలసియున్నదని తీర్మానము ప్రవేశపెట్టడము జరిగింది. కాబట్టి మైసూరు ప్రభుత్వంనుంచి మనకు కావలసినంత power ఆంధ్రప్రభుత్వం సంపాదించటానికి ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—దాన్ని గురించిన లెక్కలు నావద్దలేవు. నేను మైసూరునుంచి తీసుకొని వచ్చిన figures వున్నవి. 1950-51 లో 16.5 C. W. 1951-52 లో 51.31 C. W. 1953 ఏ సంవత్సరములో ఎంత తీసుకున్నామో ఆ figures నావద్ద లేవు. అయితే బళ్ళారి ప్రాంతంనుంచి మైసూరులో చేర్చిన తాలూకాలకు వచ్చే electricity యుండిలో deduct చేయవలసి యుంటుంది. మైసూరు నుంచి

ఎక్కువగా అడగలేను. ఈ విషయముగురించి యింక నేను చెప్పలేను. టైముయిస్తే వివరాలు తెప్పించి చెబుతాను.

*Representation from the Harijans of Deccanur of Udayagiri Tq for House sites*

*488 Q.—Sri S. VEMIAH —Will the Hon. the Minister for Land Revenue be pleased to state·

(a) whether the Revenue Divisional Officer Kavali received any representation from the Harijans of Daccanur village of Udayagiri Taluk for House sites and tanning site in the month of June 1953, in Nellore District, and

(b) if so, the stage at which the matter stands?

The Hon. Sri K. KOTI REDDI·—

(a) The answer is in the negative.

(b) Does not arise.

Sri S. VEMIAH —అధ్యక్షా! మంత్రిగారు representation ఎక్కడనుంచి రాలేదని శెలవిచ్చారు. ఇప్పటికి మూడు సంవత్సరాల నుంచి వారు అర్జీలు పెట్టడం జరుగుచున్నది. నేను కొన్ని వుత్తరములు వ్రాశాను. కాని అటువంటి representation లేదని అక్కడ వున్న హిందువులు అనేకమంది హరిజనులను తగాదాలు పెట్టుచు, వారిని కోర్టులకు కూడా తీసుకొనిపోతున్నారు. ఒక సెక్యూరిటీ కేసు కూడా జరుగుచున్నది. కాని మంత్రిగారు యీ విధంగా సమాధానం చెప్పటానికి ఆధారాలు తెలియజేస్తారా?

The Hon. Sri K. KOTIREDDI :— నాకు వచ్చిన Information మాత్రం ఇది. Revenue divisional officer కు వ్రాశారని అనుకుంటాను. అంతేకాని నాకేమి రాలేదు. ఇప్పటికి యిలాంటి information వచ్చింది. నన్నేమి చెయ్యమంటారు చెప్పండి. కావలెనంటే కనుక్కొని చెబుతాను. బహుశః హరిజన్ డిపార్టుమెంటుకు వెళ్ళివుంటుంది. హరిజన మంత్రిగారు జవాబు చెప్పగలరు.

Sri G. RAMARAO :— అధ్యక్షా, యిది హరిజనులకు ఇళ్ళ స్థలాలను గురించిన ప్రశ్న. దీనికి జవాబు హరిజనమంత్రిగారు చెప్పాల్సివుంది. ఏమి చెప్పుతారు?

The Hon. Sri. D. SANJIVAYYA — I would like to have notice.

*Special Bonus to Secretariat Staff*

*489 Q.—Sri V. SRI KRISHNA.—Will the Hon. the Minister for Finance and Law be pleased to state·

(a) whether special bonus was paid completely to the Secretariat staff;

(b) if so, the rate at which they are paid; and

(c) whether the staff transferred from the Districts were allowed to enjoy this benefit?

The Hon. Sri T. VISWANATHAM.—

(a) An ex-gratia payment has been sanctioned to non-gazetted Government servents, other than "transferred" officers, who were transferred from Madras to Kurnool. The payment has been ordered to be made in two instalments one in January and anther in Aprii 1954.

(b) 7/10 of the monthly pay of the Government servants as on 1-10-'53.

(c) No, Sir.

ప్రశ్నలోని మొదటి భాగానికి జవాబు :— Non-gazetted Government servants అంటే transferred government servants, కాని వారికి exgratia payment చేయుటం జరిగింది. మద్రాసునుండి కర్నూలుకు బదలాయింపు జరిగిన కారనంచేత యిచ్చారు. ఈ Payment రెండు instalments లో pay చేయడానికి యేర్పాటు జరిగిందంటే మొదటి instalment జనవరి, 54 లోను రెండవ instalment ఏప్రియల్ 54 లోనూ యివ్వబడ్డాయి.

రెండవ భాగానికి జవాబు :— రేటు ఎంత అనేదానికి, 1-10-1953 న వారు తీసుకొనే జీతంలో 10 వంతులలో 7 భాగాలు.

మూడవదానికి జవాబు :— లేదు.

Sri T. NAGI REDDI :— ఈ special bonus అనేది యివ్వడానికి ప్రధానకారణం యేమిటి? అది కేవలం జిల్లాలనుండి వచ్చిన వారికి యివ్వకపోవడానికి కారణం యేమిటి?

The Hon. Sri T. VISWANATHAM — ప్రశ్నలో bonus అని వ్రాయటం department వారికి అలవాటైన భాష. Ex-gratia payment ను యెందుకు చేశారు అంటే special circumstances ను బట్టి చేశారు. ప్రత్యేక హామీ యేర్పాటయి వుండటంవల్ల, యెక్కువ వ్యవధి లేనందువల్ల, మద్రాసునుండి కర్నూలుకు వెళ్ళవలసిన పరిస్థితులవల్ల వారికి కొన్ని యిబ్బందులు వుంటాయని ఆలోచించి, వారి జీతంలో 7/10 వ వంతు రెండు instalments లో యివ్వడానికి జరిగింది. జిల్లాలో వున్నవారిని compulsory గా అకస్మాత్తుగా రమ్మన లేదు. వారుకూడా అందుకు దరఖాస్తు పెట్టుకున్నారు. వారు districts నుండి transfer అయినవారు గనుక వారి విషయం ఆలోచించలేదు.

Sri V. SRI KRISHNA:— మంత్రిగారు సమాధానం చెప్పకుండా తప్పుకుందామని ఆలోచిస్తే తప్ప technical terms సరికానంత మాత్రాన సమాధానం మానుకో నవసరం లేదు. మొదటి ప్రశ్నలో special bonus అని నేనుదహరించినా ex-gratia payment గానే తీసుకొని సమాధానం చెప్పడానికి పూనుకున్నారు. ఈ విషయంలో యిదివరకు యెందుకు వారికి యివ్వలేదని అడిగియున్నప్పుడు, ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతూ, ఆలోచిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు యేమీ ఆలోచించలేదు. మొదట్లో జిల్లాలనుండి menial staff, peons గా వచ్చిన వీరందరికి వర్తింపజేస్తారా? అకస్మాత్తుగా వచ్చి యిబ్బందులుపడినవారు గనుక districts నుండి వచ్చినవారికి కూడా bouns వచ్చేటట్లుగా చేస్తారా?

The Hon. Sri T. VISWANATHAM :— మద్రాసు నుంచి వచ్చిన ప్రతివారికి ప్రత్యేకంగా bonus యిచ్చాము. ఇతరులకు యిస్తారా లేదా అని అంటే ex-gratia payment కు కారణం వారందరిని compulsory గా తీసుకు వచ్చాము కాబట్టి వారు యెట్లాగు రావాలి? వారు మద్రాసులో ఒక్క కుటుంబమున్నూ, కర్నూలులో కుటుంబము maintain చేయ

టం కష్టం. అందుచేత గౌరవసభ్యులు తొందరపడి చేతులు యెత్తేకంటే, అసలు principle తెలుసుకుంటే ఫరవాలేదు. Voluntary గా వారు applications పెట్టుకోవటం వల్ల యీ సంగతి ఆలోచించలేదు. వారు కూడా యీ లాభం, నష్టం ఆలోచించే applications వేసి వుంటారు. ఎక్కడైనా వారికి కష్టాలు హెచ్చుగా వుండి దరఖాస్తులు పెట్టుకుంటే, గవర్నమెంటుకు యిదివరకు వచ్చిన దరఖాస్తులతో బాటు consider చేస్తాము. ఇదివరలో వచ్చిన applications ప్రభుత్వ ఆలోచనలో వున్నవి. అందుచేత దీనివల్ల వచ్చే financial implications యేమిటో, revenues యెంత ఖర్చు అవుతవో యివన్నీ ఆలోచించాలి.

Sri A. NEELADRIRAO REDDI :— అధ్యక్షా, ఇటువంటి సందర్భంలో యిదివరలో ఒరిస్సా రాష్ట్రి విభజన జరిగినప్పుడు వారు యిటువంటి bonus యేమీ యివ్వలేదు. ఇప్పుడు మద్రాసురాష్ట్రము నుండి, ఆంధ్ర రాష్ట్రం విభజన జరిగివచ్చినప్పుడు యెందుకు యీ bonus యివ్వవలసి వచ్చిందో చెబుతారా ?

The Hon. Sri T VISWANATHAM :— నిజమే. అప్పుడు ఒరిస్సా ప్రభుత్వము ఆలోచించలేదుకాబోలు, అంతకన్న మించి వారిని గురించి నేను బహిరంగంగా చెబుతే బాగుండదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— జిలాలనుండి వచ్చినవారు పడేటటువంటి యిబ్బంది, ఖర్చున్నూ, మద్రాసునుండి వచ్చిన వారికయ్యేఖర్చు ఒకటేయని తెలుసును. ఆ విషయాన్నిబట్టి, జిల్లాలనుండి వచ్చిన వారికి కూడా అలాంటి bonus యిస్తారా !

The Hon. Sri T. VISWANATHAM .— వారు వుండే కష్టసుఖాలు చూచే వచ్చి వుంటారు. దీనిలో వుండే financial implication యేమిటి ? Revenue expenditure యెంత ? ఇవన్నీ ఆలోచించాలి. అందుచేత యెవరి ప్రశ్నలు అవసరము లేకుండానే, దీనిని గూర్చి ఆలోచిస్తాము.

Sri K. VENKAIAH :—అధ్యక్షా, యీ జిల్లాలనుండి యెవరు వస్తారు అని అడిగిన తరువాత, అన్ని అవకాశాలు వుంటాయనే అభి

ప్రాయంతో వచ్చారు. Service rules విషయంలో జిల్లాల నుండి యిక్కడకు వచ్చిన తరువాత వారి previous service ను యేమాత్రం consideration లోకి తీసుకోలేదు. అందుచేత, యీ సమస్య గత సమావేశంలో వచ్చినప్పుడు పునరాలోచన చేస్తామన్నారు. ఆ కారణంచేత, యీ విషయం సమగ్రంగా ఆలోచించి, వారికి సహాయం చేస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM:— సమగ్రంగా ఆలోచించినమీదట కొంత చేయటం జరిగింది, కొంతమంది విషయంలో కొన్ని కష్టాలు, యిబ్బందులు తొలగించటం జరిగింది. ఇంకా కొన్ని వున్నవి. అవి ఆలోచనలో వున్నవి. 10, 15 రోజులలో వుత్తర్వులు పంపిస్తాము. అటు పిమ్మట శ్రీ వెంకయ్యగారు చెప్పిన కష్టాలు వుండవని చెబుతున్నాను.

Sri P. VENKATASUBBAIAH:— మంత్రిగారు జవాబు చెబుతూ జిల్లాలనుండి వచ్చిన వారు చాలా కష్టాలు పడుతున్నారని చెప్పారు. తిరిగి వారు వారివారి జిల్లాలకు వెళ్ళాలంటే permission యిస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM:— ఇక్కడ గవర్నమెంటు పనులకు యిబ్బంది లేకపోతే వారిని నిర్బంధము చేయము. అలాగని యెప్పటి కప్పుడు మేము వెళ్ళతామంటే వారిని relieve చేస్తే గవర్నమెంటులో పనికి యిబ్బంది కల్గుతుంది.

Sri K. VARADACHARI:— ఉద్యోగులు ex-gratia payment ఇస్తారని ఎంతో ఆశపడివచ్చారు. Ex-gratia payment అక్కర లేదనేవారిని తీసుకొని, కావాలనే వాళ్ళను పంపించేస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM:— Ex-gratia payment అక్కర లేదని ఇంతవరకు ఎవరూ చెప్పలేదు.

*Appointment of a Lady Doctor in Penukonda Hospital.*

* 490 Q.-Sri T. LAKSHMINARAYANA REDDI:— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether there is any proposal to appoint a lady doctor in Penukonda Hospital, and

(b) whether there is any proposal to start a Sanatorium at Penukonda?

The Hon. Sri D. SANJIVAYYA:—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the negative.

*Removal of Andhras serving in the Government Transport, Madras.*

*493 Q. — Sri D. SEETHARAMAIAH:— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the Government are aware that Andhras serving in the Government Transport, Madras, have been removed from service in consequence of Andhra State formation;

(b) whether they are negotiating with the Madras Government on this question; and

(c) the stage at which the negotiation is at present?

The Hon. Sri N. SANJEEVA REDDI —

(a) 'Yes"

(b) & (c) The Government of Madras have already been addressed in the matter.

The Government of Madras have stated that the temporary persons in all the offices in the City had to be discharged as a result of the partition of the State as the number of posts needed for that State was expected to be less than the posts filled in the Composite State, and regularly appointed personnel who were facing discharge had to be provided for. They also assured this Government that nothing was done on the basis of consideration of 'Andhra' or 'Non-Andhra' in the discharge of the personnel and that there was no discrimination against 'Andhra' personnel. After examining the matter, the Government have decided that the discharged persons should be absorbed in

departments like Transport, Forest, Local Administration etc. in executive or clerical jobs by relaxing the relevant rules if necessary. Instructions have also been issued accordingly. Some of the discharged men have already been appointed in the Transport, Electricity, Highways etc. Departments.

Sri T. NAGI REDDI :— Negotiations చేశాం అని చెప్పారు. అది ఎన్నాళ్ళయింది ? దాని పర్యవసానం ఏమిటి ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— చెప్పమంటే ఇప్పుడు చెప్తాను. వాళ్ళకు వ్రాసే వాళ్ళ దగ్గరనుంచి ఈ విషయంలో ఉత్తరం వచ్చింది. తెలుగు అరవం భేదమేమీలేదు, తెలుగు వాళ్ళని తీసివేయు లేదని వారు చెప్పారు. అది సత్యంగా నేకన్పిస్తున్నది. Staff surplus గా ఉండడంవల్ల తీసేశాం అని చెప్పారు. అటువంటి వాళ్ళను qualifications ఉంటే ఇతర departments లోకి absorb చేయవచ్చు.

*Preventing people from cultivating the Banjar Land in Rapuru Taluq.*

*494 Q.—Sri G. YELLAMANDA REDDI :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state.

(a) whether the Government promulgated section 144 in Yerubotlapalle in Rapuru taluk to prevent people from cultivating the Banjar land for which the Government granted permissions previously; and

(b) if so, the reasons thereupon ?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

Sri G. YELLAMANDA REDDI :—అధ్యక్షా ! రాపూరు తాలూకా ఏరుబొట్లపల్లి గ్రామంలో తహశీల్దారు దున్నుకోడానికి permits ఇస్తే, తరువాత కొందరు పెద్దమనుష్యులకు ఇష్టంలేనందువల్ల ఆ భూములను దున్నుకోడానికి వీలు లేదని 144 వ శెక్షన్ జారీచేసిన మాట నిజమేనా ?

The Hon. Sri K. KOTI REDDI - 144 వ శెక్షన్ ఎప్పుడూ అమలులో పెట్టలేదని information వచ్చింది. అది అబద్ధమని మీరు నిర్ధారణగా చెప్పకలిగితే దాన్ని మేము విచారిస్తాం.

*Application for grant from Ramamohana Ayurveda College, Guntur.*

*495 Q.—Sri VAVILALA GOPALAKRISHNAIAH :— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state

(a) whether the Government have received any application from the Ramamohana Ayurveda College, Guntur, for a grant,

(b) whether the Government have paid any contribution, and if so, the amount of the contribution; and

(c) if not, why?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) The answer is in the negative.

(b) and (c) This does not arise in view of the answer to clause (a) of the question.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— అక్కడికి కొంతమంది Insperctors వచ్చినప్పుడు కొన్ని పిటిషన్‌లు ఇచ్చారు. అవి గవర్నమెంట్‌వారి పరిశీలనలో ఉన్నాయా? అని అడుగుతున్నాను.

The Hon. Sri D. SANJIVAYYA :- ఏ Inspectors తో చెప్పారో తెలియదు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— అక్కడకు కొంతమంది Inspectors వచ్చారు. వాళ్ళు చూచి మేము consider చేస్తాం అని చెప్పారు.

The Hon. Sri D. SANJIVAYYA :- The question was whether Government have received any applications and the answer is that the Government have received no applications.

Sri T. NAGI REDDI :— ఈ డిపార్టుమెంటులు అన్నీ గవర్నమెంటు కాకుండా ఈ మంత్రులు మాత్రమే గవర్నమెంటా!

The Hon. Sri D. SANJIVAYYA :— ఒక డిపార్టుమెంటులో ఒక ఉద్యోగస్తునికి అప్లికేషన్ ఇచ్చినప్పుడు దానిని ఆయన రిమార్కులతో ప్రభుత్వానికి పంపిస్తే దానిమీద మేము చర్య తీసుకొంటాం.

*Representation regarding betterment of Panchayat administration*

* 496 Q.—Sri KOLLA VENKAIAH :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state ·

(a) whether the Government have received any representations in relation to the betterment of Panchayat administration :

(b) what these representations are ·

(c) the suggestions made ; and

(d) the steps taken thereon.

The Hon. Sri P. THIMMA REDDI :— Various suggestions are made by various persons and organisations from time to time. It is not possible to indicate them or the action taken on them. But each suggestion is examined and appropriate action taken where necessary.

The Hon. Sri P. THIMMA REDDI:— ఈ పంచాయితీల మరమ్మత్తు అభివృద్ధి సందర్భంలో అనేకమైన సలహాలువచ్చాయి. శాసన సభ్యుల దగ్గర్నుంచి, పంచాయితీ అధ్యక్షుల దగ్గర నుంచి అక్కడ పనిచేసే ఉద్యోగస్తుల దగ్గరనుంచి, పంచాయితీ ఎలెక్షన్లలో ఓడిపోయిన వాళ్ళ దగ్గరనుంచి సలహాలువచ్చాయి. ఈ దినం శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఒక్క సలహాను మాత్రమే చర్చకు పెట్టారు. దీనిలో యేది బాగు అనే దాన్ని ప్రభుత్వం విచారణ చేస్తుంది. సాధ్యమైనంత త్వరలో అన్ని అభివృద్ధి పనులు చేయడానికే ప్రభుత్వం అయత్త పడుతున్నది.

Sri K. VENKAIAH :— నా ప్రశ్నకు వారు సమాధానం కాలేదు. అసలు ఏ రకమైన సలహాలు వచ్చాయి అని అడిగితే ఏవో వచ్చాయి ఆలోచిస్తున్నాం అని చెప్తే ఈ ప్రశ్నకు సమాధానం కాదు,

The Hon. Sri P. THIMMA REDDI.—ఈ పంచాయితీలు 6 వేలున్నాయి. ఒకటీ రెండూ అని వరసగా చెప్పాలంటే నాలుగు మూడు రోజులు పడుతుంది. ప్రత్యేకమైన సలహాలు ఇచ్చిన వాటన్నిటిని కూడా ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

*C. I. D. Constables, S. Is. etc, in the State.*

* 497 Q—Sri T. LAKSHMINARAYANA REDDI — Will the Hon. the Deputy Chief Minister be pleased to state·

(a) the number of C. I. D. Constables, Sub-Inspectors, Circle Inspectors and D. S. Ps. in Andhra State and

(b) How many of them are working in corruption department?

The Hon. Sri N. SANJEEVA REDDI.—

(a) & (b) It is not in the public interest to give the particulars asked for in the question.

Mr SPEAKER :—How many of them are working in corruption department? (నవ్వు)

The Hon. Sri N. SANJEEVA REDDI :— question ఏ రకంగా వున్నా చెప్పడం సబబుకాదు. చెప్పడానికి వీలులేదు.

Sri T. NAGI REDDI:—Clause (a) కు ఆన్సర్ ఇవ్వడానికి వీలులేకపోతే, clause (b) కి కూడా ఆన్సరు ఇవ్వడానికి వీలులేదా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—అవన్నీ చెప్తే వాళ్ళు ఎట్లా పని చేయగలరు?

Sri K. BAPAIAH CHOWDARY :—వాళ్ళు ఎంతమంది పనిచేస్తున్నది ఎక్కడ పనిచేస్తున్నది తెలియకపోతే, ఈ C. I. D. Department లో వాళ్ళు కి సంవత్సరాలు ఉండాలని ఉందా? లేక వాళ్ళను గుత్తకు పెర్మనెంట్ చేశారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—ఆ విషయం చెప్పడానికి వీలులేదని చెప్పాను.

Sri K RAJAGOPALA RAO —ఇది ప్రివిలేజెస్‌కు సంబంధించింది. ఎంతమంది C. I. D కానిస్టేబుల్స్ ఉన్నారు. ఎంతమంది C. I D. Inspectors ఉన్నారని అడిగితేకూడా చెప్పడానికి వీలు లేదని చెప్తున్నారు. ఇది general question మాత్రమే అని చెప్తున్నాను.

Sri T. NAGI REDDI —May I enquire whether this Department is functioning under this Government or some other Government, whether at least the numbers cannot be given to the Members sitting here who have been elected by the people, who are expected today to rule over the nation ?

The Hon. Sri N. SANJEEVA REDDI—I have the numbers here, but I do not think it is in the public interest to give them. But if hon. Members insist on my giving the numbers I have no objection to give. The Hon. Leader of the Opposition does not seem to realise the implication if these details are given. Suppose I give the numbers and say that there are 60 Head Constables, 15 constables and 28 sub-inspectors, I do not know how it really serves the purpose of the hon. Members unless I mention also the places in which they serve, which I am not prepared to disclose.

Sri T. NAGI REDDI :— దీని purpose ఏమంటే ఏజిల్లాలో ఎంతమంది పనిచేస్తున్నారనేది వాళ్ళకేకాదు మాకుకూడా తెలుసు. ఎందుచేతంటే నావెనకాలే తిరుగుతుంటారు. నేను జీపులో పోతుంటే నా వెనకాల జీపులో వాళ్లూ తిరుగుతుంటారు. అసలు Department లో ఉన్న సంఖ్య ఎంత అని తెలుసుకుంటే అది అవసరమా, అది ఉండాలా లేదా అనేది ఇప్పుడు కాకపోతే రేపైనా ఆలోచించవలసి ఉంటుంది. దానివల్ల లాభాలు చాలా ఉంటాయి.

*Collection of 'Kalavasam' in the Estate Villages of Nellore District.*

*498 Q- Sri K. KRISHNA RAO: Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

(a) whether it is a fact that the Village Officers of some villages in Zamindari, and Shrotrium areas were allowed to collect from the ryots in the villages amounts called "Kalavasam" towards their remuneration for discharging their functions,

(b) if so, how many villages in Nellore District have had such a system,

(c) after the conversion of Zamindari tenure into Ryotwari, in Nellore District, whether the Government fixed salaries for village officers of villages where the system of "Kalavasam" prevailed in the past; and

(d) if so, in how many such villages monetary, and regular monthly salaries are paid now to village officers and in how many village-officers are neither paid monetary salaries by Government, nor allowed to collect "Kalavasam," from the date of the resumption of these Estates by the Government?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) The village officers of the estate villages were collecting 'Kalavasam" as remuneration for discharging their functions.

(b) The system was prevailing in 104 villages in the Nellore District.

(c) The Government have not fixed salaries for the village officers who were collecting "Kalavasam" previously.

(d) The village officers who were collecting 'Kalavasam" previously are not collecting it after the estates were taken over by Government except in one village (viz) Veeraramapuram in Marella Taluk in the Nellore District. The Karnam of this village claimed "Kalavasam" from Fasli 1359 but it was not collected due to adverse seasonal conditions.

Sri K. KRISHNA RAO:—రైతువారీ గ్రామాలయిన తరు వాత [illegible] village కరణాలు రైతుల వద్దనుంచి "కళావాసం" [illegible]

చాలవు. వారు కలావాసం వసూలు చేయకపోతే ఎలాగ! వారికి తగుజీతాలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తారా? వారిని కళావాసం వసూలు చేయనివ్వక జీతాలు యివ్వకపోతే వారికి యిబ్బందిగా ఉంటున్నది.

The Hon. Sri K. KOTI REDDI ·— Salaries ను fix చేసే విషయమై ఆలోచనలు జరుగుతున్నాయి. వాళ్ళయొక్క salaries ఎలా fix చేయాలి అనే విషయమై ఆలోచిస్తున్నాము. నెల్లూరుజిల్లాలో కొన్ని చిన్నచిన్న గ్రామాలున్నాయి. అచటనున్న village officers కు కూడా రైతువారీ గ్రామాలలోని village officers కిచ్చే జీతాలను యిస్తే గవర్నమెంట్‌కు చాలా హెచ్చు ఖర్చు అవుతుంది. అందుచేత వారి జీతాలను ఏ విధంగా fix చేస్తే వీలుగా ఉంటుందనే విషయం ఆలోచనలోఉంది. త్వరలోనే fix చేయడం జరుగుతుంది.

*Development of Horticulture in the State*

* 499 Q.—Sri P. NARASIMHA REDDI :— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether the Government have any plan to carry propaganda to develop Horticulture on the lines of scientific achievements made by research?

The Hon. Sri P. THIMMA REDDI ·— As the Member is aware, model orchard-cum-Nurseries which are intended to serve as as visual demonstration centres of scientific orchard practices are being run at Peddapuram and Giddalur. Nurseries are also being run at Kodur, Anakapalli, Bapatla and Araku. As experience is gained of the working of these centres, more schemes will be undertaken for further fostering the development of horticulture in this State.

ఈ పండ్లతోటలకు సంబంధించిన ఎరువులు, రకరకాల విత్తులు, అన్నీ సప్లైచేయడానికి ప్రభుత్వం కోడూరులోను, అనకాపల్లిలోను, బాపట్లలోనూ, అరకులోను కేంద్రములను ఏర్పాటు

చేశారు. కోవూరులో ఉన్న కేంద్రంలో రకరకాల మొక్కలకు విత్తులను తయారు చేస్తారు. అచ్చట ఏయే ఎరువులు మొక్కలకు వెయ్యాలో ఆ ఎరువులు అన్నీ వుంటాయి. పండ్లతోటలు గల రైతులకు, పండ్లతోటలకు కావలసినవి అన్నీ సప్లైచేయబడతాయి. అచ్చట రకరకాల మొక్కలు కొత్త కొత్తవి తయారు చేయబడుతున్నాయి. అచ్చటి నుంచి వీటినన్నింటినీ కావలసినవారికి సప్లైచేస్తారు. ఇంక horticulture విషయమై దాని అభివృద్ధి విషయమై నరశింహారెడ్డిగారు అడిగారు. Horticulture exhibitions మొదలైనవి ఏర్పాటుచేసి Horticulture యొక్క అభివృద్ధికి తోడ్పడుతున్నాము. రేపు 5 వ తారీఖున కోవూరులో ఒక Horticulture exhibition ను ఏర్పాటు చేశాము. దానిని భారత ప్రభుత్వ వ్యవసాయశాఖామాత్యులైన డాక్టర్ పంజాబ్ రావు దేశముఖ్ గారు ఆరంభిస్తున్నారు. ఈ ప్రదర్శనానికి మీ శాసనసభ్యులంతా మీ మీ ప్రాంతాలలో ఏమైనా కొత్త కొత్త రకములైన మొక్కలు, పండ్లు ఉంటే అచ్చటి రైతులను పంపమని చెప్పి ఆ exhibition జయప్రదంగా జరగడానికి తోడ్పడి Horticulture ను అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను.

*Assignment of Banjar Lands in Pedamushidivada of Visakhapatnam District.*

*500 Q.—Sri K. GOVINDA RAO:— Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

(a) Whether the Government propose to assign Banjar lands in the village of Pedamushidivada, Anakapalle Taluk, Visakhapatnam district, to the landless poor applicants of the same village; and

(b) if so, when?

The Hon. Sri K. KOTI REDDI:—

(a) and (b):-The Government have already issued orders that the assignable banjar lands in Pedamushidivada village, Anakapalle Taluk, Visakhapatnam District be assigned to the landless poor applicants likely to take to

direct cultivation at not more than 5 acres of dry land each. The Collector of Visakhapatnam is taking steps to assign lands in pursuance of the orders of the Government.

ఇదివరకు విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి తాలూకా పెద ముషిడివాడ అనే గ్రామంలో banjar lands ను ఆ గ్రామం లోని బీద ప్రజానీకానికి, హరిజనులకు, landless poor కు ప్రతివారికి ఒక్కొక్కరికి 5 ఎకరముల చొప్పున స్వంతంగా వారు వ్యవసాయము చేసుకోడానికిగాను assign చేయుమని కలెక్టరుకు గవర్నమెంటు ఉత్తరువు జారీ చేసింది. దాని ప్రకారం కలెక్టరు ఆ భూములకు assign చేయడానికి చర్యలు తీసుకుంటున్నాడు.

Sri K. GOVINDA RAO :—Assign చేయడానికి orders జారీచేశాము, కలెక్టరు assign చేయడానికి చర్యలు తీసుకుంటున్నాడని అన్నారు. ఇంతవరకు ఆచటి హరిజనులకు, బీదప్రజలకు ఇంకా భూములను assign చేయడమనేది జరగలేదు. వాటిని assign చేసినట్లు పట్టాలు రాలేదు. అసలు ఎప్పుడు assignment exact గా జరుగుతుంది?

The Hon. Sri K. KOTI REDDI :— ఉత్తరువులు పంపించి దాదాపు 7, 8 నెలలవుతుంది. ఈ గవర్నమెంట్ పంపలేదు, ఇదివరకున్న composite మద్రాస్ గవర్నమెంటు పంపినట్లు నాకు జ్ఞాపకం. ఈ విషయమై భూములను వెంటనే assign చేయాలని చెప్పి కలెక్టరుకు వ్రాస్తాము. ఇవి త్వరలో assign చేయడానికి ప్రయత్నిస్తాము.

Sri M. VEERABHADRAM :— 1953 వ సంవత్సరంలో కుటుంబానికి 5 ఎకరముల చొ॥న బంజరుభూమిని హరిజనులకు పేదవారికి assign చేయడానికి ఉత్తర్వులు జారీచేశామన్నారు. కాని యింతవరకు assignment చేయడంగాని, హరిజనులకు భూముల నివ్వడము గాని జరుగలేదు. ఆ భూములను సాధ్యమైనంత త్వరలో వారికి assign చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోడానికి ప్రయత్నిస్తుందా?

The Hon. Sri K. KOTI REDDI:— కలెక్టరుకు ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. కలెక్టరు వాటిని assign చేయడానికి చర్యలు

[13th May 1954

తీసుకుంటున్నాడు. నమ్మండి, మీరు నమ్మకుండాపోతే నమ్మకండి. కలెక్టరు assign చేయకపోతే మళ్ళీ ప్రశ్న అడగండి. దాని గురించి నేనప్పుడు కనుక్కుంటాను.

Mr. SPEAKER — Question hour is over.

*II Point of order · Non-official Resolutions and Bills*

Sri B. KRISHNAMURTHY RAO —అధ్యక్షా! గతశాసన సభా సమావేశంలో మార్చి 11 వ తేదీన నేనొక resolution ను యిచ్చాను. (Interruption)

Sri T. NAGI REDDI —మనం business కి పోయే దానికి ముందుగా,

Mr. SPEAKER:—ఇప్పుడుమనం business కే పోదాం...

Sri B. KRISHNAMURTHY RAO.-నేను మార్చి 11 వ తేదీన ఒక non-official resolution ను బంజరు భూముల ఎసైన్‌మెంట్ విషయం గురించి ఎసెంబ్లీలో మీకు అందజేశాను. అది ఏమైందో, దాని విషయం మీరు ఏంచేయ దలచారో, ఏమిటో తెలియ జేయ కోరుతున్నాను.

Mr. SPEAKER:— Bill publish కావాలి.

Sri B. KRISHNAMURTHY RAO.—11 వ తేదీన దానిని allow చేసినట్లు గెజెట్‌లో publish అయింది. ఈ House లో 11వ తేదినే మీరు దానిని allow చేశారు. గెజెట్‌లో publish అయి నప్పుడు అది House లో discussion కి రావాలి. కాని రాలేదు. క్రిందటి సమావేశంలో non-official day రానందువల్ల దీనిని extend చేసి తరువాత ప్రవేశపెడతా మన్నారు. అందువల్ల అది ఈ రోజున rule ప్రకారం House లో discussion కి రావాలి.

Mr. SPEAKER.—Under the rules you must give notice of a motion to take a Bill into consideration. The power lies with the hon. Member. Rules లో మనం ఈ resolutions ను discuss చేయడానికి గవర్నమెంటువారు departments ను address చేయాలి అని వున్నది.

Sri VAVILALA GOPALAKRISHNAIAH— మేము ముందు నోటీస్ యిచ్చాము. అవి newspapers లో publish

Mr.SPEAKER-The Governor should be addressed. It will not be published in the newspapers. News papers లో publish అవసరం లేదు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— It was published in the newspapers. Publish అయింది కాని, గవర్నమెంటుకు ఈ విషయమై ముందుగా రాశాము కదా అలాగ ప్రశ్నిస్తే గవర్నమెంటునుంచి గవర్నర్ దగ్గరనుంచి వచ్చిన తరువాత మాకు తెలియ జేశారుగారు. అందువల్ల దాని పర్యవసానము తెలియ జేస్తారా ?

Mr. SPEAKER—The hon. Member must address the Governor.

*III Motion re: Disapproval of the policy of Government re: non-allotment of day for discussion of Ramamurthi Committee's Report on Prohibition.*

Sri T. NAGI REDDI:—Mr. Speaker, Sir, under Rule 48(1) of the Madras Assembly Rules, I move the following motion :

In view of the fact that the Government have failed to keep to the promise made on the floor of the House by the Hon. Minister for Prohibition on behalf of the Cabinet, that the Report of Ramamurthi Committee on Prohibition will be placed for the consideration of the House in this sitting of the Assembly, this House expresses its disapproval of the policy of the Government on this issue.

ఈ దినం ప్రకారం ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నానని చెప్పి ముందుగా తమకు తెలియ చేశాను. ఈ తీర్మానంపై చర్చించడానికి House యొక్క పర్మిషను తీసుకొని తద్వారా ఒక తేదీ నిర్ణయించాలని కోరుతున్నాను.

Mr. SPEAKER — I received this motion just five minutes before nine o' clock. I shall take this up to-morrow.

Sri PILLALAMARRI VENKATESWARLU.— Rules లో ఏమి వున్నదంటే తీర్మానం యిచ్చిన వెంటనే House permission యిస్తుందా లేదా అని అడగాలి. అది అనుసరిస్తే సరిపోతుంది.

Mr. SPEAKER — There must be some time for me to consider the motion.

Sri PILLALAMARRI VENKATESWARLU — Kindly excuse me, Sir, Rule 48 చెబుతున్న విషయమది. మనం రూల్సు follow కాకపోతే రూల్సు ఏమయి పోతాయి ?

Mr. SPEAKER — చాలమట్టుకు rules follow అవుతూనే వున్నాం.

Sri PILLALAMARRI VENKATESWARLU : — మేము ఎప్పుడూ rules follow అవుతూనే వున్నాం.

Mr. SPEAKER :—What is the rule, you say ?

Sri PILLALAMARRI VENKATESWARLU :— Rule 48.

Mr. SPEAKER :—Do you follow rules ? (Laughter) What is your objection?

The rule says : "A motion expressing want of confidence in the Ministry or a motion disapproving the policy of the Ministry in a particular respect may be made with consent of the Speaker."

I shall consider this and I shall take it up to-morrow.

*IV. Adjournment motion Re : Closure of 33 high schools in Guntur District.*

Sri PRAGADA KOTAIAH :— Sir, I beg to move : "That the business of the House do stand adjourned to discuss about the serious situation created by the

order of the Special Officer, District Board, Guntur in closing down 33 high schools in Guntur District, which is a definite matter of urgent public importance."

అధ్యక్షా! జిల్లాబోర్డు Special Officer అంటే జిల్లాకలెక్టరు చాల అకస్మాత్తుగా గుంటూరుజిల్లాలో హైస్కూల్సుకు భవనాలు లేవనే ప్రధానకారణం సూచిస్తూ 33 హైస్కూల్సు మూసివేయడానికి నోటీసు యిచ్చి వున్నారు. దీనివల్ల దాదాపు 100 గ్రామాల్లో వున్నటువంటి 8 వేల విద్యార్థులకు విద్యా సౌకర్యాలు లేకుండా పోతున్నాయి. విపరీతమైన ఆందోళనకర పరిస్థితులు ఏర్పడినవి. ఈ సందర్భంలో విద్యాలయాల నిర్మాణకమిటీ లన్నీ ఒక్కొక్కరు 10, 15 వేలు రూపాయల ధనం జిల్లాబోర్డులో నిలువచేశారు. భవనాలు నిర్మించాలంటే డబ్బుయివ్వడానికి నిరాకరించారు. ఇలాంటి పరిస్థితిలో భవనాలు నిర్మాణం కాలేదని Special Officer ఆరోపణ చేయడం అన్యాయం. అంతేకాకుండా భవనాల నిర్మాణానికి స్థలాలగురించి జిల్లాబోర్డులు దరఖాస్తులుపెట్టి 2, 3 సంవత్సరా లయినప్పటికీ Revenue Department, Local Administration Department ఇంకా యిప్పటికే ఉత్తరవు లివ్వలేదు. ఉదాహరణకు నా నియోజక వర్గంలో ఇంకొల్లుగ్రామం వున్నది. సర్వేనెంబరు 413 లో శంకుస్థాపన చెయ్యాలని గవర్నమెంటుకు తెలియచేస్తే, దానికి యింతవరకు అనుమతిరాలేదు. మనగవర్నమెంటులో ఏదైనా కాగితం Revenue Department లో వున్నదో Local Self-Government Department లో వున్నదో తెలియదు. Revenue Minister గారికి తంతి నిచ్చాను. అక్కడనుండి acknowledgement కూడా రాలేదు. గ్రామ ప్రజలలో వుత్సాహం వున్నది. గాని ప్రభుత్వం వారికి తగిన ప్రోత్సాహం యివ్వడంలేదు. 8 వేల విద్యార్థులకు విద్యావకాశాలు పోయే యీ విషయంలో ప్రభుత్వం తక్షణచర్య తీసుకుని హైస్కూల్సు మూసివేయడానికి యిచ్చిన నోటీసులు వుపసంహరించేలాగు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

The Hon. Sri P. THIMMA REDDI:— ఈ విధంగా notice యివ్వడం ఒక గుంటూరులోనే కాదు, అన్ని జిల్లాలలోనూ యీ రకంగా notice లు యివ్వడం జరిగింది. గుంటూరు జిల్లా గనుక దీనిని ప్రధానంగా కోటయ్యగారు ముందుకు తీసుకువచ్చారు. నిన్న విశాఖపట్నం

వచ్చింది. ఈ మధ్య విశాఖపట్నం ముందుకు వస్తున్నది. ఈ హైస్కూళ్ళన్నిటినీ కూడా చాలా చోట్ల ఏ కారణాలవల్ల మూసివేయవలసి వస్తుందో వివరాలు చెప్పలేము. కొన్నిచోట్ల strength చాలక మూసివేస్తారు. కొన్నిచోట్ల ఎంతమంది వస్తారో యోచనలేకుండా High Schools start చేసిరి. వాటిని తగినసంఖ్య లేనందువల్ల మూసివేయ వలసి వస్తుంది. కొన్ని చోట్ల 5 ఎకరాలు యిస్తాం, యింతధనం యిస్తాం అని వాగ్దానాలు చేసినవారు పూర్తి చేయకపోవడంవల్ల హైస్కూల్సు మూసివేయవలసి వస్తున్నది. అంతేగాని స్కూల్సన్నీ మూసివేయాలనీ బిడ్డలకు చదువు వుండనక్కరలేదనీ ప్రభుత్వ వుద్దేశం కాదు అని మనవిచేస్తున్నాను. సాధ్యమైనంత వరకు స్కూల్సు లేనిచోట్ల స్కూల్సు పెట్టడానికే Local Administration Department, Education Department ప్రయత్నం చేస్తున్నవి. దీన్నిగురించి యేరకమైన పద్ధతి పెట్టాలో అని 3, 4 రోజుల్లో ప్రభుత్వం ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తుంది. స్కూల్సు ప్రారంభమయ్యేది జూను నెల మధ్యకదా! దీన్నిగురించి యిప్పుడు ప్రత్యేకంగా ఆదుర్దా పడవలసిన అగత్యం లేదని మనవి చేస్తున్నాను?

Sri P. KOTAIAH·— జిల్లా బోర్డుల డబ్బంతా general గా ఖర్చుపెట్టి భవనాలకు Special Officer డబ్బు యివ్వడం లేదు, దీన్నిగురించి ప్రభుత్వం యేమి చెబుతుంది?

The Hon. Sri P. THIMMA REDDI:— ప్రజలచే యెన్నుకొనబడిన ప్రజా ప్రతినిధులు చేసిన పనులు ఎంతవరకు బహిరంగ పరచాలో ఆలోచించుకొనవలసి యున్నది. జరిగిన చోట్ల ఎంతవరకు వుంచాలో యోచిస్తాను.

Sri M. HANUMANTHA RAO:—I want to make a submission Sir.

Mr. SPEAKER:—What is the submission you wish to make? I have not admitted the motion. How can everybody talk on it?

Sri M. HANUMANTHA RAO:— మంత్రిగారు సమా[illegible] యిచ్చారు. [illegible] చాలా తీవ్రమైన సమస్య. [illegible] యిచ్చిన

సమాధానం ఎటువంటిది ? ప్రభుత్వం 2, 3 రోజులలో ఒక నిర్ణయం తీసుకోబోతుందని చెప్పారు. ఈ స్కూల్సును కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లయితే House కు అభ్యంతరం లేదు. కాని అందుకు విరుద్ధమైన నిర్ణయం తీసుకున్నట్లయితే మాత్రం ఆ ప్రతిపాదనను అసెంబ్లీ ముందు పెట్టి ఒక నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

The Hon. Sri P. THIMMA REDDI — ఈ నెలాఖరు వరకు సమావేశం జరుగుతుంది కనుక అవసరమైతే మళ్ళీ ప్రశ్న వేసే దానికి అవకాశం వున్నదికదా ?

Sri P. KOTAIAH — మంత్రిగారు నన్ను సరిగా అర్థం చేసుకున్నట్టులేదు. ప్రత్యేకంగా భవనాలకు యింతడబ్బుని వుండగా, దీనిని వేరువిధంగా జిల్లాబోర్డు ప్రెసిడెంట్లు ఖర్చుపెట్టారు. భవనాలపని కాలేదు. నిర్మాణ కమిటీలు వుత్సాహంగానే వున్నాయి. ఇకముందయినా భవననిర్మాణానికి సదుపాయాలు ప్రభుత్వం చేయాలని మనవిచేస్తున్నాను.

The Hon. Sri P. THIMMA REDDI — కోటయ్యగారు చెప్పినదానికి జవాబు చెబితే మంత్రులకు అర్థం కాలేదంటారు. Special Officer లు వచ్చిన తరువాత, కమిటీలో ఎవ్వరూ deposit చేసిన డబ్బు దుర్వినియోగం చేయలేదని మనవి చేస్తున్నాను. ఎవరైనా దుర్వినియోగం చేసియుంటే, అది గౌరవనీయులైన సభ్యులకు తెలిసియుంటుంది. ఆ డబ్బు దుర్వినియోగం చేయలేదని మనవిచేస్తున్నాను. ఉత్తరోత్తరా ఆ డబ్బు ఆ స్కూలుకే ఖర్చు పెట్టబడుతుందని మనవిచేస్తున్నాను.

Mr. SPEAKER — I direct that the Government will announce on the floor of the House the action that is taken. Afterwards the hon. Member may take such action as is necessary.

Sri C. SUBBARAYUDU — Schools ని గురించిచెప్పారు. అనంతపురం జిల్లాలో 400 Elementary Schools ను close చేయాలని ఆలోచనలు జరిగినవి. ఆ విషయాన్ని గురించి కూడా మంత్రిగారు సమాధానం చెబుతారా.

Mr. SPEAKER :— This is not the time for the Minister to be cross-examined. I have not admitted the motion.

The Hon. Sri P. THIMMA REDDI .— నిండు పేరోల గములో ఈ సమాచారములు మనవి చేసేదానికన్న, నా దగ్గరకు వచ్చి చెప్పిఉంటే సమాధానం చెప్పియుండేవాణ్ణి.

Sri P. PUNDARIKAKSHACHARYULU —అధ్యక్షా! మంత్రిగారు జవాబు చెబుతూ, Hon. Member కు తెలుసును అన్నారు. Funds విషయం ఎవరు దుర్వినియోగం చేశారో కోటయ్య గారికి తెలుసునన్నారు. అది మంత్రిగారికి, కోటయ్యగారికి తెలిసినప్పుడు మాకుకూడా తెలియబఱచుటకు మంత్రిగార్కి అభ్యంతరం ఉంటుందా ? లేకపోతే తెలియజేస్తారా ?

The Hon. Sri P. THIMMA REDDI .— పుండరీకాక్షాచారిగారు మాట్లాడకపోతే బాగుండదని మాట్లాడుతూయుంటారు. ప్రశ్న అర్థంచేసుకుని మాట్లాడితే బాగుంటుంది.

Sri P. PUNDARIKAKSHACHARYULU.-కోటయ్య గారికి funds విషయం తెలుసునని మంత్రిగారు చెప్పారు కాబట్టి, కోటయ్యగార్కి తెలిసినది మాకుకూడా తెలిస్తే బాగుంటుందని చెప్పాను.

Mr. SPEAKER — Next item on the Agenda.

## *V. Non-Official Business*

## *A. BILLS.*

### (1) *The Madras Village Panchayats (Andhra Amendment) Bill 1954.*

Sri D. LAKSHMAIAH:— Sir, I beg leave to introduce The Madras Village Panchayats (Andhra Amendment) Bill, 1954.

Sri PILLALAMARRI VENKATESWARLU : — I second it.

The Hon. Sri P. THIMMA REDDI — ఈ బిల్లు నేను వ్యవహరించే శాఖకు సంబంధించినది. గౌరవనీయులైన సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ లక్ష్మయ్యగార్లు పంచాయితీల విషయంలో కొన్ని మార్పులు చేయాలని నోటీసు యిచ్చిన తీర్మానాలలో సూచించిన మార్పులు బాగానేయున్నవి. ఆ బిల్ల

యాలను ప్రభుత్వంకూడా యోచనచేస్తోంది. పంచాయితీ చట్టానికి అనేకమైన సవరణలు చేయవలసిన అవసరం ఉన్నది. చేయవలసిన మార్పులను గురించి public వద్దనుంచి అనేక సలహాలు వస్తున్నాయి. ఆ సందర్భంలో ఇదివరకు వెంకయ్యగారి ప్రశ్నకు సమాధానం చెప్పినప్పుడు ఈ తీర్మానం వస్తోంది కాబట్టి ఏకంగా ఒకేసారి చెప్పవచ్చుననే ఉద్దేశ్యంతో అప్పుడు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏ గ్రామంలోనైనా 500 జనసంఖ్యకు మించి ఉంటే పంచాయితీ ఏర్పాటుచేయాలని ఉన్నది. దానిని మార్చాలని అప్పుడు ఇచ్చియుండే ప్రధానమైన సూచన. అది ఒకటే కాకుండా గ్రామములో పంచాయితీలు అభివృద్ధిదాయకంగా, దృఢతరంగా పనిచేయుటకు కొన్ని సూచనలు చేయబడినవి. గ్రామాలలో వచ్చే ఆదాయం పంపకం చేసుకొనుటకు, గ్రామాలలో యుండే భూమి, సమిష్టిగా గ్రామస్థుల ఉపయోగానికి అభివృద్ధిదాయకంగా ఉండేటట్లు చేయడానికి, పంచాయితీలను నిర్వహించే ప్రశిడెంట్లకు, మెంబర్లకు కలతలులేకుండా, తగాదాలు లేకుండా, కోర్టులు అవసరం లేకుండా అనేకమైన సలహాలను శాసనసభ్యులనేకమంది ఇచ్చారు. ప్రభుత్వోద్యోగస్థులు ఆ సలహాలను పరిశీలన చేస్తున్నారు. మన రాష్ట్రంలో దానికి ప్రత్యేకశాఖ ఒకటి ఏర్పడింది. అన్ని జిల్లాల ప్రతినిధులూ బాధ్యతతో యోచిస్తూ నిర్వహిస్తున్నారు. వారు ఈ నెలలోపలనో, లేక వచ్చే నెలలోపులో సమావేశమై సూచనలు ఇవ్వబోతూయున్నారు. ఆ సూచనలు తీసుకని విచారణచేసి సాధ్యమైనంత త్వరలో కావలసినన్ని సవరణలు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా యున్నదనిన్నీ సభ్యులుదాన్ని గురించిప్రత్యేకంగా ఇప్పుడు చర్చించవవసరంలేదనీ నామనవి.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా! మంత్రిగారు చెప్పిన సంగతి బాగానే యున్నది.

The Hon. Sri P. THIMMA REDDI— ఈ Bill introduce చేయవలసిన అవసరంలేదు. ప్రభుత్వమే దీన్నిగురించి బిల్లు తీసుకువస్తుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ప్రభుత్వమే బిల్లు తీసుకువస్తే బాగానేఉంటుంది. ఈ మాదిరిగా వాగ్దా

నాలు నస్తూనే ఉంటాయి. వచ్చినప్పుడు ఆలోచిద్దామని వాగ్దానం చేయడం, దాన్ననుసరించి withdraw చేయడం జరుగుతోంది. ప్రభుత్వం సవరణలు తీసుకురావచ్చు. అప్పుడు యీబిల్లును సక్రమమైన బిల్లుగా రూపొందించుటకు వీలుంటుంది. After all ఇంకా మొదటి stage లోనే యున్నది. Gazette లో publish అయినతరువాత, సభ్యులు చదువుకొనుటకు అవకాశం ఉంటుంది. అందువల్ల leave for introduction కు అభ్యంతరం ఉండదనీ, ప్రభుత్వం వ్యతిరేకించదనీ ఆశిస్తున్నాను.

The Hon. Sri P. THIMMA REDDI — వ్యతిరేకించడం అనుకూలించడం కాదు. పంచాయితీలలో ఉన్న బాధలు మీరు ప్రభుత్వానికి తెలియ జేస్తున్నారు. పంచాయితీ చట్టాన్ని సవరించాలి. మీరూ, మేమూ కూర్చుని పరిశీలనచేసి సమగ్రమైన ప్రతిపాదనలు తీసుకువచ్చి సవరణలు చేయుటకు అవకాశము ఉన్నది. దాన్నిగురించిపట్టుపట్టడం బాగుంటుం దేమో యోచించండి.

Mr. SPEAKER —The only question now is, that either the mover of the motion should withdraw his motion, or Government or any other member should either oppose or consent to the Bill. Is the Government opposing or consenting ?

The Hon. Sri N. SANJEEVA REDDI —There is no question of opposing. We are not opposing, only we intend introducing a more comprehensive Bill.

Mr SPEAKER —The question is 'That leave be granted to introduce the Madras Village Panchayats (Andhra Amendment) Bill, 1954."

The motion was carried.

*2 The Madras Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill 1954.*

Sri C. RAMALINGAIAH — నేను The Madras Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill 1954, ను move చేస్తున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU :— నేను second చేస్తున్నాను. లా మంత్రిగారికి, రెవిన్యూ మంత్రిగారికి బిల్లు కాపీ పంపించాము.

Sri B. KRISHNAMURTY RAO —On a point of order Sir! బిల్లును సెకండు చేసినవారు ఉపన్యాసము ఇయ్యవచ్చునా?

Mr SPEAKER —The motion is

That leave be granted for the introduction of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1954

The Hon. Sri K. KOTI REDDI —This is against the Constitution itself.

Mr. SPEAKER —If the introduction of the Bill is opposed I shall hear one member on this side and one on the other side.

The Hon. Sri K. KOTI REDDI —I am not opposing at this stage.

Mr. SPEAKER.—The question is ·

That leave be granted for the introduction of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill 1954.

The motion was carried.

*3 The Madras Village Panchayats (Andhra Amendment) Bill, 1954*

Mr. SPEAKER ·— Need not be moved as it is identical with item I above.

*4 The Andhra University (Andhra Amendment) Bill, 1954*

Mr. SPEAKER·—Is it necessary in view of the Sri Venkateswara University Bill ?

Sri VAVILALA GOPALAKRISHNAIAH·-అధ్యక్షా, The Andhra University (Andhra Amendment) Bill, 1954 ను ఈ సభవారు చర్చించుటకు అనుమతికొరకై ప్రతిపాదిస్తున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU : — I second it.

Mr. SPEAKER:—Is it opposed ?

The Hon. Sri T. VISWANATHAM:—May I suggest, Sir, the Hon. Education Minister is not here; We do not know the substance of the Bill and

whether the Bill falls within rules or outside. So I suggest it may be taken up when the Hon. Education Minister is here.

Sri VAVILALA GOPALAKRISHNAIAH — Within the rules వుండబట్టే allow చేశారు.

The Hon. Sri T. VISWANATHAM — ఇంకా allow చేయలేదు. ఒక బిల్లు publish చేశాము. అది తిరుపతి తిరుమలై యూనివర్సిటీ బిల్లు దానిమీద ఇంకను చర్చ కాకముందు ఇప్పుడు ఆంధ్ర యూనివర్సిటీ బిల్లు పెట్టుతామంటే దానిని ఆయన ఏలా సమర్థించుతారో నాకు అర్థంఅగుట లేదు. It is completely out of order.

Sri VAVILALA GOPALAKRISHNAIAH — ఇది ఆర్డరులోనే ఉంది. In May's Parliamentary Practice, ' there is no rule or custom which restrains ...

Mr. SPEAKER.—So it is being opposed.

The Hon. Sri T. VISWANATHAM — No, it is opposed to the Constitution.

Mr. SPEAKER.—I must answer the point of order raised. I shall examine it; if I think the Bill is admissible, we shall deal with it on the next non-official day.

*5 The Madras Village Panchayats (Andhra Amendment) Bill, 1954.*

Mr. SPEAKER.—It is the same as item No. 1 and so need not be moved.

## B. RESOLUTIONS.

*1. Relief to victims of Police Firings*

Mr. SPEAKER.—The hon. Member, Sri K. Govinda Rao is absent. The Resolution is deemed to have been withdrawn.

*2. Inclusion of the hutments in the Gramakantham.*

Sri VAVILALA GOPALAKRISHNAIAH :—Sir, I beg to move : "This Assembly recommends to the

Government that all the hutments and houses constructed or built along the sites within any revenue village be included in the Gramakantham and exempted from the land revenue, ground rent, etc., except the house tax, and further recommends that all applications pending for house sites be granted within three months so as to enable them to construct within six months."

అధ్యక్షా, నేను ఈ తీర్మానాన్ని ప్రతిపాదించుచున్నాను ఈనాడు గ్రామాలలో చాలా జనసంఖ్య పెరగడంవల్ల కేవలం ఇదివరకు ఉన్నట్టి ఇండ్లలో నివసించడం కష్టంగా ఉండడంవల్ల చుట్టుప్రక్కల ఇళ్ళు కట్టుకొంటూ ఉన్నారు. ప్రక్కన ఉండే పొలములకు వెళ్ళుతూ ఉన్నారు. అంతేకాదు. పట్టణములలో కూడ ఇండ్లు కట్టుకొనుటకు పూరిబయటకు వెళ్లుతూ ఉన్నారు. గ్రామాలలో ఇది ప్రధాన సమస్యగా ఉంది. చిన్న చిన్న ఇండ్లు ఎక్కడ ఉన్నాయో అక్కడ అక్కడ కుటుంబాలు పెరగడం వల్ల పేద ప్రజానీకం ఒక వూరినుంచి ఇంకొక ఊరికి రావడంవల్ల గ్రామ కంఠములకు అవతలవుండే చోట్లలో ఇండ్లు వేసుకుంటున్నారు. వీటికి ground rent అని land revenue అని చెల్లించ వలసి ఉన్నది. Joint patta లలో వుండడంవల్ల చాలా ప్రతిబంధకంగా వుంది. పట్టాలో ఆరుగురు వుంటే అందులో ఎవరో ఒకరు చెల్లించక పోయినా దానిని మిగిలినవారి వద్ద లేక అందులో ఏ వొకరినుంచి అయినా వసూలు చేస్తున్నారు. ఇంతకన్న ముఖ్యంగా ఆలోచిస్తే జనాభా ఎక్కువగా పెరిగినచోట్ల మనంచూచే విషయం ఒకటి ఉన్నది. ఊరికి ఆనుకొని ఎన్ని ఇండ్లు ఉన్నవో గవర్నమెంటు లెక్కలు వేసింది. అన్నిటికన్న ప్రమాదమైనది ground rent. మా తాలుకాలో ground rent పొలము పన్ను ఎకరానికి దాదాపు 2½ నుండి 15 రూపాయలవరకు ఉంది.

వాళ్ళు ఇచ్చుకోలేని స్థితిలో వున్నారు. ముఖ్యంగా ఈ రోజున ఆరోగ్యం కావలెనని అంటున్నాము. Slums పెరుగుతూ వున్నవి. అంతే కాకుండా కొన్ని గ్రామములకు పంచాయితీలు వచ్చేటప్పటికి సౌకర్యాలు పెరగవు గాని కొన్ని ప్రతి బంధకములు కలుగుతూ వున్నవి. గ్రామానికి ఆనుకొని 20, 30 ఇండ్లు వుంటే వాటిని శివాయిక్రింద నిర్ణయించి, గ్రామ కంఠములో చేర్చవలెనని కోరుతున్నాను. ఈనాడు గ్రామ కంఠమునకు ఆనుకొని కట్టబడివున్న యిండ్లను చేరుస్తూ గ్రామ కంఠాన్ని విస్తరించాలి,

ఒక శివారును ఏర్పాటుచేశి, దానిని గ్రామకంఠము క్రింద చేర్చి, రెవిన్యూ పన్నును మినహాయించి ఇంటిపన్ను విధించ వచ్చును. సర్వే ఆఫీసులో, వీట్ల తాలూకు లెక్కలు చూపించుటలో చాలా చిక్కులు వస్తున్నాయి. పెద్ద రైతాంగమునకు ధనవంతులకు, యిండ్ల విషయంలో ఏమీ యిబ్బందిలేదు ఎటొచ్చీ బీదవారికి, చాలా యిబ్బందులు వస్తున్నాయి. పన్నులు చాలా అధికంగా వుంటున్నాయి. ఇది చాలా అన్యాయం. అందువల్ల ఈ ప్రాతిపదికను మార్చి వారు యిళ్ళు వేసుకున్న ప్రదేశములను గ్రామ కంఠములోకి చేర్చే అవకాశం యివ్వాలని కోరు తున్నాను. ఒకచోట 10 లేక 15 ఇండ్లు వేసుకొని వుంటారు. ఆ స్థలాలను కూడ గ్రామ కంఠములోకి, చేర్పించాలని ప్రభుత్వమును కోరుతున్నాను. ఆ విధముగా, గ్రామకంఠములోనికి చేర్చి, వాటి నన్నిటిని కలిపివేశి ఒకటిగా చేరిస్తే - గృహసమస్య కొంతవరకు తీరుతుంది. కో ఆపరేటివ్ పద్ధతిమీద బిల్డింగ్సు కట్టటం అమలు పరుస్తున్నారు. కో ఆపరేటివ్ బిల్డింగులు, పెద్దవారికే లాభిస్తున్నవి గాని, బీదవారికి, లాభించటంలేదు. మిడిల్ క్లాస్ మోడల్ houses ను తీసుకొని వస్తున్నారు. వాటిని ప్రాతిపదికగా తీసుకొన వచ్చును. సరాసరి బిల్డింగులు కట్టడానికి కో ఆపరేటివ్ కాలనీ ఏర్పాటుచేశి, అక్కడే కట్టుతున్నారు. అట్లాగాకుండా, రివిన్యూ area లో గాని, మ్యునిసిపాలిటీ ఏరియా లోగాని, ఎక్కడైనా యిండ్లు కట్టించడానికి, యీ కోఆపరేటివ్ సొసైటీలు, అంగీకరిస్తున్నవి. మేము ఏర్పాటు చేశిన కాలనీలోనే వుండాలనేదీ కాక విడిగా యిండ్లు కట్టుకున్నా కూడా ఈ సహకార సంఘాలు ధనం యిస్తు న్నవి. అందువల్ల చాలా చిక్కులు వస్తున్నవి. చిన్న చిన్న వాటిలో, వున్నంతవరకు లెక్కలు తీసుకొని, రు. 500 లకో, రు. 1000 లకో యిండ్లు కట్టించే, ఏర్పాట్లు చేయవలసి వుంటుంది. ఢిల్లీలో యిప్పుడు ఆ విధంగా యిళ్ళు నిర్మింపబడు తున్నవి. వాళ్ళు ఏ విధంగా ఏ పద్ధతులమీద, కట్టు తున్నారో తెలుసుకొని, ఆ విధంగా యిక్కడ చేయవలసి వుంటుందని కోరుతున్నాను. మదరాసు ప్రభుత్వం కూడ, నగరంలోని బీదలయిండ్లకు స్థలాలు కల్పిస్తూ ఈ సమస్యను గురించి ఒక శాసనం కూడా చేశింది. ఇదివరకు మనకు నగర సమస్య తేలకపోయిన, యిప్పుడు తేలినది కాబట్టి, ముందు ఈఇండ్ల సమస్యను తీర్చటమనేది చాలాఅవుసరముగావుంది. పెద్ద వారికిభవనములు వుండవచ్చును.సామాన్యబీద ప్రజానీకమునకు ఈయిండ్ల సమస్య చాలా తీవ్రముగా వుంటున్నది. పీరు వుండే ప్రదేశాలు, చాలా

యిరుకుగానూ-మురికిగాను వుంటుట చేత అక్కడివారు క్షయవ్యాధులకు, మలేరియా జ్వరాలకు గురి అగుచున్నారు. అందువల్ల గ్రామాలను విస్తరింప చేయాలి. గ్రామకంఠాలను పెంచటానికి అవకాశం యివ్వటం చాలా అవుసరం. అందువల్ల ఆ area లో యిండ్లు వేసుకున్న స్థలాలను గ్రామకంఠములోనికి చేర్చాలని కోరుతున్నాను. గుంటూరు జిల్లాలో రావెల అనే గ్రామంవుంది. సత్తెనపల్లి తాలూకాలో యిరుకుపాలెం అనే ఊరు వుంది. నిజంగా ఆ పేరుకు తగ్గట్టుగానే - ఆ ఊరు వుంది. ఆ ఊరు జనాభా చూస్తే-సంవత్సరానికి మన జనాభా 11% పెరుగుతూంటే- ఆ ఊరులో 25% జనాభా పెరుగుతోంది వీళ్ళందరికి తగినన్ని యిళ్ళు అక్కడలేవు. అక్కడ ఒకయింట్లో అన్నదమ్ములు విభజన కావాలంటే ఉన్నయింటిని శాస్త్రీకరించ చీల్చాల్సిందే. అందువల్ల అటువారు యిటు యిటువారు అటునడవటానికి వీలుండదు. ఇందువల్ల అక్కడి జనం, చాలా యిబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు కొన్ని చోట్ల పెద్ద పెద్ద గ్రామాలు నిర్మించు కుంటున్నారు. అడయార్ లో గాంధీనగరం కట్టారు. అట్లాగే గుంటూరులో పట్టాభినగరం, చంద్రమౌళినగరం అనేవి కట్టారు. ఇట్లాగే చాలా బిల్డింగులు కట్టారు. ఈ నాడు బిల్డింగులు ముఖ్యంగా ఎవరికి కావలసింది? ఎవరికి ఖర్చుపెట్టితే బాగుంటుంది, అనే సంగతి ఆలోచించాలి. చోటులేని వారికి, సౌకర్యం చేయటం అనేది ఆలోచించాలి. 5 గురు కలసి ఒక్కచోట వుండి జబ్బులు చేసి చచ్చేదానికంటే, వారికి బిల్డింగులు కట్టించి - సౌఖ్యంగా వుండేటట్లు చేస్తే బాగుంటుంది. బంజరు భూముల సమస్యవలెనే అంతకంటే, ఈ యిండ్ల సమస్య, బీద జనానికి, చాలా ముఖ్యమైనదీ, అవుసరమైనదని గుర్తించాలి. ప్రజలు యిండ్ల స్థలాలు లేక చాలా బాధపడుచున్నారు. జనాభా బాగా పెరుగుచున్న సంగతి అందరికీ తెలుసును. జనాభా తగ్గితే ఈ సమస్య తీరుతుందని ఈ నాడు కొందరు ఆర్థిక వేత్తలు నూతన వాదం ప్రారంభించారు. Charity begins at home అన్నట్లు ఈ ఆర్థికవేత్తలు జనాభాతో కలసివస్తే బాగుంటుంది. పారిపోతే ఈ వాదం చెప్పేవారుకూడా వుండరు. జనసంఖ్య పెరగాలి. దేశసంపద పెరగాలి. వారికి అన్ని సౌకర్యాలు లభించాలి అనే ఆశయంతో మనం పనులు సాగించవలసి వుంటుంది. వాళ్ళ సౌకర్యాలకోసం, ఇండ్ల సౌకర్యాలకోసం, గ్రామకంఠాలను పెంచటం చాలా అవుసరం. గ్రామకంఠానికి దూరంగా యిండ్లు కట్టుకొని వున్న వారి యిండ్లను కూడా కలిపి గ్రామకంఠములో పెంచటమే గాకుండా, యిండ్లు లేనివారికి యిండ్లు కట్టించే ఏర్పాటుగూడా ప్రభుత్వం

చేయవలసినదిగా కోరుతూ, ఈ తీర్మానమును సభవారి ముందర పెట్టుతున్నాను.

(At this stage the Deputy Speaker occupied the Chair)

DEPUTY SPEAKER :— ఈ తీర్మానమును, ఎవరు second చేస్తున్నారు ?

Sri P. PUNDARIKAHSHACHARYULU — నేను శెకండ్ చేస్తున్నాను.

Sri K. V. RAMESAM — శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారి తీర్మానములో, కొన్ని స్థలాలను గ్రామ కంఠాలలోనికి చేర్చమని ఉన్నది. "That all the hutments and houses constructed or built along the sites" అంటే ఆ స్థలము గవర్నమెంట్ వారి హక్కులోవున్నదా, ప్రయివేటు వారి హక్కులో వున్నదా, అనే వివరం, తెలుసుకోవలసి వుంటుంది గవర్నమెంట్ వారి హక్కులోనిదైతే తగవులేదు. ప్రయివేటు వారిదైతే తగాదా వస్తుంది. దీని విషయమై, పూర్తి వివరములు తెలపవలసినదిగా, శ్రీ గోపాలకృష్ణయ్యగారికి మనవి చేస్తున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAIAH — శ్రీ రామేశంగారు వివరంగా చెప్పమని కోరారు. అధ్యక్షులవారు అనుమతిస్తే వివరంగా చెప్తాను.

DEPUTY SPEAKER :— త్వరగా తెముల్చండి.

Sri VAVILALA GOPALAKRISHNAIHA —అనేక మంది ఇండ్లు గ్రామాలలో వుంటాయి. అటువంటివి గ్రామ కంఠములో వుంటే, అది గ్రామ గ్రామకంఠము అవుతుంది. ప్రతి గ్రామానికి, కొంత area వుంటుంది. Village లో ఆ area అంతా, గ్రామ కంఠముగా నిర్ణయింప బడుతూ వుంటుంది. ఆ గ్రామ కరణాలను, మునసబులను అడిగితే, గ్రామకంఠం వివరాలు తెలుపుతారు. ఆ ప్రదేశంలో యిండ్లు కట్టుకుంటే ప్రభుత్వం పన్ను వేయదు.

ఒక గ్రామకంఠంలో అంటే ఒక వూరు ఏర్పడితే ఆ ఊరిలో ఉన్నటువంటి ఇళ్ళు ఎవరు కట్టుకొన్నప్పటికిని ఆ ఇళ్ళమీద భూమి శిస్తు వేయరు. అది ఆ గ్రామకంఠముక్రింద ఉంటుంది, గ్రామా

నికి రెండు భాగాలుంటాయి. ఒకటి గ్రామ పొలిమేర. అది body అన్న మాట. ఆ తరువాత ఇంకొకటి కంఠము. ఆ కంఠము వరకు ఊరు ఉంటుందన్నమాట. అంతకన్నా ఎక్కువ పెరిగితే దానిని గ్రామంక్రిందకు లెక్కకట్టరు. ఆ గ్రామకంఠములోపల ఎవరి ఇళ్లైనా ఉండవచ్చు అయితే గ్రామకంఠం కాకుండా ఉన్న స్థలాల్లో ఆభూమిగల అతనే ఇల్లు కట్టుకొన్నప్పటికిని ఆ ఇంటి స్థలానికి పన్ను చెల్లించాలి. గ్రామకంఠములో చేరిన ఇళ్ళకు పన్ను చెల్లించనక్కరలేదు. గ్రామాలలో ఇదివరకు ఈ సౌకర్యము ఉండేది. పంచాయితీలు వచ్చినతరువాత ఆ గ్రామములలో, ఊరిలోనే ఇల్లు కట్టుకొన్నప్పటికి పంచాయితీ బోర్డుగా declare చేసినందున ఆ పంచాయితీ గ్రామకంఠములో ఉన్న ఇళ్ళకు పన్నులు వేయుడం జరిగింది. అంతేకాకుండా ఒక పంచాయితీబోర్డు area extend అయినప్పుడు ఆ area కు కూడ ఇది వర్తింపజేస్తున్నారు. ఉదహారణకు ఒక గ్రామానికి రైల్వేస్టేషను మైలు దూరములో ఉన్నదనుకోండి. పంచాయితీ బోర్డు వచ్చినతరువాత, ఆ పంచాయితీబోర్డుకు ఎక్కువ ధనము లభించేందుకు ఆ area అంతా కూడ దానిలోకి కలుపుకొని ఆ రైల్వేస్టేషన్ స్థలాలకు కూడ పన్ను విధించడం జరుగుతున్నది. ఒకప్రక్కన ఈ విధంగా పంచాయితీబోర్డువారు ఊరుయొక్క area ను extend చేసి పన్నులు వసూలుచేస్తున్నారు. మరొకప్రక్కన రెవిన్యూపన్నును వసూలుచేస్తునే వున్నారు. ఏదైన స్థలము గవర్నమెంటువిగా declare చేయబడి ఉండినప్పటికిని ఈ స్థళానికి కూడ ground rent చెల్లించాలని చెప్పి వసూలు చేస్తున్నారు. ఈవిధంగా బీదప్రజలకు ఇళ్ళస్థలాల విషయంలో చాలా ఇబ్బంది కలుగుచున్నది. వీరికి ఇళ్ళసౌకర్యాలు లేకుండా ఉన్నాయి. ఇంకా ఈచర్చ ఆఖరులో నాకు అవకాశమిస్తే మరొకమారు దీనిని విశదముగా చెప్పుతాను. కనుక గ్రామకంఠముక్రింద వచ్చే స్థలాలన్నిటికిని భూమిశిస్తు విధించకూడదని ఈ తీర్మానములోని ఉద్దేశ్యం.

Sri T. NAGI REDDI:— ఒక చిన్న మనవి. ఈ తీర్మానం దాదాపు అందరూ అంగీకరించేటట్లు ఉన్నది. కనుక మంత్రులు ఈ తీర్మానం విషయం గురించి వారి అభిప్రాయమేమో తెలియజేస్తే దీనిని ఇక్కడికి close చేయవచ్చుననుకుంటాను. ఈతీర్మానంమీదచర్చ త్వరలో పూర్తి చేసినట్లైతే next resolution తీసుకోవడానికి వీలుంటుంది. కనుక మంత్రిగారు ఈ విషయములో తమ అభిప్రాయాన్ని తెలియపరిస్తే కొంత సులభంగా ఉంటుంది. అందుచేత వారి అభిప్రాయాన్ని తెలియజేయవలెనని కోరుతున్నాను.

The Hon. Sri K. KOTI REDDI— సభ్యుల అభిప్రాయము తెలుసుకోనిదే నేను ఎట్లు చెప్పగలను?

Sri T. NAGI REDDI— సభ్యుల యొక్క అభిప్రాయాలు ఒకే విధంగా ఉంటాయని మంత్రిగారు ఊహించుకోవచ్చు. ఇందులో అంతేను. Controversy ఉండదు.

Sri B. KRISHNAMURTY RAO—ఉపాధ్యక్షా, గోపాల క్రిష్ణయ్యగారు ప్రవేశపెట్టిన ఈ అనధికార తీర్మానం చాలాచక్కగా ఉన్నది. అందులో ఉన్నటువంటి ముఖ్య సూత్రాలను ఎవరూకూడ ఆక్షేపించలేరు. ఆక్షేపించడం న్యాయముకాదుకూడా. దీనిని ఆమోదించడం ప్రభుత్వము యొక్క కనీసధర్మము. జనాభా రోజురోజుకు అమితంగా పెరిగి పోతున్నటువంటి పరిస్థితులలో, ప్రభుత్వ ఆధిపత్యములో ఉన్నటువంటి స్థలాలు తక్కువైన కారణంచేత, చాలామందికి స్థలాలులేక ఇళ్ళు కట్టుకోడానికి వీలులేకుండా యున్నది. ఈ నాడు రాష్ట్రములో, ముఖ్యంగా గ్రామానికి సంబంధించి నంతవరకు, ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నటువంటి భూమిని గ్రామనత్తము, గ్రామకంఠము, పోరంబోకు, గయ్యాళి మొదలైనవిఅని, తరువాత పశువులకు కావలసినటువంటి వసతిస్థలాలుఅని ఇవన్నీకూడ, అనాదినుంచి అనగా ప్రభుత్వమనేది ఏర్పడినప్పటినుంచి, ప్రభుత్వము యొక్క భవిష్యత్తును, క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, నిర్ణయించినారు. కాని ఈనాడు రాష్ట్రములో ఆనాడు పెట్టిన ఏర్పరచినటువంటి పరిస్థితులలాగే, అదేవిధంగా ఉన్నయా అంటే లేవనే చెప్పవలసి యున్నది. ఆ నిర్ణయాలన్నీ మారిపోతున్నాయి. ప్రభుత్వము చేసినటువంటి నిర్ణయాలు అన్ని గ్రామాలకు వర్తించాయా అని ఆలోచిస్తే, అన్ని గ్రామాలకు ప్రభుత్వము ఏర్పాటు చేసినటువంటి ఈ గ్రామనత్తము, గ్రామ కంఠము, పోరంబోకు, తదితర ప్రభుత్వ యాజమాన్యంక్రింద సామాన్య జనక్షేమం కొరకు నిర్ణయించిన స్థలాలు లేవనే చెప్పవలసి యున్నది. ఒక రైత్వారీ ప్రాంతములో ఏ గ్రామం తీసుకొన్నా, ఆ గ్రామానికి కావలసిన గ్రామనత్తము ఉంటుంది. పంచాయితీబోర్డు స్థలము తీసుకొన్నా, అక్కడ ఒక గ్రామనత్తము గాని గ్రామకంఠముగాని ఉంటుంది. ఈ నాడు ఆ స్థలాన్ని మనము చూడవచ్చు. దానిలో ఒక రికార్డు ఉంటుంది. ఇది ఎవరిదైనా స్వంతముదా? ప్రభుత్వముదా, లేక పంచాయితీ బోర్డుదా అనేటటువంటిది నిర్ణయించబడి ఉంటుంది. అయితే, రాష్ట్రమంతట ఒక రైత్వారీ ప్రాంతమే

కాదు, ఇనాము ప్రాంతాలు, జమీందారీ ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో లెక్కల ప్రకారం గ్రామ నత్త మనేది ఉన్నది. ఈనాడు ప్రభుత్వము వీటిని స్వాధీనం చేసుకొనిన పిమ్మట, స్వాధీనము చేసుకొనుటకు మునుపు ఒక మార్పు కలిగినది. జమీందార్లు, ఇనాందార్లు ఇది తెలుసుకొని గ్రామనత్తము, గ్రామకంఠము అన్నీ కూడ ఎవరైతే ఎక్కువ డబ్బు ఇస్తారో, వారికి వేలం పెట్టేటట్లుగా, రేట్లు పెంచేసి వాటిని ఇచ్చేశారు. చిన్న ఉదాహరణ ఒకటి చెప్పుతున్నాను.

జమీందారీ ప్రాంతములో ఉన్నటువంటి గ్రామంలో ఈ నాడు ఒక పదిమందికి కావలసినటువంటి స్థలంకొరకు ప్రభుత్వాన్ని అడిగితే, ప్రభుత్వము నిబంధనలు పెట్టుచున్నది. గ్రామనత్తము, గ్రామకంఠము ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ భూమి లేకపోతే, acquire చేయాలి. Acquire చేస్తే, ఇంతకుముందు ఎకరానికి 10 రూపాయలు విలువగల భూమికి, 10 వేల రూపాయలు ప్రభుత్వముదగ్గరనుంచి రాబట్టు కొందామనే ఆపేక్ష ఉండే రోజులవి. చాలా గ్రామాలలో ఈ గ్రామనత్తము, గ్రామ కంఠము లేనికారణంచేత, ఆ యా గ్రామాలలో యాజమాన్యమును వహించినటువంటి జమీందార్లు ఈ స్థలాలను ఎక్కువడబ్బుకు విక్రయించినారు.

సమస్య మంచిదే. ఈవిషయంలో ప్రభుత్వము తొందరగా చేయుటానికి వీలు అవుతుందని చాలామంది అనుకోవచ్చు. అయితే యీ విషయమును సమగ్రంగా పరిశీలించవలసిన అవసరమున్నది. ఈ రైత్వారీ ప్రాంతాలలో చాలా సులభముగా చేయవచ్చు. ఈనాడు పదివేల జనాభాకు కావలసిన యిళ్ళు వున్న గ్రామ నత్తములో స్థలము సరిపోతుందో లేదో చూచి, అది గ్రామనత్తమని announce చేయవచ్చు. ఆ స్థలము ఎవరి స్వాధీనములో వుంటుందో వారు యిళ్ళు కట్టుకోటానికి వీలు అవుతుందికాని యిళ్ళు కట్టుకోటానికి వీలు లేకుండా ఉండేవారికి, ఏ చెట్టునీడకూడా లేకుండా వున్నవారికి యిళ్లు స్థలాలు కేటాయించటానికి ఆ ప్రాంతము అంతా గ్రామనత్తము అని నిర్ణయించ టానికి వీలుండదు. దేశములో స్వంత భూములు వున్నవారికి కూడా యిళ్ళు లేకుండా వున్నవి. ఆలాగే యిళ్ళులేనివారు ఎంతమంది వున్నారో లెక్కలు సేకరించవలసిన అవసరం వున్నది. ఇల్లు లేని వారందరికి యిళ్ళస్థలాలను చూపించి యిళ్ళు కట్టుకోటానికి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా పేదవారు గ్రామాలలో

కూడా నిలువ నీడలేకుండా వుండేవారు, యిళ్ళు లేకుండా వుండేవారు వున్నారు. అలాంటివారందరికి యిళ్ళస్థలములు యివ్వాలి. వారికి కనీసము ఎంతస్థలము కావలసి వుంటుందో ఆస్థలమును ప్రభుత్వమే acquire చేసి యిళ్ళు కట్టుకోటానికి వీలు కలిగించాలి. ఈ విధంగాచేస్తేనే, యిళ్లులేని వారికి గ్రామాలలో యిళ్ళు ఏర్పడ గలవు.

మరొక విషయము చెబుతున్నాను. ఈ నాడు ప్రభుత్వము స్వాధీనము చేసుకున్న జమీందారీ యేరియాలలో యిళ్ళులేని వారి యొక్క లిస్టును తయారు చేయించాలి. ఆ ప్రాంతాలలో వున్న భూమి అంతయు చాలామంది స్వాధీనములో వుంటున్నది. ఈ గ్రామాలలో ఎంత జనాభా వున్నారో లెక్కలు సేకరించాలి. ఈ జనాభాలో ఏ ఏ గ్రామాలలో ఎంత జనాభావుంది, ఎంతమందికి యిళ్ళు కావలసి వుంటుంది, ఎంతమందికి యిళ్ళువున్నవి, ఎంతమందికి లేవు; భూమివుండి యిండ్లువున్న వారెందరు, భూమివుండి యిళ్ళులేని వారెందరు? ఇటు వంటి వివరాలు అన్నిటిని ప్రభుత్వం సేకరించవలసిన అవసరమున్నది. రైత్వారీ ప్రాంతాలలోకన్న జమీందారీ ప్రాంతాలలో చాలాచిక్కులు వున్నవి. లెక్కలు సేకరించడములో ప్రభుత్వము చాలా కష్టమును ఎదుర్కొనవలసి వుంటుంది. రైత్వారీ ప్రాంతాలలో ఇండ్లు కట్టుకోటానికి వీలు లేదు. చాలకపోతే ప్రభుత్వము acquire చేసి యివ్వటానికి వీలు కలుగ జేయాలి. జమీందారీ ప్రాంతాలలో అట్లు వీలుండదు. ఏ గ్రామ నత్తములోకాని, గ్రామకంఠములో కాని, ఒక సెంటుభూమి దొరకదు. కొన్ని గ్రామాలలో పశువులకు గోభూమి అని వుంటుంది. ప్రభుత్వము చేయవలసిన ముఖ్యమైన కార్యక్రమాలలో రెండవ భాగముగా ఎక్కువ యీ జమీందారీ ప్రాంతాలకు ప్రత్యేకశ్రద్ధచూపి ప్రజలకు యిళ్ళ సౌక ర్యము చేయవలసివుంటుంది. జమీందారీ ప్రాంతాలలో వున్న స్థలాలు అన్నీ సర్వే చేయించి, అక్కడ లెక్కసేకరింపజేసి, యిళ్ళు లేనివారికి యిళ్ళ స్థలములు యివ్వాలని కోరుతున్నాను. మూడు సంవత్సరాలో, ఆరు సంవత్సరాలో కాకుండా ఎంత తొందరగాచేస్తే అంత మంచిదని నా అభి ప్రాయము. జమీందార్లు యిదివరకే భూములు, గ్రామాలలోవున్న ఖాళీస్థలాలు అమ్మివేసి అన్యాక్రాంతముచేసి యున్నారు. ఇవన్నీ అక్రమ చర్యలుగా డిక్లేరుచేసి, స్థలములను acquire చేసి యిళ్లులేనివారికి యివ్వ టానికి ఎంతత్వరలో చర్యతీసుకుంటే అంతమంచిది. కేవలం ఒకప్రకటన లోనే వీలుండదు. Co-operative system క్రిందకాని, మరొక

system క్రిందకాని ఒక స్కీమును ప్రవేశపెట్టి యిల్లులేని వారికి, యిల్లు కట్టుకోటానికి స్థలాలను యిచ్చే యేర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— ఉపాధ్యక్షా! శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని ముఖ్యవిషయాలు చెబుతున్నాను. ఈ house sites విషయములో పట్టణములకు సంబంధించినంతవరకు చాలా చోట్ల Town Planning అని వున్నది. అందులో గ్రామాలకు సంబంధించినంతవరకు Village Planning ఎక్కడనూ లేదు. ఈ విషయములో ప్రభుత్వము ఎందుకు శ్రద్ధ తీసుకొనడము లేదో శోచనీయంగా వున్నది. అయితే యీ సందర్భంలో ముఖ్యంగా ప్రభుత్వం డెల్టా ప్రాంతాలు మొట్టమొదటసారిగా తీసుకోవాలి. కారణ మేమిటంటే జనాభా ఎక్కడ ఎక్కువ వుంటే, అక్కడ ఉద్రేకాలు వుంటవి. జనాభా లెక్కలు తీసుకుంటే, తక్కినచోట్ల అంటే మెట్ట ప్రాంతాలలో పది సంవత్సరాలలో నూటికి 10, 15 వంతులు జనాభా పెరిగితే డెల్టా ప్రాంతాలలో నూటికి 25 వంతులు పెరుగుదల కనబడుతున్నది. అయితే మెట్ట ప్రాంతాలలో village sites విస్తరణకు అవకాశం వుంటుంది. కాని డెల్టా ప్రాంతాలలో బొత్తిగా అవకాశం వుండదు. అయితే అక్కడక్కడ పెరుగుదల కనబడుతూ వుంటుంది. డెల్టా ప్రాంతాలలో అంటే, మాగాణీ ప్రాంతాలలో ఆ విధంగా వుండదని నా ఉద్దేశ్యము. ఇటు విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలోనూ, అటు నెల్లూరు అనంతపురంలోనూ అక్కడక్కడ జనాభా పెరుగుతూనే వున్నది. అటువంటి చోట్ల village planning ప్రప్రథమంగా జరిపించవలసినదని మనవి చేస్తున్నాను. అయితే, యీ village planning జరపడములో ప్రభుత్వము చాలా కష్టసమస్యలు, బాధ్యత ఎదుర్కొనవలసి వుంటుంది. డెల్టా ప్రాంతాలలో గ్రామకంఠములో వున్న భూములు చాలా valuable lands. ఒక్కొక్కప్పుడు అక్కడ రెండు పంటలు కూడా పండే ప్రాంతాలు, ఒక్కొక్కప్పుడు ఉల్లి, మిరప మొదలైనవి ఎనిమిది పంటలువరకు పండే భూములు వున్నవి. ఆ భూములు కొనుక్కొని అక్కడ యిళ్ళు కట్టుకోవాలి అనుకోటానికి వీలుండదు. ఎకరానికి ఒకటింటికి మూడు వేలు నాలుగు వేలు పెట్టి కొనుక్కోలేరు. కాబట్టి యీ విషయములో ప్రభుత్వము గ్రామకంఠాన్ని హెచ్చుచేయ

టానికి ముందు 20, 30 సంవత్సరాల లెక్కలను దృష్టిలో పెట్టుకొని, ఆ గ్రామ జనాభా 20 30 సంవత్సరాలలో ఎంత పెరిగిందో అదికూడా దృష్టిలో పెట్టుకొని, ఆ గ్రామకంఠాన్ని పెంచేదానికి పాటుపడాలి డబ్బు వున్నవారికి reasonable price కు ఆ స్థలాలను యివ్వాలని మనవి చేస్తున్నాను. ఈ విషయములో ప్రభుత్వము యీ గ్రామాలలో వుండే స్థలాల నన్నిటిని త్వరలో survey చేయించవలసి యున్నది, ముఖ్యంగా మా శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాంతాలలో యీ సర్వే చేయించవలసిన అవసరం ఎంతైనా వున్నది. అక్కడ గ్రామాలకు కొన్నిచోట్ల చెరువులు లేవు. అందుచేత అక్కడ ఎవరున్నా, పేదవాళ్ళుగానే వుంటున్నవా రున్నారు. గ్రామాలలో వుండేవారు వాళ్ళయొక్క బంధువులకే యీ యిళ్ళ స్థలాలు యిప్పించు కోటానికి తోడ్పడుతూ వుంటారు. డెల్టా ప్రాంతాలలో వున్నవారికి భూములు కొనుక్కొని యిళ్ళు కట్టుకునే తాహతు వుంటుంది గాని, మెట్ట ప్రాంతాలలో వున్నవారికి అట్టి తాహతు లేనికారణముచేత వారికి యిళ్ళు లేకుండా అవస్థలు పడుతున్నారు. అందువల్ల యీ సర్వే అనేది తొందరలో జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అయితే యిప్పుడు ముఖ్యంగా యీ village sites ను గురించి జమీందారీ ప్రాంతాలలో ఎక్కువగా యీ చిక్కు వస్తున్నది. జమీందారీ ఏరియాలో గ్రామకంఠంలో చేర్చటానికి వీలు అయిన భూమి ఎంతవున్నదో వెంటనే లెక్కలు సేకరించవలసిన అవసర మున్నది. రెవెన్యూ ఆఫీసర్సుయొక్క చేతులలో వుండే లెక్కలనుబట్టి యీ భూములను స్వాధీనముచేసి, యిళ్ళు లేనివారికి యివ్వాలి. అదేవిధంగా పట్టణము లలోగూడా అనుమతిలేకుండా యిళ్ళు కట్టుకుంటే పినాల్టీలు వేస్తున్నారు. ఇటువంటివిగూడా లెక్కలలోనికి తీసుకొని రావాలి. ముఖ్యంగా జమీందారీ ప్రాంతాలకు సంబంధించినంతవరకు ప్రభుత్వము యీ గ్రామకంఠంలో పోరంబోకులు, ఖాళీ స్థలాలు, యిళ్ళ స్థలాలకోసం చేర్చే సందర్భములో survey and settlement యే 30, 40, సంవత్సరాలుగానో జరుగలేదు గనుక ఈ సర్వే వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ విరమిస్తున్నాను.

Sri Ch. RAMALINGAIAH:— ఉపాధ్యక్షా, ఈ సమస్యను అంతా అర్థము చేసుకోవడానికి క్లిష్టమైన సమస్యకాకపోయినా, రెవిన్యూ మంత్రిగారు యెందుచేతనో దానిపై చర్చ జరగాలన్నారు. ఇప్పుడు ఖాయిండ్ల స్థలాలు రెండురకాలుగా వున్నాయి. అది ఒకటి ప్రభుత్వ

బంజర్లుగాని పోరంబోకులు గాని యిటువంటి house sites గా వుపయోగించినవి. అప్పట్ల ప్రభుత్వ స్థలాల్లో యిండ్లు వున్నవి. కొందరికి స్వంత శేరీభూములలో యిండ్లుకట్టుకొని నివసిస్తూన్నా ప్రభుత్వం శిస్తు వసూలుచేస్తున్నది. అవి గ్రామ కంఠాలలోకి మారటం అనేది దుర్లభం. వారి దగ్గర వాటికి ఆఫీసర్లు లంచాలు పుచ్చుకొంటున్నారు లంచాలు యివ్వకపోతే వారు యిండ్లు వేసుకొని ఆ గ్రామములో సేద్యము చేయక పోయినా కూడా, వాటిమీద శిస్తులు కట్టాలని నిర్బంధిస్తున్నారు. చట్టము ప్రకారము 20 యేండ్లు శిస్తుకడితే వాటిని గ్రామ కంఠాలుగా మారుస్తారు. ఈ విధంగా కట్టకపోతే, యిండ్లపై శిస్తులు కడుతూ వుండాలి. చాలా ఏండ్ల క్రితం యిండ్లు కట్టుకొన్నా అందుకని చెప్పి, వారు 20 యేండ్లు శిస్తు కట్టుకోవాలని చెప్పి, వారిని నిర్బంధము చేయుటం సరియైనది కాదు అందుచేత దీనికి సంబంధించిన చట్టములు సవరించవలసిన అవసరము వుంది. కొన్ని గ్రామాలలో ఆ గ్రామాల దగ్గర బంజర్లు వుంటే ఆ గ్రామ కంఠాలకు కావలసిన బంజర్లను కొంత ప్రభుత్వం యిండ్ల స్థలాలకు ప్రత్యేకించారు. వాటిలో రైతులు, కూలీలు యిండ్లు కట్టుకొన్నారు. కాని ఆ గ్రామ మునసబు కరణాలు పట్టాలు యివ్వనివ్వకుండా చేస్తున్నారు. ఎందుకంటే, పట్టా యివ్వకుండా వుంటే, ప్రతి సంవత్సరమూ penalties వేస్తామని చెప్పి, వారు లంచాలు పొందడానికి వీలుగా వుంటుంది వారు అధికారము చెలాయించే యిటువంటి యిండ్ల స్థలాలు చాలా వున్నవి. ప్రతి సంవత్సరమూ జమాబంది రోజులలో పట్టాలు యివ్వమని petitions పెట్టుకుంటారే గాని వాళ్ళకు పట్టాలు యివ్వరు. శిస్తులు కట్టాలి. ఆ విధంగా ప్రతి సంవత్సరమూ మునసబు కరణాలు లంచాలు పొందటం తప్ప వేరేమీ జరుగుట లేదు. ఇది వరకు కొంత భూమి గ్రామ కంఠాలలో చేర్చివుంటే యిప్పుడు ఆ భూమి నివాసానికి వుపయోగం లేక - దానిని యిప్పుడు రైతులు సాగుచేస్తున్నారని గ్రామకంఠాలు సాగుచేస్తున్నారని గవర్నమెంటు penalty విధిస్తోంది. అందుకనే, యీ విధంగా ప్రభుత్వమునకు శిస్తు additional revenue చాలా వస్తున్నది. ఇళ్ళు కట్టుకొనడానికి అవకాశము లేకపోతున్నది. నూతనంగా యిండ్లు కట్టుకోవాలంటే, అక్కడ penalty వసూళ్ళు జరుగుతున్నాయి. ఇలాంటి కష్టాలు వుంటూవుంటే, ప్రభుత్వానికి తెలియటం లేదా? ప్రతీ జమాబందీ సమయంలోనూ యిటువంటి కష్టాలను చెప్పుకొంటే తొలగించేవారు లేరు. ఈ Revenue Department యేమి చేస్తున్నది! రెండు

విషయాలలో మాత్రమే యీ Revenue Department జాగ్రత్తగా వుంటుంది ఒకటి దానికి రావలసిన శిస్తు తగ్గించి లెఖ్ఖలు తయారుచేస్తే తప్పకుండా గ్రామ మునసబు కరణాలను శిక్షిస్తుంది. రెండవది; గవర్న మెంటు సొమ్ము అపహరిస్తే గ్రామాధికారులను శిక్షిస్తుంది. ప్రజలను ఎంత బాధపెట్టినా, గ్రామాధి కారులమీద ప్రభుత్వానికి చెప్పుకున్నా, కదలదు, దానికిపట్టదు. ఈ రెండు విషయాలు తప్ప యీ Revenue Department యింకొక యే విషయంలోనూ ఖాతరు చేయదని మనం అర్థం చేసుకోవాలి. ఎందుకంటే జమాబందీలు అన్నీకూడ ఒక ఫార్సు అయిపోయినది. వారు కష్టాలు చెప్పుకోవాలంటే ఆస్కారం లేకుండా పోతున్నది. Petitions పెట్టుకొనుటకు దగ్గరకు రానివ్వరు. అందుకని యీ house sites విషయంలో చాలా కష్టాలు వున్నాయని తెలుసుకోవాలి. ఇవన్నీ ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించి, వీటిని సరిదిద్దడానికి శ్రద్ధ వహించాలనేది చాలా అవసరమైన విషయం. శ్రీ బి కృష్ణమూర్తిరావుగారు యిది క్లిష్టమైన సమస్యగా తీసుకొని, సమగ్రంగా ఆలోచించి పరిశీలించాలంటున్నారు. అది అంత క్లిష్టమైన సమస్యగా నాకు కనబడటంలేదు. అది అంతా ఆలోచిస్తాం, చూస్తాం అంటారు అది ఆలోచించడం జరుగదు. వారి కష్టాలు అలాగే వుంటవి. ప్రభుత్వ కాలం కూడా యింతలో గడచిపోతుంది. ఇది చాలా తేలికైన సమస్య. దానిని సరిచేయుటకు గాను ప్రభుత్వం వెంటనే order పంపు తారని ఆశిస్తున్నాను.

Sri K. VARADACHRI :— ఉపాధ్యక్షా, నిండా నిరు పేదలయిన వారు నివాసనికికూడా చోటు దొరకకుండా అల్లాడు తూవుంటే పేద ప్రజల సహాయార్థముగా, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు నిండా ప్రీతితో ఈ తీర్మానం తెచ్చారు. ఈ విధంగా ఒక చోటనేకాదు, యీ మాదిరిగా వుండటం వారి ప్రాంతాలకేకాదు, అనేక పట్టణములలో కూడా యిది జరుగుతోంది. అక్కడక్కడ చోటు లేని వారంతా, యే మాను మూలలనో, యే కొండప్రదేశాలలోనో, యెత్తు ప్రదేశాలలోనో గడిశలు వేసుకొని ప్రభుత్వ వుత్తర్వులు లేకనే, అక్కడక్కడ యిండ్లనుకూడా కట్టుతున్నారు, ఇటీవల, మా చిత్తూరు పట్టణములో, చుట్టూవుండే కొండలమీద, యింకా, పల్లపు ప్రదే శాలలో, ఖాళీగావుండే ప్రదేశాలలో అంతాకూడా గుడిశెలు సుమారు 500, 600 కు పైబడి కట్టుకున్నారు. ఎక్కడైన కొంచెం చోటు, ఖాళీగా వుంటే, ప్రభుత్వ ప్రదేశాలేకాకుండా, ఖుతరుల ప్రదేశాలలో

కూడా అనుకొంటున్నారు. వాటి స్వంతదార్లు ఆక్షేపణలు చేసినా నిలపకుండానే యిండ్లు కట్టుతున్నారు. కాని అల్లరిలేదు. ఇట్లాంటి సందర్భాలలో మా జిల్లా కలెక్టరు (యిప్పుడు బదిలీ కాబడ్డారు) శ్రీ ప్రభాకరరావు నాయుడుగారు యీ దృశ్యముచూచి, ఒక వైపు వారి సహాయార్థముగా యేమిచేయవచ్చో, చట్టవిరుద్ధంగా తీర్మానాలు ప్రజలు చేయకుండా యే యే ప్రదేశాలలో యెక్కడ వున్నదీ నివాసవసతి, యెక్కడెక్కడ promiscuous గా settle అయిన వారిని ఒక భాగానికి తరలింపజేసి అక్కడ గుడిశలు వేసుకోమని, వారిని localise చేసి, వారికి ఒక scheme వేసి, ఆ ప్రకారం చేశారు. ఆ మాదిరిగా యేదైనా సౌకర్యాలువుండి, ప్రభుత్వమువారు collector కు వుత్తర్వులు యిచ్చి, యీమాదిరిగా గ్రామంలో యెక్కడ పరిస్థితులు అనుకూలంగా వుంటే అవసరంగా అంగీకరించి, దానికి సరిగా వుత్తర్వులు యివ్వాలి. కాని వారు అదనంగా every comfort చూచుకొని, ఏదో అక్రమంగా ఆక్రమించుకొని, అవన్నీ localise చేయాలని తీర్మానాలు చేస్తే, యిది అరాచకమునకు దారితీస్తుంది. ఇవి గ్రామ నత్తాలు, గ్రామ కంఠాలక్రింద కలిపివేయమంటే సబబైనదేనా? ఆ గ్రామాలలో యే విధంగా యిండ్లు కట్టుకోవలసినదో, అక్కడ వున్న పరిస్థితులనంతా పరిశీలించవలసివుంది. వాటిని అర్థముచేసుకొని యెట్లా యేర్పాట్లు చేయవలెనో అవన్నీ ఆలోచించి చేయవలసివుంది. ఒకచోట నూతనంగా యిండ్లు కట్టుకోవాలంటే, అక్కడ సాంప్రదాయ సిద్ధంగా ఆరోగ్య శాఖకు సంబంధము లేకుండా యిండ్లు కట్టివేస్తే అక్కడ insanitation, కు, అనారోగ్యానికి చోటుయిచ్చినట్లవుతుంది. (Interruption నేను యిల్లు కట్టుకోలేదు. వదలివేశాను.) కాబట్టి, వారెన్ని చెప్పినా, అభిప్రాయంనిండా బాగుంది కాని పంథా బాగులేదు. శ్రీ కోటిరెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు మనకు ఏమీ లోటులేదు. కాబట్టి ఆ విషయంలో ఈ తీర్మానం ఈ రూపంలో లేకుండా, గవర్నమెంట్ వారు దాని విషయంలో ఏదైనా సత్వరమైన చర్యతీసుకొని పేద వాళ్ళకు, ఇప్పుడు ఇళ్ళు కట్టుకొనివున్న వాళ్ళకు, ఇంకా కావలసిన వాళ్ళకు ఒక సక్రమమైన విధంగా ఏర్పాటు చేయాలని ఆ విధంగా తీర్మానం ఉంటే బాగుంటుంది. దీనికి తగినట్లుగా శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు ఈతీర్మానాన్ని ఉపసంహరించుకుంటారని నమ్ముతున్నాను.

SRI PRAGADA KOTAIAH — ఉపాధ్యక్షా! ఈ గ్రామాలలోని ఖాళీస్థలాలలో అక్కడక్కడ ఇళ్ళు కట్టుకొన్నవాళ్ళను గురించి ప్రభుత్వం చాలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అవసరం. ముఖ్యంగా ఈ ఇళ్ల నిర్మాణం చూస్తే ఏ 25 గజాలలోనో, 30 గజాలలోనో అంతకంటె కూడా తక్కువ స్థలాల్లోనో ఈ గుడిసెల నిర్మాణం జరిగిఉంటుంది. ఎక్కడైనా ఒక ఎకరం స్థలం ఉండి దానిలో ఇళ్లు కట్టుకుంటే మోతుబరీ ఆసాములు వచ్చి దాన్ని ఆక్రమించుకోవడం, దానికి ఎవిక్షన్ ఆర్డరు ఇచ్చి చాలాకాలంనుంచి గుడిసెలు వేసుకొనివున్న వాళ్ళచేత ఒక క్షణంలో evict చేయించడం జరుగుతోంది. దీనిలో అతిశయోక్తి ఏమీలేదు. మా చీరాలనుంచి ఈపూరుపాలెం వెళ్ళే దారిలో ఎరుకలవాళ్ళు ఏనాదివాళ్ళు దాదాపు 150 పాకలు వేసుకొని ఉన్నారు. దీని విషయం చీరాల మునిసిపాలిటీలో కూడా చర్చకు వచ్చి, దీనికి ఏమీ Plan లేదని వారు చెప్పారు. దానివిషయం ఇంతవరకు పరిష్కార మార్గానికి వచ్చిందా అంటే, ఇంతవరకూ రాలేదు. తరవాత మునిసిపాలిటీ వాళ్లను అడిగితే మద్రాసులో వున్న సర్వేవాళ్ల దగ్గర దానికి సంబంధించిన కాగితాలున్నాయి అని చెప్పారు. వాళ్ళ నడిగితే రెవెన్యూ డిపార్టుమెంటు చేయాలని చెప్పారు. 1953 సంవత్సరంలో ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో రెవెన్యూమంత్రిగా వున్న శ్రీ మాణిక్యవేలు నాయకర్ గారితో చెప్పాను. తరవాత అంతకుముందు రెవిన్యూ మినిష్టరుగా వున్నటువంటి శ్రీ కళా వెంకట్రావుగారు కూడా అక్కడికి వచ్చి చూచారు. వాళ్ళతో మీకు స్థలాలు ఇస్తాం అని, అక్కడ పాకలు నిర్మించుకోమని కూడా చెప్పారు. తరవాత ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శ్రీ మాణిక్యవేలు నాయకర్ గారు వచ్చినతరవాత వారు కూడా చూచారు. అక్కడ వున్న తహశీల్దారుకు వారానికి ఒక రిపోర్టు దీన్నిగురించి పంపించమని చెప్పారు. కాని ఇప్పుడు మనం 1954 ఏప్రిల్ లో వున్నప్పటికీ ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు. తరువాత నేను తహశీల్దారుగార్ని అడిగితే నేను సంతకాలు పెట్టాను కాని గుమాస్తా అవి వ్రాయడం కష్టం అని చెప్పాడు. గుమాస్తాని కూడా పోయి అడిగితే పట్టాకి 5/- రూపాయల చొప్పున ఇస్తే పని జరుగుతుందని చెప్పాడు. ఇది మామూలు తాలూకా ఆఫీసుల్లో గుమాస్తాల సంగతి. ఇక దీనికి సంబంధించిన స్కెచ్చిలువ్రాసే కరణాలు ఉన్నారు. వాళ్లదగ్గర ఏదైనా ఒక కాగితం ఉంటే ఇప్పుడు ఈ కాగితం అర్జంటుగా కావాలని చెప్పి వాళ్లను అదమాయించే శక్తి తహశీల్దారుకు లేదు. ఏమంటే ఈ భూమి

పట్టాల విషయంలోను వాటిల్లోను వాళ్లకు, వాళ్లకు కూడా అనేక విధములైన సంబంధాలు వుంటాయి దాన్నిబట్టి పట్టాలు ఇవ్వడంలో ఎంత అసమర్థంగా ఉందో తెలుసుకోవచ్చు. మన ఆంధ్రప్రభుత్వం వచ్చినప్పటినుంచి కూడా బంజరుల విషయంలో చాలా జాగ్రత్తగా పరిశీలన చేస్తున్నారు. ఇది పరిష్కారం అవుతుందని అనుకుంటున్నా. ఆంధ్ర రాష్ట్రంలో వున్న యావత్తు సమస్యలను ఎలా పరిష్కరించాలని అనుకుంటున్నామో అలాగే ఈ గుడిసెలు వేసుకొనేవాళ్ల సమస్యనుకూడా ఏదో విధంగా పరిష్కారం చేసి వాళ్లకు స్థలాలు ఇస్తే వాళ్లలో అసంతృప్తి కలగదు. అక్కడవున్న స్థానిక అధికారులకు సరైన ఉత్తరువులు జారీచేస్తే ఈ పని సులువుగా పరిష్కరించడానికి వీలవుతుంది. మీరు వాళ్ళకు సహకార సంఘాలు స్థాపించనక్కరలేదు. భవనాలు కట్టక్కర లేదు. ఉన్న పాకలను వుండనివ్వడానికి వీలుగా చేస్తే చాలు. చాలా మట్టుకు eviction లన్నీ కూడా డబ్బున్నవాళ్లు, మోతుబర్లు వచ్చినప్పుడు వస్తాయే తప్ప సాధారణపువాళ్ళు వస్తే రావడంలేదు. సాధారణంగా ఒక పట్టా రావాలంటే తహశీల్దారునుంచి సబ్ కలెక్టరుకు, అక్కడి నుంచి కలెక్టరుకు పోవాలి. దానిమీద విచారణ జేయాలి. అందుచేత ఈ board standing orders లో చాలా తికమకలు వున్నాయి. కాబట్టి ఇవేమీ లేకుండా board standing orders ను సవరించడానికి ప్రభుత్వంలో గల అవరోధాలేమిటో నాకు తెలియకుండావుంది. ప్రజలకు ఉపయోగకరంగాను సాఫీగాను పనులు జరగడం కోసం ఈ రూల్సు అన్నీ వున్నాయి. కాని ప్రజా అవసరాలను తీర్చడానికి వున్నట్లుగా కన్పించడం లేదు. ప్రతి జిల్లాలో కూడా ప్రత్యేకంగా ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక డిప్యూటీ కలెక్టరును నియమించి ఈ ప్రజలకు ఇళ్ళు వుండేట్లు చేయాలి. ఇదంతా కూడా శ్రీ గోపాలకృష్ణయ్యగారు కోరినట్లు రెండు మాసాల్లో జరిగినా జరగకపోయినా సాధ్యమైనంతవరకు ఒక సంవత్సరంలో దీన్ని జరపడానికి వీలుగా చేస్తామని ఈ సభవారికి హామీ ఇస్తే శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఈ తీర్మానం ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నాను.

Sri V. RAMA RAO:— ఉపాధ్యక్షా! ఈ ఇళ్ల స్థలాల విషయమై శ్రీ గోపాలకృష్ణయ్యగారి తీర్మానాన్ని బలపరుస్తూ ఒకటి రెండు విషయాలు ప్రజలదృష్టికి తీసుకు రావాలని అనుకొంటున్నాను. శ్రీ వరదాచారిగారు కూడా ఈ ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం

చాలా శ్రద్ధచేయాలని చెప్పారు. దాన్ని మేము ఆమోదిస్తాం. ఇంతవరకు ఏ విషయంలో శ్రద్ధ తీసుకున్నారో పరిశీలిద్దాం. పెనుగంచిప్రోలు అనే గ్రామంలో గ్రామకంఠం పోరంబోకులో హరిజనులు 15, 20 సంవత్సరాలనుండి పాకలు వేసుకొని నివసిస్తున్నారు. ఏ సంవత్సరానికా సంవత్సరం వారికి కబేళాలు యిస్తానని ఇంటి కొక ఎరువుబండి చొప్పున తీసుకొంటూ వచ్చారు. ఎన్ని సంవత్సరాలు ఎరువు యిస్తూవచ్చినా కబేళాలు మాత్రం ఇవ్వలేదు. ఏలాంటి ఆక్రమణలేని ఒక చిన్న మిల్లు యజమానికి ఈ సర్వే నెంబరులోనే ఇటీవల అర్జీపెడుతూండగానే పట్టా యిచ్చివేశారు. ఈ హరిజనుల కబేళాల విషయమే నేను కలెక్టరుకు వ్రాశాను. కలెక్టరు ఆఫీసునుండి ఈ కాగితం రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు, కర్ణానికి పంపారు. వీరు హరిజనులు వేసుకొన్న ఇండ్లన్నీ వరుసగా లైన్లుగా లేవు, టౌన్ ప్లానింగు పద్ధతికి భిన్నంగావున్నాయని రిమార్కులు వ్రాసి, హరిజనులు ఇండ్లన్నీ పీకి సరిగా లైనులుగా వేసుకొనేవరకు కబేళాలు యిచ్చేందుకు వీలులేదని కాగితం పైకి తిరగగొట్టారు. దీనిపై పైనుండి మరల టౌన్‌ప్లానింగు ప్రకారం ఇళ్ళులేకపోయినా, "A" మెమోరాండం తయారుచేసి పంపమని రెవిన్యూ ఇన్‌స్పెక్టరుగారికి వుత్తరువు యిచ్చారు. ఈ విధంగా లంచాలు యిచ్చి యిచ్చి విసిగి వేసారిన పేదల విషయంలో స్థానిక వుద్యోగస్తులు సీతకన్ను వేస్తున్నారు.

డబ్బు, పలుకుబడి వున్నవారికి ప్రభుత్వంలో ఎలా పనులు అవుతున్నాయి అనే విషయానికి ఒక చిన్న వుదాహరణ యిస్తాను. ఈ పెనుగంచిప్రోలు గ్రామంలోనే ఈ మధ్య రెండు దేవాలయాలున్నాయి. ఒకటి ఆంజనేయస్వామిది. మరొకటి నూకాలమ్మది. ఈ ప్రదేశంలో ప్రతి సంవత్సరం రైతులు వ్యవసాయాలు సాగబోయేముందు ఏరువాక జాతర జరుపుతుంటారు. కొన్ని వందలు మంది ఒకేసారి పోగవుతారు. ఇచటవున్న స్థలం తక్కువ. ఈ కొంచెం స్థలంలో గోనే మల్లయ్య అనే వ్యాపారి కొంత ఆక్రమించాడు. ఈ స్థలాన్ని అనేకమంది వుద్యోగస్తులు తనిఖీ చేశారు. ఈ ఆక్రమణ అభ్యంతరకరమని నిర్ధారణ చేశారు. రెవెన్యూబోర్డువారు eviction order pass చేశారు. దానిపై ఈ మల్లయ్య గవర్నమెంటుకు అప్పీలు చేసుకొన్నాడు. గవర్నమెంటు ఈ అప్పీలును రెవెన్యూబోర్డు వుత్తరువుపై గవర్నమెంటుకు అప్పీళ్లు లేవని త్రోసివేశారు. ఈ పనిచేసింది సమిష్టి మద్రాసు రాష్ట్రంకాదు. ఈ ఆంధ్రప్రభుత్వమే చేసింది. నెల తిరగక మునుపే ఈ వ్యాపారి మంత్రిగారిని పట్టుకున్నాడో ఏమో తెలియదు కాని, మరల ప్రభుత్వం పునః

పరిశీలన అంటూ ఈ విషయాన్ని తిరగతోడింది. మరల eviction stay యిచ్చి ఈ స్థలాన్ని ఆ వ్యాపారికి మంజూరు చేసేందుకు ఆలోచన జరుగు చున్నట్లు తెలుస్తుంది. ఈ స్థలం గ్రామ లెక్కలలో ఖాళీగా వున్న గ్రామ కంఠస్థలం అని వున్నప్పటికీ, ఎంతో కాలంగా అనుసృతంగాను, ఆచారప్రకారము దేవాలయస్థలంగా వుంటూ వచ్చింది. ప్రభుత్వ వుద్యోగుల రిపోర్టులే దానికి ఆధారం కనుక, మంత్రిగారు సామాజిక అవసరానికి వుండవలసిన స్థలాన్ని ఆ వ్యాపారికి యిచ్చే ఆలోచనను విరమించుకోవాలని కోరుతున్నాను.

ఇటీవల నందిగామలో ఒక సంఘటన జరిగింది. అది ప్రభుత్వ దృష్టికి తేవటం అవసరమనుకొంటున్నాను. తాలూకా ఆఫీసుకు హాస్పిటలుకు ఎదురుగావుండి, 5 బజారులు కలిసే కేంద్రంలో వున్న స్థలంలో కొంత భాగం కొంపెల్ల శేషాచార్యులు అనే రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుకు మంజూరుచేశారు. 115 చ. గ. లు. గ 1కి 0-8-0 చొ. మార్కెటు రేటు నిర్ణయించి మంజూరు చేశారు. ఇది చాలా అక్రమం, అన్యాయం.

ఈ కేంద్రంలో గాంధి విగ్రహం వున్నది. ఇటీవలనే శ్రీ సంజీవరెడ్డిగారు పొట్టి శ్రీరాములవారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇచ్చటనే బహిరంగసభలు వగైరా జరుగుతుంటాయి. ఈ పవిత్రమైన కేంద్రంలోని స్థలం ఏ ఒక వ్యక్తికైనా మంజూరుచేయుటం సరియైనదా అని మంత్రిగార్ని ప్రశ్నిస్తున్నాను ఆ స్థలం పొందిన వ్యక్తి పేదవాడుకాదే. ప్రభుత్వ వుద్యోగి. అందులోను గెజెటెడ్ ఆఫీసరు. ఇదివరకే ఈయనకు గట్టి పెంకుటిల్లున్నది. ప్రభుత్వంయొక్క ప్రస్తుత విధానం, చర్యలు పరిశీలిస్తే ఏమిబోధపడుతుంది ? ఏ స్థలాలు వాస్తవంగా అభ్యంతరమో ఏ వ్యక్తులు అర్హులౌతారో అలాంటివారికి ఇలాంటి స్థలాలు - వారి సిరిసంపద, పలుకుబడిని బట్టి వెంటనే మంజూరు అయిపోవడం, గ్రామం వెలుపల ఎవరికి అభ్యంతరంలేని స్థలంలో కటిక పేదవాడు పూరిపాక వేసుకొంటే అభ్యంతరకరమని పేరు పెట్టి పీకి వేయడం జరుగుతుంది.

8 నెలల్లో కబేళాలు యిచ్చివేయటం సాధ్యపడదని ప్రగడకోటయ్యగారు చెప్పారు, ఇది సరికాదు. గ్రామ కంఠాలలో వేసుకొని ఆక్షేపణలేకుండా వున్న యిండ్లన్నిటికి 8 నెలల్లో సులభంగా కబేళాలు మంజూరు చేయవచ్చు. ఇది అసాధ్యమైనది కాదు.

కబేళాలు మంజూరు అయిన తర్వాత ఈ కాగితం అర్జీదారుకు ముట్టటం కూడా చాలా కష్టంగా వుంది, కరణానికి, తాలూకా ఆఫీసు

గుమాస్తాకు 5, 10 రూపాయిలు ముడుపు చెల్లించుకోని ఎడల ఎంత కాలం గడిచినా ఈ కాగితం బయటికిరాదు. కనుక మంజూరైన కబేళాలు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరే తన సంచార కార్యక్రమాల సందర్భంలో దానికి సంబంధించిన వారిని పిలిపించి యిచ్చివేస్తే స్థానిక వుద్యోగులు పెట్టేబాధలు తొలగుతాయి.

నే సూచించిన హంశాలపై ప్రభుత్వం శ్రద్ధచేసి చర్య పుచ్చుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

Sri G. SURYANARAYANA :— ఉపాధ్యక్షా! శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

ఇప్పుడు పల్లె గ్రామాలలో యిండ్ల స్థలాలు లేక నిరుపేదలైనటువంటి ప్రజలు అనేక కష్టాలకు గురౌతున్నారు. గ్రామాలలోని పేద ప్రజలందరూ ఇండ్లు లేక చాలాకష్టపడుతున్నారు. ఈ నాడు అన్ని తాలూకాలలోని గ్రామాలలోను, పెద్దపెద్ద పట్టణాల చుట్టుప్రక్కలనున్న గ్రామాలలోను పేద ప్రజలు నివసించుటకు యిండ్లులేక చాలా యిబ్బందులు పడుతున్నారు. అసలు ఈనాడు జనాభా పెరిగిపోతూన్నది. అందువల్ల గ్రామాలలోని పేదప్రజలు ఒక్కొక్క చిన్న యింట్లో పది మంది కలిసి నివసించుచున్నారు. ఒక్కొక్క చిన్న యింట్లో యింత ఎక్కువమంది నివసించుచుండడంవల్ల వారు అనారోగ్యమునకు లోనై అనేక రోగముల పాలౌతున్నారు. వారికి రోగములు రావడంవల్ల చాల బాధపడుతున్నారు. ఆ రోగములనుంచి రక్షించబడడానికి, ఆ రోగములను వదలించుకోడానికి అవసరమైన మందులను కొనుక్కునే ఆర్థిక స్తోమతు లేక ఆ రోగములచే పీడింపబడుచున్నారు. ఈ విధంగా వారు బాధపడుతున్న సంగతి మన అందరికి తెలుసును. అవన్నీ తెలిసుండి మనం వారందరికి స్థలాలను యింతవరకు యిప్పించలేకపోయినందుకు నేను చాలా విచారిస్తున్నాను. ఇంతవరకు పేదవారికి భూముల నివ్వడానికి ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం చాలా శోచనీయమైన విషయం. ఇపుడు జనాభా పెరుగుతోంది. ఇప్పటికే పదిమంది కలిసి ఒక చిన్న యింట్లో వుంటున్నారు అంటే వారు ఎటువంటి కష్టాలు పడుతున్నారో మన కందరకు తెలుసును. ఎక్కడైన ఖాళీ స్థలములు ఉంటే వాటిని పేదప్రజలు ఆక్రమిస్తే, ఆ ప్రక్కనున్న జమీందారులు, భూస్వాములు వారిని అక్రమంగా బాధించుచున్నారు, వారిని నానా

హింసలూ పెడుతున్నారు. ఈ జమీందారులు మాత్రమే కాక ప్రభుత్వోద్యోగస్థులుకూడా వీరిని నానా బాధలు పెడుతున్నారు. ఈ ఖాళీ స్థలాలను జమీందారు లెవరైనా ఆక్రమించితే వారిని మాత్రము ప్రభుత్వోద్యోగులు ఏమీ అనడంలేదు. కాని పేదప్రజలను మాత్రం అక్కడినుంచి లేచిపొమ్మని బాధపెడుతున్నారు. మా ప్రాంతంలో బొండపల్లి, రెల్లివలస మొదలైన గ్రామాలలోని పోరంబోకులను అక్కడి పేదప్రజానీకం ఆక్రమించుకొని అందులో పూరిగుడిసెలు వేసుకొంటే అక్కడకు దగ్గరలో పొలాలు ఉన్న భూకామందులు వారిని యిండ్లు తీసివేసి, ఆ స్థలం ఖాళీచేయుమని అంటున్నారు. కాని ఈ పేదప్రజలు వారితో, మేము మీ పొలాలకు కూలిపనికొస్తాము మీ పాదాలమీద పడతాము, మమ్మల్ని యిక్కడ గుడిసెలలో ఉండనివ్వండి, మాకు నివసించడానికి యిండ్లు లేవు అని ప్రాధేయపడినా వారు వినిపించుకోకుండా వారు యిండ్లు కట్టుకునే స్థలాలను దుక్కిదున్ని వేయడం జరిగింది. అది వారి స్థలం కాదుగదా, వారు ఎందువల్ల ఈ విధంగా అక్కడ గుడిసెలు వేసుకొన్న పేదప్రజానీకాన్ని అటువంటి హింసలు పెట్టి, అక్కడినుంచి లేచిపొమ్మన్నారు? వారు ఎంత ప్రతిమాలుకున్నా వినలేదు. ఈ జమీందారులు వీరిని అచ్చట వుండవద్దని నానా హింసలు పెడుతున్నారంటే ఈ పేదప్రజలందరినీ ఇక్కడ వుండకుండా సముద్రంలో కలిసిపొమ్మనే వీరి వుద్దేశ్యం అని అనుకోవాలి.

అందుచేతనే గ్రామంలో జనాభా పెరుగుతూవుంటే అందుకు తగిన యిండ్ల స్థలాలు వుండాలని ప్రభుత్వానికి నేను గుర్తుకు తెస్తున్నాను. అందుచేత ప్రభుత్వం దీనిగురించి సక్రమమైన పద్ధతి ఆలోచించి నిరుపేదలైన ప్రజానీకానికి సరైన ఆరోగ్యంగా వుండేలాగున నివసించడానికి యిండ్ల స్థలాలిచ్చి యిండ్లు నిర్మించుకోడానికి చక్కగా ఆలోచించి గ్రామాల పునరుద్ధరణకు ప్రభుత్వము తోడ్పడాలనీ, యిండ్ల స్థలాలు యివ్వాలనీ ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

Sri S. VEMIAH — ఉపాధ్యక్షా, ఈ House ముందున్నటువంటి తీర్మానాన్ని పురస్కరించుకొని కొన్ని ముఖ్య విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి వున్నది. ఇండ్లస్థలాలు లేక ప్రతి గ్రామంలోకూడా ఏ కొద్ది గ్రామస్థులో తప్ప అందరూ యిబ్బంది పడుతున్నారు. బ్రిటిషువాళ్ళున్న రోజులలోకూడా యిండ్లకు స్థలాలు యివ్వడం వున్నది. అయితే ఆ రోజుల్లో భూస్వాములు చాల ఎకరాల

భూమిని పొందారు. దూరదృష్టితో బ్రిటిషు ప్రభుత్వంలో బంగాళాలకై 10 ఎకరాల భూములను భూస్వాములు ఆక్రమించేశారు. వారికి దూరదృష్టి లేకపోవడంవల్ల యిప్పుడు గ్రామాల్లో యిండ్లస్థలం ఒక గ్రామమునకు 1 ఎకరము యివ్వడమువల్ల ప్రజలు యిబ్బంది పడుతున్నారు. అదే పంథాలోనే మన ప్రస్తుత ప్రభుత్వంకూడా యిండ్లస్థలాలు మంజూరు చేస్తున్నది. అలా కాకుండా కొంచెం దూరదృష్టితో గ్రామాలు అభివృద్ధి కావడానికి యిండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇండ్లస్థలాలు ఆక్రమించుకొని 30, 40 సంవత్సరాల నుంచి కూడా ground rent, శిస్తులు కట్టుకొని వున్నారు. వారికి పట్టాలు యివ్వడానికి ప్రభుత్వం పూనుకోవాలి. పెనాలిటీలు వేయడానికి బదులు ground rent వసూలు చేస్తూ, పట్టాలు యిచ్చేస్తే యీ సమస్య పరిష్కారం అయిపోతుంది. ఏ ధనం అవసరంలేని యీపని చేయడానికి ప్రభుత్వంకు ఏమి అభ్యంతరం అని అడుగుతున్నాను 30 సంవత్సరాల క్రిందట నెల్లూరులో అనేక గ్రామాల్లో శిస్తులు కట్టినా పట్టాలు లేని భూముల విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తూ, వాటికి వెంటనే పట్టాలు యివ్వాలని కోరుతున్నాను. భూమి సంపాదన Land Acquisition చట్టం క్రింద భూములను స్వాధీనం చేసుకొని పట్టాలు యివ్వవలసినదని కోరుచున్నాను. Land Aquisition పాత procedure అమలులో వున్న యిబ్బందుల గురించి ఒక case చెబుతున్నాను. నెల్లూరు town లో ముత్యాల పాలెం అనే హరిజనచేరీ వున్నది. అక్కడివారు 1941 సంవత్సరం నుంచి దరఖాస్తులు పెట్టుకున్నారు. ఇవాళదాకా ఫలితం లేకపోవడానికి కారణం ముఖ్యంగా Land Acquisition పద్ధతిలోని లోపం అని చెప్పాలి. ఈ procedure ప్రతి బంధకం వలననే పనులు త్వరగా జరగడంలేదని మంత్రిగారుకూడా శెలవిచ్చారు. అందుచేత ఈ procedure తగ్గించినట్లయితే land సులభంగా స్వీకరించడానికి వీలవుతుంది. Land Acquisition procedure మారకపోతే యీ చిక్కులన్నీ అలాగే వుండిపోతాయి. Land Acquisiton చట్టం క్రింద Section 4 (1) Notification ప్రకటిస్తారు. Section 4 (1) Notification కు 5, 6 సంవత్సరాలు పడుతుంది. ప్రకటన గెజిటులో వేస్తారు. అది చూచి భూమివస్తుందని ఆశపడతాం. తరువాత 14 ఏండ్లు తదనంతరం ఆ నోటిఫికేషను withdraw చేశామని మరొక ప్రకటన గెజెట్‌లో చేస్తారు. ఎందుచేతనయ్యా అంటే అప్పటిధర 2 వేలు రూపాయలు

ఇప్పుడు 15 వేల రూపాయలు అయినది. ఆ పాతధర ఎట్లా పెరిగింది అంటారు. ఈ విధంగా ఆలస్యం జరగడానికి కారణం యీ Land acquisition Act లోని లోపం. తరువాత conditional rents విషయంలో ఫలానా విధంగా అమ్మినా, అన్యాక్రాంతము అడుమానము చేసిన, భూమిచెల్లనట్లు షరతులపైన భూములను యిచ్చి తరువాత కూడా వాటిని భూస్వాములకు వ్యాపారస్తులకు వచ్చేఅవకాశాన్ని ప్రభుత్వం కలిపిస్తున్నది. అవి అరికట్టాలి. అందుచేత ground rents వసూలు చేసిన తరువాత పట్టాలు యివ్వాలి. Encroachments అని వ్రాయకూడదు. చాల గ్రామాల్లో నివశించడానికి చాల యిరుకుగా వున్న గుడిశలలో బీద ప్రజలు కాలంగడుపుతున్నారు. నెల్లూరు జిల్లాలో గూడూరును నేను, జిల్లాకలెక్టరుగారు, ఆయన సతీమణి, దర్శించాము. అక్కడ చిన్నగుడిశలను చూపించాను. వీటిలోకి ఎట్లాదూరడం మేము అని వారు సంకోచించారు. పామువలె ఆ గుడిశలలోనికి ప్రాకిపోవాలి. ఆ గుడిశలలో సూర్యచంద్రాదులు ఎప్పుడూ తాండవమాడు తుంటారు. చాలమందికి ఆ గుడిశలుకూడా లేక చెట్ల క్రిందికి చేరుకుని బ్రతకవలెనని చూస్తారు. అరుగులు, పంచలుకద్దపోయి, తలదాచుకొనవలెనంటే అక్కడనుండి కలిగినవారు తరిమివేస్తే మరొకచెట్టుక్రిందకి పోతూ దిక్కులేని పక్షులవలె దీనావస్థలో వున్నారు. ఇటువంటివారికి యిండ్ల స్థలాలు యిచ్చి నివాససౌకర్యం కల్పించకపోతే యిది ప్రజాప్రభుత్వం అనిపించుకోదు.

కొన్నిచోట్ల ఇండ్లుకావాలని చెప్పుకునే హక్కుకూడా లేకుండా పోతున్నది ఒక గ్రామంలో హరిజనులు యిండ్లుకావాలని అర్జీలు పెట్టుకుంటే నేను కలెక్టరు గారితో మాట్లాడాను. కాని తీరా విచారణ సమయంలో భూకామందు, 'ఏమిరా మీకు యిండ్లస్థలం కావాలా! అని బెదిరించి అడిగితే, "మాకు స్థలాలెందుకుబాబూ, ఏదో వాళ్ళంతా పెట్టమన్నారని పెట్టాం" అన్నారు. "ఏమయ్యావాళ్ళు అక్కరలేదన్నారే మీరు ఎందుకు అడిగారని" కలెక్టరు తిరిగి నన్నడిగారు. ఇంకొక గ్రామంలో చదువుకున్న ఒక హరిజనుడు యిండ్లస్థలంకోసం అర్జీపెడితే అక్కడి భూకామందులు అతనిని murder చేశారు. ఇది ఎంత ఘోరమైన విషయమో ఆలోచించండి, అందుచేత యీ యిండ్లస్థలాలు పంచి యిచ్చే విషయంలో ప్రభుత్వం తొందరగా Land Acquistion Act లోని procedure ను మార్చడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. భూములు యిచ్చేటప్పుడు special procedure adopt చేశా

మన్నారు. ఈ procedure లో tentative గా ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. అదే విధంగా special procedure ను adopt చేసి గ్రామ కంఠాల విషయంలో కూడా tentative orders ఇచ్చినట్లయితే చాలా కేసులలో బాధలు కష్టాలు తొలగించుటకు వీలవుతుంది. ప్రభుత్వంవారు ఇది దృష్టిలో పెట్టుకుని ముందుకుపోతే చాలా మేలు కలుగుతుందని నా మనవి. నాకు ఈ అవకాశం ఇచ్చిన డెప్యూటీస్పీకరుగారికి నా వందనము లర్పిస్తు ముగిస్తున్నాను.

Sri L. LAKSHMANA DAS.—ఉపాధ్యక్షా! ఈ నాడు పావిలాల గోపాలకృష్ణయ్యగారి తీర్మానంలో రెండు భాగాలున్నవి. ఒకటి ఇళ్ళు కట్టుకొనుటకు land rent నుంచి exempt చేయమనీ రెండవది ఇళ్ళస్థలాలకు పెట్టిన దరఖాస్తులు మూడుమాసాల లోపుగా నిర్ణయం చేయమన్నారు. మొదటి భాగం అందరకూ అంగీకారమైనదే. రెండవ భాగంలో కూడా మూడు మాసాలనే time విషయములో వీలైనంత వేగంగా చేయడమనే వారి అభిప్రాయ మనుకుంటాను. ఆ విషయం ప్రభుత్వానికే విడిచిపెట్టడం మంచిదని భావిస్తున్నాను. ఈ తీర్మానం ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చేందుకు కాని, ప్రభుత్వాన్ని విమర్శించే సమస్య కాదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఇళ్ళ sites కు సంబంధించి నంతవరకు గ్రామాల్లో వ్యవహారాలు చూచుకుంటే గ్రామాలకు తగినంత పోరంబోకులు లేవు. ఈ గ్రామ కంఠాలు పూర్వం ఎప్పుడో అప్పుడున్న జనాభానుబట్టి నిర్ణయించినవి. ఇప్పుడు గ్రామాలలో జనాభా పెరుగుటవల్ల ఇళ్ళు కట్టుకొనుటకు తగిన స్థలాలు లేక జనం ఇబ్బంది పాలవుతున్న విషయం మన మందరమున్నూ గమనించవలసి యుంటుంది. ఇదివరకు జమీందారీ విధానం ఈనాందారీ విధానం అడ్డు వస్తోందని అనుకునే వాళ్ళం కాని ఇప్పుడు ఆ విధానాలు రద్దుచేసి land reforms విషయం ప్రభుత్వం ఆలోచిస్తోంది కనుక ఇళ్లు కట్టుకొనుటకు స్థలాలే కాకుండా ఇతర విషయాలలో కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే గ్రామాలలో పశువులకు నిలుచోడానికి కూడా స్థలంలేదు. బడులు కట్టుకొనుటకు పిల్లలకు ఆడుకొనుటకు స్థలాలు లేని సంగతి ప్రభుత్వానికి తెలుసును. అటువంటి పరిస్థితులలో గ్రామాలకు చుట్టుప్రక్కల వ్యవసాయం చేయకూడదని పెట్టి ఆ స్థలం గ్రామకంఠం క్రింద declare

చేయమని వినయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా చేయకపోతే గ్రామాభివృద్ధికి గాని గ్రామాలు ఆరోగ్యవంతంగా ఉండుటకు గాని, గ్రామాలలో పశుసంపద అభివృద్ధికి గాని ఆటంకం ఏర్పడుతుంది. భారతదేశానికి వ్యవసాయమే ప్రధానంగా ఆధారం. వ్యవసాయానికి ముఖ్యాధారం పశువులు. వర్షాకాలంలో పశువులు పడుతూయున్న బాధలు సామాన్యమైనవి కావు. నిలుచోనుటకు స్థలం లేకుండా ఉన్నది. ఆలపాటలకు స్థలం లేదు. అందువల్ల చుట్టూయున్న స్థలం గ్రామకంఠంగా declare చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. దేశంలో ముఖ్యంగా గ్రామాలలో హీనమైన పరిస్థితులు ఏర్పడినవి. ఇంటిమీద ఇల్లు ఒక్కొక్క ఇంటిలో నాలుగేసి కుటుంబాలు కాపురము ఉంటూ ఉండడం వల్ల అనారోగ్యమే కాకుండా అగ్ని ప్రమాదాలకు లోనవుతున్నారు. క్రిందటి నెలలో మాజిల్లాలో ఎన్నో అగ్ని ప్రమాదాలు సంభవించాయి. శ్రీకాకుళం దగ్గర కొన్ని గ్రామాలు అగ్నికి ఆహుతి ఐనవి. ముఖ్యంగా పోలవరం అనే గ్రామంలో పసిపిల్లలను కూడా బైటకు తీసుకు వచ్చుటకు వీలులేక అగ్నికి ఆహుతి ఐపోయినారు. దానికి కారణం గ్రామాలు అభివృద్ధి పొందడానికి ప్రక్కను స్థలం లేకుండా పోవడంవల్ల కొద్ది స్థలంలోనే ఇళ్లు కట్టుటవల్ల, ఇళ్ళ మధ్య మార్గం లేకపోవడంవల్ల ప్రమాదం వచ్చినప్పుడు మనుష్యులను గాని పశువులను గాని కాపాడుకో లేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ తీర్మానం విషయంలో ప్రత్యేకంగా ఎవరూ వ్యతిరేకించ వలసిన అగత్యంలేదు అందరకూ అంగీకారమైనప్పటికీ దాని సాధక బాధకాలను ప్రభుత్వమే గమనించవలసి యుంటుంది. గ్రామం చుట్టూ వ్యవసాయం చేసే పొలాలుండుటవల్ల వర్షాకాలంలో గ్రామంనుండి బైటకు పోవుటకు ఇబ్బంది ఏర్పడుతోంది. గ్రామస్థులకు అనారోగ్య కారణం అవుతోంది. ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ వహించి గ్రామానికి కావలసిన స్థలం గ్రామకంఠంగా ప్రత్యేకించ వలసినదని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri P. RAMA RAO:— ఉపాధ్యక్షా! గోపాలకృష్ణయ్య గారి తీర్మానం చాలా అవసరమైనదనీ, దాని విషయమై ప్రభుత్వము వెంటనే ప్రత్యేక చర్య తీసుకోనవలసి యుంటుందనీ మనవిచేస్తున్నాను. జమీందారీ గ్రామాలు చూస్తే, ఎప్పుడో సర్వే చేసినప్పుడు గ్రామకంఠం నిర్ణయించబడింది. కాని ఈ రోజు గ్రామాలలో జనాభా పెరిగి, పశుసంపద కూడా పెరిగినది. అందుచేత గ్రామాలు కిక్కిరిసి పోయినవి.

యిండ్ల స్థలాల ఖరీదులు పెరిగినవి కొందరు గ్రామకంఠంలో స్థలము దొరకక, కొందరు పేదలు హెచ్చు రేటు పెట్టలేక, గ్రామం చుట్టూ వున్న సేరీ భూములలో యిండ్లు వేసుకొన్నారు. వారివద్ద భూమిశిస్తు వసూలు చేస్తున్నారు. దానిమూలంగా అనేక ఇబ్బందులు కల్గుతున్నాయి. ఈ మధ్య తిరువూరులో జరిగిన ఒక విషయం చెబుతాను. కొంత భాగం గ్రామకంఠంలో లేదు. గ్రామంలో touring cinema పెట్టుటకు permission కొరకై petition పెడితే అది సేరీభూమి, గ్రామ కంఠంకాదు, ఇచ్చుటకు వీలు లేదన్నారు. నిజానికి చూస్తే ఆ స్థలం గ్రామం మధ్యస్తంగా వుంది. జమీందారీ లుండగా ప్రజలు అనేక యిబ్బందులకు లోనైనారు. జమీందారులు సేరీలలో యిళ్ళు కట్ట కూడదని ప్రజలను అనేక యిబ్బందులు పెట్టినారు. ఈ ఎస్టేట్లు రద్దు అయినవి. యిప్పుడు ఈ గ్రామాలు సర్వే చేయడము జరుగుతోంది. సర్వే జరిగేటప్పుడు యిళ్లు కట్టుకున్న ప్రదేశాన్ని గ్రామకంఠంలో చేర్చడం అవసరమని భావిస్తున్నాను. ఆయా గ్రామాల అభివృద్ధినిబట్టి ఎంత భూమిని గ్రామకంఠంలో చేర్చుటకు అవసరం వుంటుందో ప్రభుత్వం ఆలోచించి ఆ స్థలం గ్రామకంఠంలో చేర్చవలసియుంటుంది. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం యిళ్ళస్థలా లిచ్చింది. సేరీ భూములుకూడా హరి జనులకు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇళ్ళు కట్టుకునేందుకు స్థలా లిచ్చినా భూములు గ్రామకంఠంలో చేర్చకపోవుటచేత శిస్తు వసూలు చేయడం జరుగుతోంది. అందుచేత అక్రమంగా హరిజనులుకూడా శిస్తు కట్టవలసి వస్తోంది. ఈ పద్ధతి మార్చి ఆ స్థలాలు గ్రామకంఠంలో చేర్చ వలసిందని కోరుతున్నాను. ఇందాక గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు, అక్కడక్కడ ఇళ్ళు కట్టడం కాకుండా, మా తాలూకాలో అనేకమంది లంబాడీలు తండాలు తండాలుగా 20, 30 మందిచేరి గ్రామముతో సంబంధంలేకుండా గ్రామానికి కొన్ని ఫర్లాంగులు లేక మైలుదూరంలో ఇళ్ళు కట్టుకుని నివసిస్తున్నారు. వాటిని గ్రామ శివార్లుగాచేర్చి గ్రామాలకున్న సదుపాయాలు కల్గించవలసి యుంటుంది. సర్వే లేనివాటిని సర్వే చేయించి గ్రామకంఠంలో చేర్చవలసిన అవసరం వుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

బందరు పట్టణములోనే చిలకలపూడి forest అని వున్నది. అందులో ఒక చెట్టుకూడా కనపడదు. కాని, అక్కడి ప్రజలు ఇండ్లు కట్టుకొనుటకు ఆటంకాలు పెట్టడం జరుగుతుంది. ఆ భూమిలో సగ భాగము House Building Co-operative Society కి, ప్రభుత్వ

ఉద్యోగులకు assign చేయడం జరిగింది. ఇండ్లు కట్టుకొన్న పేద వాండ్లను వెళ్ళగొట్టడం జరుగుతుంది. విపరీత పెనాల్టి వేయడంకూడ జరిగింది. ఇండ్లస్థలం వకటి రెండుసెంట్లు వుంటుంది. దానికి మూడు రూపాయలు పెనాల్టి వేయడం జరిగింది. ఇండ్లస్థలములను బీదవాండ్లకు ఇచ్చు విషయంలో ఈ విధమైన విచక్షణ యెందుకు చూపుతున్నారో అర్థం కావటంలేదు. వెంటనే దానిని forest area నుండి తొలగించి బీదవాండ్లకు assign చేయవలెనని కోరుతూ వున్నాను బందరులోనే అనేక పర్రలు వున్నవి. వాటిని ఉద్యోగస్తులకు ఇస్తున్నారు. బీదవాండ్లు ఎవరైనా ఇండ్లు కట్టుకుంటే వారిని evict చేయుటకు పూనుకొంటారు. ఆ పర్రలవలన ప్రభుత్వానికి ఏ విధమైన ఆదాయం రాదు. ఎవరికి ఆటంకముండదు. కావున అట్టి స్థలములను పేదవాండ్లకు assign చేయవలెనని కోరుతూ, శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్యగారి తీర్మానమును బలపరుస్తూ వున్నాను.

దానిని నెరవేర్చగలందులకు తగిన ప్లానులు తయారుచేయవలెనని కోరుతున్నాను. ఇపుడు పెరిగిపోతూవున్న జనాభాను అనుసరించి, ఇంకను ముందు పెరుగుటకు అవకాశము వుంది కనుక, ప్రతి గ్రామానికి తగినటువంటి స్థలమును గ్రామముచుట్టు, గ్రామమును ఆనుకొనివున్న స్థలమును, గ్రామకంఠములో చేర్చవలసి వుంది. ఆ విధముగ ప్రతి గ్రామములో మనదేశములో జనాభా పెరిగి వుండుటచేత, దాని యొక్క ప్రాముఖ్యం ఎక్కువ అయింది. వీలుఅయినంత స్థలమును acquire చేయవలెను దానిని స్థానికసంస్థలకు వదలిపెట్టవలెను. పంచాయితీ బోర్డులకు మునిసిపాలిటీలకు వదలిపెట్టవలెను. అయితే ఇప్పుడు వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు ప్రతిపాదించిన తీర్మానంలో ఇదివరకే కట్టిన ఇండ్లకు పర్మిషన్ ఇప్పించవలెనని కోరివున్నారు. దానిలో కొన్ని చిక్కులు వున్నాయి. వారు కట్టుకొన్న స్థలము సర్కారుకు చెందినదైతే ఫరవాలేదు. అవి ఇతరులస్థలమైతే దానిని legalise చేయుటకు వీలు వుండదు. ఆలా చేస్తే తరువాత సివిల్ కోర్టుకుపోయి దావా చేయవలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. అందువల్ల ఆ భూములకు compensation ఇచ్చి steps తీసుకొనవలెను. గ్రామకంఠములను పెంచడం విషయంలో తగిన స్థలములను ఏర్పాటు చేయవలసిన అవసరం చాలా వుంది. ఇదివరకు వున్నవాటిని ఆక్రమణచేసివున్నారు. అటువంటి ప్రమాదములకు లోనుకాకుండా ప్రజలు విశాలమైన స్థలములను acquire చేయడం చాల అవసరం. స్థానిక సంస్థలకు ఒప్పగించి, సమగ్రంగా

ప్రణాళిక తయారుచేసి house building, town planning రూల్సును అనుసరించి సౌకర్యములు కల్పించడం ఎంతేని అవసరం. ఇప్పుడు పర్మిషన్ ఇస్తే రేపు శానిటేషన్ మెయింటెయినుకు అవకాశం వుండదు. వాటిని ఆలోచించి కట్టుకొంటారు. House building రూల్సుకు విరుద్ధంగా లేకుండా ఉండే ఇండ్లకు పర్మిషన్ ఇవ్వవచ్చును. లేకపోతే Fire accidents కు గురి అవుతాయి. స్థానికసంస్థలకు direction ఇచ్చి ఏర్పాటు చేయించగలందులకు స్థానికసంస్థలు ధన సహాయము కలెదని కోరుతూ విరమిస్తూ వున్నాను

Sri P. VENKATASUBBAYYA :—అధ్యక్షా, ఇప్పుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఇచ్చినతీర్మానం రెండు భాగాలుగా వున్నదని శ్రీ లక్ష్మణదాస్ గారు చెప్పారు. గ్రామకంఠాలలో వుండే స్థలాల్లో యిండ్లు కట్టుకోటానికి పట్టాలు యివ్వటం, రెండవది, ఇండ్లు కట్టుకున్న స్థలమునకు పన్ను మినహాయింపు చేయటం – జరగాలని చెప్పారు. పట్టాభూములు గలవ్యక్తి ఆ స్థలాల్లో యిండ్లు వేసుకొన్న వారివద్దనుండి పన్నులు వసూలుచేస్తున్నారు. అది జరగకుండా చేయాలి. ఈ ఇండ్ల విషయంలో హరిజనులు చాలా కష్టాలు పడుతున్నారు. మా జిల్లాలో అనేక గ్రామాలలో హరిజనులు చాలా బాధపడుచున్నారు. అక్కడ వున్న భూఖామందులు హరిజనులకు యిండ్లు కట్టుకోటానికి స్థలాలు యిచ్చాము, స్థలాలు యిచ్చామని చెప్పి వారిచేత వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. వీళ్లు, వారి కుటుంబము వారందరికీ, బానిసలుగా చాకిరి చేయవలసినదే. "మీరు, మా స్థలంలో యిండ్లు వేసుకొని వుంటున్నారు. మీరు, మాకు బానిసలుగా వుంటేనే తప్ప, లేకపోతే, మీయిండ్లు యిక్కడినుండి పీకిపారేస్తాము" అని, ఆ భూఖామందులు, బెదరిస్తున్నారు. అందువల్ల కూలీలు వారివద్దకు విధిగాపోయి, పనిచేయవలసి వస్తున్నది. ఇటువంటి విషయంలో, యీ తీర్మానమును ఏకగ్రీవంగా ఆమోదించి, ప్రభుత్వం, అమలు పర్చడానికి ప్రయత్నిస్తే ఈ కూలిజనం యొక్క యిక్కట్లు తీరిపోతాయి. భూఖామందుల బెదరింపులు లేకుండాపోతాయి. కడప తాలూకాలో దండుమూలవాడ అనే గ్రామం వుంది. అక్కడ ఒక సాహెబ్, హరిజనులకు వుండడానికి యిండ్ల స్థలం యిచ్చాడు. తన స్థలములో వుంటున్నవాడు, తనకు అనుగుణంగా పనిపాటలు చేయటం లేదనే కారణంచేత వారిని యీ సాహెబ్ ఆ స్థలము లోనుంచి, లేచిపొమ్మన్నీ......, లేకపోతే, ఆ ఇల్లు పీకి పారేస్తానని

చెప్పాడు. నేను పిలిపించి యీ విషయం అడిగాను. ఆ స్థలం మా పట్టా భూమిలోనిది, మా యాజమాన్యంలోవుంది అని అన్నాడు. కాబట్టి గ్రామాలలో, బీదజనం ఇండ్లు కట్టుకున్న స్థలాలన్నీ, గ్రామకంఠములోకి చేర్చి ఈ యిబ్బందులను తొలగించవలసినదిగా కోరుతున్నాను. దీనివల్ల పేదవారికి, భూఖామందులకు, ఇండ్ల స్థలాల విషయంలో తగాదాలు లేకుండా పోలేదు. కాబట్టి, యీ తీర్మానమును నేను బలపరస్తున్నాను.

Sri G. NAGESWARA RAO — ఉపాధ్యక్షా ? ఇప్పుడు శ్రీవావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తు మాట్లాడుచున్నాను. తీర్మానం మొదట భాగం చెప్పినట్లు అనేక గ్రామాలలో ఈ రోజున యిండ్ల స్థలాలకు పట్టాలు లేకుండా పేద ప్రజలు అనేక బాధలు పడుతున్నారనేది, యదార్థ విషయము. ఉదాహరణకు తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా దేవరపల్లి గ్రామం జమీందారీ ఎస్టేటుగ్రామము. అక్కడ కొంతమంది వ్యవసాయ కూలీలు, హరిజనులు, 2, 3 తరాలనుండి యిండ్లు కట్టుకొని నివాసం చేస్తూన్నారు. జమీందారు కాలములో పన్నులు లేకుండా నివసించారు. కాంగ్రెసు ప్రభుత్వము ఆ ఎస్టేటు తీసుకుని అధికమైన పన్నులు వేసి చాలా బాధలు పెడుతున్నారు. యింతవరకు పట్టాలు యివ్వలేదు. వీరు మొక్కలు నాటుకుని పెద్దవృక్షాలుగా పెంచిన వాటిని పాటకు పెట్టి వీరికి దక్కకుండా చేస్తూన్నారు. ప్రభుత్వం వారికి, ఎన్నో సారులు పిటీషనులు పంపుకున్నారు. ఇంతవరకు ఏ సంజాయిషీ రాలేదు. నేను స్వయంగా రెవిన్యూమంత్రిగారిని కలుసుకొని - యీ సంగతి చెప్పి పిటీషన్లు సమర్పించాను. కాని ఆ ప్రజల యిండ్ల విషయంలో ప్రభుత్వం యింతవరకు ఏ మాత్రం శ్రద్ధచూపలేదు. కొన్ని కొన్ని గ్రామాలలోని పోరం బోకులలో హరిజనులు యిండ్లు వేసుకొని కాపురం వుంటున్నారు. దీనికి ప్రక్కనే స్వంతభూములు గల భూస్వాములు ఆ స్థలాలనుగూడ లాక్కొని కలిపివేసుకుంటున్నారు. కూలీలు మసలాడానికి కూడా చోటులేకుండా చేస్తూ అనేక బాధలు పెడుతున్నారు. ఈ సంగతి ఆ ప్రాంతపు తాహశిల్దారకు తెలియచేస్తూ పిటీషన్ పెట్టుకున్నా ప్రభుత్వం యింత వరకు కళ్లుమూసుకొని కూర్చుంది. కొన్నిచోట్ల, రైతుల పొలాల్లోనూ, భూస్వాముల పొలాల్లోను యీ కూలీలు, హరిజనులు, కాపురముంటున్నారు. ముఖ్యంగా, ఆ భూస్వాముల పొలాల్లోవున్న కూలిజనం తక్కువ కూలీ రేటుకు పనిచేయవలసి

వస్తున్నది. వాళ్ళకు స్వంత స్థలాలు లేకపోవటంవల్ల చాలా అవస్థలకు గురికావలసి వస్తున్నది. అర్థైడు గింజలకో 0-8-0 కో, 0-6-0 లకో, కూలి పనిచేయవలసి వస్తున్నది. ఈ తక్కువ కూలేకాదు. దౌర్జన్యాలకు అగౌరవానికి నిత్యము గురవుతూ హీనాతి హీనమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఇండ్లస్థలాలు యిప్పించమని ఆ గ్రామాలనుండి ప్రభుత్వమునకు పిటీషనులు వెళ్ళుతున్నవి. ఈ విధంగా సుమారు 15 సంవత్సరాలనుండి పిటీషన్ పెట్టుకుంటున్న గ్రామాలు, మా తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నోవున్నాయి. ఇవి ఎంక్వైయిరీకి వస్తే - హెల్తు యిన్స్పెక్టరు దరఖాస్తుదార్ల వద్దకు పోకుండా సరాసరి, ఆ గ్రామంలో, దరఖాస్తు పెట్టిన భూమి ఎవరికి చెందిందో ఆ భూస్వామి యింటికి, యీ health Inspector వెళ్తారు వారూ, వీరూ, కలసి ఏమిమాట్లాడుకుంటారో, ఎవరికు తెలియదు. ఆ తరువాత యీ స్థలము అనారోగ్యమైన ప్రదేశంగా వుందని ఇది ఇండ్లస్థలాలక్రింద యివ్వటానికి పనికిరాదని వ్రాసేస్తారు. అందువల్ల ఆ స్థలాలు ఆ కూలీలకు, ఆ హరిజనులకు రాకుండా పోతున్నవి. ఉదహరణకు యలమంచిలి తాలూకా, సత్యవరం గ్రామంలోని హరిజనుల ఇండ్ల స్థలాల విషయంలో Health Inspector గారు వచ్చి ఆ స్థలాలు అనారోగ్యమైనవని, పనికి రావని వ్రాసారు. 1954 ఫిబ్రవరిలో నేను సత్యవరము వెళ్లి స్వయంగా యీ స్థలాలను చూచాను అవి చాలమంచి స్థలాలు. దీనిని గురించి enquiry కి పెట్టమని మంత్రి శ్రీ సంజీవయ్యగారికి చెప్పి ఒక పిటీషనుకూడాయిచ్చాను. హరిజన్ వెల్ ఫేర్ డిపార్టుమెంట్ ఆఫీసరును స్వయంగా పంపిస్తానని చెప్పి మంత్రిగారు అన్నారు. ఇప్పటి వరకు దర్యాప్తు జరుగలేదు. అంతర్వేది పాలెము వ్యవసాయకూలీలు యిండ్ల స్థలాలకు పిటీషను పెట్టుకుంటే మొదటిసారి లేబరు ఇన్స్పెక్టరు వచ్చి ఈ స్థలాలు కొనటానికి ప్రభుత్వం, యింత ఖరీదు భరించలేదు. ఇంకొక ప్రదేశం, ఏదేనా మరొకటి యిస్తామని చెప్పి అనారోగ్య ప్రదేశమయిన ఒక చెరువుకు పిటీషను పెట్టుకోండని చెప్పారు. ఈ విధంగా, వ్యవసాయ కూలీలు చాలా యిబ్బందులకు గురియగుచున్నారు. గ్రామాల్లో భూస్వాముల దౌర్జన్యమునకు వ్యవసాయ కూలీలు, హరిజనులు ఎక్కువగా గురౌవుతూన్నారు. చింతలపల్లి అనే గ్రామంలో అల్లూరి సూర్యనారాయణరాజుగారు మొదలైన, భూస్వాముల స్థలాలలో చాలా మంది ఇండ్లు వేసుకొని చాలాకాలంగా జీవించుతున్నారు. ప్రభుత్వము యిండ్లస్థలాలు యివ్వకపోవడమువల్ల

భూస్వాముల స్థలాల్లోనే వుంటూ 0-6-0 అ. 0-8-0 కు పనిచేసి పొట్టపోసుకోవలసి వస్తూంది. దీనితోనే సరిపోలేదు. నిత్యము వెట్టిచాకిరి చేస్తూ అగౌరవానికి దౌర్జన్యాలకు గురౌతున్నారు. మా తూర్పుగోదావరి జిల్లాలో యిటువంటి గ్రామాలు ఎన్నో వున్నాయి. ఇప్పుడు చింతలపల్లి భూస్వాములు వ్యవసాయకూలీలను యిండ్లలోనుండి తరిమివేస్తూన్నారు. ఇండ్లు త్రవ్వి పొలాల్లో పోసుకుంటున్నారు. అనేకసార్లు యిండ్ల స్థలాలకు పిటీషన్లు పెట్టుకున్నా ప్రభుత్వము వినడములేదు. పోనీ యిండ్లలోనుంచి లేపకుండా ఆపండి, దౌర్జన్యాలను ఆపండని విజ్ఞప్తులుపంపుతున్నా వాటిని ప్రభుత్వము ఆలోచించడములేదు. రాజోలుతాలూకాలో పెదపట్నము అగ్రహారమనే గ్రామములో బోళ్ళ సుబ్బారాయుడు అనే 600 యకరాల భూస్వామికి రోడ్డుప్రక్కలోవున్న 3½ ఎకరాల భూమిని మార్కెట్టు ఖరీదుకు ప్రభుత్వము యిచ్చింది. ఈ భూమిని మాకు యిండ్లస్థలాలకు యివ్వండని ఆ గ్రామ హరిజనులు F L. C సొసైటీద్వారా 7 సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుని ఆ మార్కెట్టు ఖరీదుకు మాకేయివ్వండని అడిగారు. నేనుకూడా రెవెన్యూమంత్రిగారిని అమలాపురం R D O గారిని కలుసుకుని మార్కెట్టు ఖరీదుకు ఆభూమిని హరిజనులకేయివ్వాలని చెప్పి మెమోరాండములు సమర్పించాను. కాని అవన్ని బుట్టదాఖలు అయాయి. నేను యీ ప్రయత్నము చేస్తూన్నానని తెలిసిన వెంటనే రాజోలు తాహసిల్దారు వెంకయ్యనాయుడుగారు ఒక అర్ధరాత్రివేళ బోళ్ళ సుబ్బారాయుడుగారికి కబురుచేసి పట్టాయిచ్చారు. ఈ సమస్యను బట్టి మనము ఆలోచిస్తే ప్రభుత్వము హరిజనులకు సహాయము చేస్తూందో భూస్వాములకు సహాయము చేస్తూందో తేటతెల్లమవుతూంది. యీ రోజు యిండ్లస్థలాల సమస్య ఒక ప్రధాన సమస్యగావుంది. అనేక గ్రామాలనుండి కూలీలు ప్రభుత్వానికి పిటీషన్లు పంపుతూన్నారు. ఎంతకాలమైనప్పటికి యిండ్ల స్థలాలు మాత్రము ప్రభుత్వము యివ్వడము లేదు.

ప్రస్తుతము సుమారు పదిలక్షల రూపాయలు యిండ్లస్థలాలకు ఖర్చుపెడతామని చెపుతూంది ప్రభుత్వము. ఈ మొత్తాన్ని ఆ యా జిల్లాలకు కేటాయించినప్పుడు. ఆ యా జిల్లాకలెక్టరులు ఆ మొత్తాల నన్నింటిని యిండ్ల స్థలాలు కొని యివ్వడానికి ఖర్చుపెట్టాలే గాని యింతకు ముందువలె కొంతమాత్రమే ఖర్చుపెట్టి మిగిలినదంతా ప్రభుత్వానికి జమకట్టకుండా శ్రద్ధతీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ పోరంబోకుల్లలో యిండ్లు తీసుకుని వున్నవారికి పట్టాలు వెంటనే గ్రాంటు

చేయాలని యింట్ల స్థలాలకొరకు వచ్చిన పిటీషన్లను వెంటనే ఎంక్వైరి చేసి, స్థలాలు అక్వైర్ చేసి యివ్వాలని కోరుతున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :- నేను closure motion ను move చేస్తున్నాను.

DEPUTY SPEAKER — The Hon. Minister will now reply.

Sri C. V. K. RAO — ఒక సభ్యుడు Closure Motion move చేసినతరువాత దానిపైన మీ అభిప్రాయము తెలియజేయ వలసిందని కోరుతున్నాను.

DEPUTY SPEAKER :—మంత్రిగారు సమాధానం చెప్ప నివ్వండి.

Sri C. V. K. RAO — ఈ విధానం సక్రమంగా ఉంటుందా ?

DEPUTY SPEAKER :— Time లేదు. Minister గారు ఒక అరగంటసేపు మాట్లాడతామని చెప్పారు. అందుకని మాట్లాడమంటు న్నాను.

Sri R. SIDDANNA GOWD — ఈ విషయములో మాట్లాడదలచిన వారికి ఒక 5 నిమిషాలైనా మాట్లాడుటకు అవకాశ మివ్వవలెనని కోరుతున్నాను.

DEPUTY SPEAKER :—I now ask the Hon. Minister to speak.

The Hon. Sri K. KOTI REDDI :— ఉపాధ్యక్షా, ఈ తీర్మానం అక్షరరీత్యా ఒప్పుకోవలెనంటే కష్టముగా యుంటుంది. The spirit behind it మాత్రమే తీసుకోవలసి యుంటుంది. దీంట్లోని ముఖ్య ఉద్దేశ్యముతో ప్రభుత్వానికి ఏలాంటి ఆక్షేపణ ఉండదు. చట్టరీత్యా కొన్నికష్టాలుంటాయి. అనేకమంది బీదలు ఇప్పుడు గ్రామకంఠములో, గ్రామకంఠమనండీ లేక గ్రామ నత్తమనండీ, ఏదైనా ఒకటే, ఇళ్ళు లేనందువలన పట్టాభూములలోనో, లేక గవర్నమెంటు స్వాధీనములో ఉన్నటువంటి పోరంబోకు భూములలోనో ఈ ఇళ్ళు ఉండడం వల్ల బీదలు కొన్ని ఇబ్బందులు పడుతున్నారు, అందువల్ల ఈ

వీటిని కూడ గ్రామ నత్తములో చేర్చవలసిందని గోపాల క్రిష్ణయ్యగారు కోరుతున్నారు. పట్టాభూములలో ఉండేటటువంటి ఇళ్ళను ఈ దినము గ్రామకంఠములో చేర్చినామంటే, అదంతా public property అవుతుంది, private proprety ని public property గ చేయవలెనంటే అది మన constitution కు విరుద్ధము. Public property బీదలకు ఇళ్ళ స్థలాలకు పట్టా యివ్వాలి, లేక గ్రామ నత్తములో చేర్చడ మంటే private స్థలాన్ని acquire చేయవలెను, గవర్న మెంటు మొదట acquire చేసి ఆ స్థలాన్ని ఈ బీదలకు ఇవ్వ వలసి యుంటుంది. రెండవది గవర్నమెంటు స్వాధీనములో ఉండేటటువంటి పోరంబోకులు కొన్ని ఉంటాయి. వీటిని బీద లకు ఇళ్ళస్థలాలకు గాను ఇచ్చేందుకు సాధారణంగా ఏలాటి ఆక్షేపణలు వుండవు. అయినా, గవర్నమెంటు స్వాధీనములో ఉండే పోరంబోకు భూములుకూడ ఇళ్ళస్థలాలకు ఇచ్చేదానికి కొన్ని సందర్భాలలో ఆక్షేపణ ఉండవచ్చు. ఆ స్థలము గ్రామాని కంతా కూడ కావలసిన స్థలముగా కూడ వుండవచ్చు. లేక దానికి ఒకప్రక్కన వక canal పోతూయున్నదనుకోండి. ఊరికి సమీపములోనే ఆ canal ప్రక్కన కొంత భూమి ఉంటుంది. ఇది మనము సామాన్యముగా చూస్తున్నాము. మొన్న గూడూ రులో కూడ చూసివచ్చాను. ఈ canal ప్రక్కనే, ఆకాంచెము స్థలములోనే కొట్టాలువేసుకొని దాన్ని ఆక్రమిస్తున్నారు. ఆ canal ను వెడల్పు చేయవలెనంటే దాంట్లో ఉండే silt తీసివేయవలసియుంటుంది. ఆ canal కు ఇరుప్రక్కల కొంత మంది బీదవాళ్ళు కొట్టాలు వేసుకొని వుంటారు. అటువంటి పరిస్థితులలో ఈ మట్టి, silt అంతా వారి కొట్టాలమీద వేయ వలసి యుంటుంది. అది చాలా కష్టముగా యుంటుంది. ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో అటువంటి ఆక్షేపణలు కొన్ని స్థలాల్లో ఉంటాయి. గవర్నమెంటు భూమి, గవర్నమెంటు స్వాధీనములో వున్నటువంటిది బీదలకు పట్టాలకు యిచ్చినట్లైతే, కొన్నిచోట్ల public కే చాలా ఇబ్బందిగా వుంటుంది.

అటువంటి స్థలాన్ని బహుశా యిచ్చేదానికి వీలుండదు. అట్లాలేని స్థలాలు అంటే, assessed lands, waste గా

వుండేటటువంటివి సులభముగా యివ్వవచ్చును. ఆయా గ్రామములలో వుండేటటువంటి యీ స్థలాలను పోరంబోకులుగా మార్చి గ్రామకన్తంలో చేర్చవచ్చును. అటువంటి సందర్భాలు కూడా వుంటాయి. ఆ విధంగా assessed waste lands ను పోరంబోకులుగా చేర్చి యిళ్ళస్థలాలకు యివ్వవచ్చునని orders కూడ వున్నాయి. కలెక్టర్లు ఆ విధంగా చేయవచ్చును. అప్పుడప్పుడు కొంచెం legal difficulties వుంటే వుండవచ్చును. ఈ సందర్భంలో ఒకటిమాత్రం చెప్పవలసియున్నది. వాస్తవంగా కూడ ఈ ఇళ్ళ స్థలాల విషయములో towns లోనే కాకుండా గ్రామాలలో కూడ చాల యిబ్బందులు పడుతున్నారు అని చెప్పటకు ఏలాంటి సందేహము లేదు. ఒక బీదలే కాదు, భాగ్యవంతులుకూడా, అంటే హెచ్చు భాగ్యవంతులు కాక పోయినా, middle class peoples అనుకోండి, వారూ సామాన్య రైతులుకూడ గ్రామాలలో ఇళ్ళస్థలాలు లేక చాలా యిబ్బందులు పడుతున్నారు. అందులో ముఖ్యంగా నాకు తెలిసినంతవరకు డెల్టా భూములలోను, black cotton soil, రేగడ ప్రదేశాలలో కూడ ఆ ఇబ్బంది ఇంతా, అంతా అని చెప్పడానికి కాదు. దానికి కొన్ని కారణాలు వుండవచ్చు. కొంతవరకు ఆ గ్రామ సందర్భాలనుబట్టి ఆ యిబ్బంది పడుతున్నారు. Ceded Districts లో నల్లరేగడ ప్రదేశాలలో పెద్ద పెద్ద గ్రామాలున్నాయి. ఆ గ్రామాలలో వుండే రైతులు ఆ వూరిలోపలనే వుండవలె నంటారుగాని, ఆ వూరి ప్రక్కనే స్థలముండినప్పటికినీ, అక్కడ యిళ్ళు కట్టుకోడానికి యిష్టపడరు. కారణము ఆ ఊరిలో వుండేటటువంటి పరిస్థితులనుబట్టి. అక్కడ వుండే fractions, parties బట్టి యిబ్బందులు వుంటాయి అందువల్ల బయట స్థలముండి, ఇస్తామన్నప్పటికీ బయటకు రాకుండా వున్నారు. ఎందుకంటే, సాధారణముగా వాళ్ళు కొట్టాలు వేసుకొంటారు. ఎవరైనా దానిమీద అగ్గి వేస్తే వేయవచ్చుననే అభిప్రాయంతోను, భయంతోను ఇళ్లు ఆ గ్రామ కంఠములో తప్ప మరెక్కడా వుండ నిష్టపడరు.

రెండవ విషయం ఏమిటంటే, గ్రామములను విడిచిపెట్టి గ్రామం బైట దూరంగా ఇళ్లు కట్టుకొనటానికి ఇష్టపడేవాళ్లు కొందరు ఎంత డబ్బైనా పెట్టి స్థలంకొని ఇళ్ళుకట్టుకోటానికి సిద్ధపడుతారు,అట్లాంటి

వాళ్ళు కొంచెము జాస్తిగా వుండినప్పుడు ధరలు విపరీతముగా పెరగడము సంభవిస్తుంది. సాధారణంగా ధనవంతులైనవారే అంతవెలపెట్టి కొనుక్కో గలుగుతారు. నిజంగా Land acquisition చేస్తే ఎకరానికి కనీసము వెయ్యి రూపాయలు ఖరీదు వుంటే ఆ భూమికి రెండువేలు మూడు వేలు ధర చెప్పడము కద్దు. ఈ యిబ్బందులు వల్ల పేదవాళ్ళకే కాక, ఒకమోస్తరు డబ్బు కలవాళ్ళకు గూడా అంత ధర పెట్టి కొనడానికి వీలుండదు. అట్టి సందర్భములో ప్రభుత్వము ఆ భూమిని acquire చేసి పేదవాళ్ళకు యివ్వడానికి సిద్ధంగానే వుంటుంది. అయితే ప్రభుత్వానికి డబ్బుతో కొనుక్కుంటాము అనే టటువంటి వారివద్ద నుంచి ధరఖాస్తులు యేమీ సామాన్యంగా రావడం లేదు. నాకు తెలిసినంత మట్టుకు ఏవో కొన్ని ధరఖాస్తులు వస్తున్నవి కాని, భాగ్యవంతుల వద్దనుంచిగాని, Middle class వారి వద్దనుంచి కాని ధరఖాస్తులు యేమీ రావడం లేదు. బహుశ యితరుల భూములు యింత ఖరీదుపెట్టి తీసుకొన టానికి యిష్టపడక పోవచ్చు. సాధారణముగా పేదవాళ్ళుగా వుండేవారి వద్దనుంచే ఈ ధరఖాస్తులు వస్తున్నవి. ఇంకను గ్రామాలలోగాని, పట్టణము లలోగాని ఇళ్ళు లేకుండా అవస్థలుపడేవారు హరిజనులే కాకుండా యితరులుకూడా చాలామంది వుంటున్నారు. వారికి కూడా ఇళ్ళ స్థలాలు చాలా ముఖ్యమని ప్రభుత్వమువారి అభిప్రాయం. ఆ విషయములో మాత్రం ప్రభుత్వము సహాయపడుతోంది. భూములు రైతులవద్ద వున్నప్పటికిని అవన్నీ acquire చేసి యివ్వడానికి పూనుకుంటుంది. అదంతయు సులభంగా acquire చేయవచ్చు. ఎంత acquire చేసినప్పటికినీ, దానికిగాను యివ్వవలసిన సొమ్ము యీ పేదవాళ్ళు యివ్వగలరా అనేదే ఒక ప్రశ్న. భూములు లేనిచోట చాలా value ఉండవచ్చును. అటువంటి సందర్భములో దానికి కావలసిన మొత్తమును గవర్నమెంటు యిచ్చేదానికి సిద్ధంగావుంటుందా లేదా అనే విషయమునుగురించి ప్రభుత్వము ముఖ్యంగా ఆలోచిస్తున్నది. హరిజనులకే కాకుండా గ్రామాలలో వుండేవారికి గూడా House sites acquire చేసి యిచ్చేదానికి ఎంతమట్టుకు వీలు అవుతుందో ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఆ భూములు acquire

చేయటానికి అందుకు కావలసిన మొత్తము యిచ్చేదానికి ప్రభుత్వము సిద్ధంగా వుండాలి. ప్రభుత్వము యీ విషయము యింకా ఆలోచించి తుది నిర్ణయానికి రాలేదు. చాలా మంది సభ్యులు యీ Land acquisition proceedings వల్ల చాలా ఆలస్యము జరుగుచున్నది అని చెప్పారు. ఆలస్యము అయితే కావచ్చుకాని Act లో special Emergency provisions వున్నవి. అవి వుపయోగించితే ప్రభుత్వం ఏ ఆలస్యము కాకుండా వెంటనే స్వాధీనము చేసుకోటానికి వీలు అవుతుంది. కొన్ని ఆరు నెలలు పట్టితే మరికొన్ని ఒక సంవత్సరము, రెండు, మూడు సంవత్సరాలు కూడా పట్టవచ్చును. కొన్నిచోట్ల వెంటనే acquire చేసిన కేసులు గూడా వున్నవి. గనుక ఆ emergency special provisions ను వుపయోగించి శీఘ్ర కాలంలోనే యీ sites ను సంపాదించడానికి అవసరమని తోస్తే ప్రభుత్వం తప్పకుండా సిద్ధపడుతుంది. అని నేను చెప్పగలను. ప్రభుత్వము యిటువంటి విషయాలలో ఏవిధంగాను వెనుకంజ వేయదని చెబుతున్నాను.

ఈ తీర్మానములోని విషయము ఒప్పుకోవలసిన విషయమే. దీనికోసం యిదివరకు ఎందుకు ప్రభుత్వము ఆలస్యం చేసిందని కొంతమంది సభ్యులు అంటున్నారు. నిజానికి యీ అవకాశము యీ సభ్యులందరికి కలిగినందువల్ల అనేక విషయాలు ప్రభుత్వము మన శాసన సభ్యులద్వారా తెలుసుకోవటానికి సాధ్యమయింది. ఏ ఏ గ్రామాలలో ఎంత మంది యెందుకు యీ విధంగా యిల్లు కట్టుకోటానికి స్థలాలు లేకుండా యిబ్బంది పడుతున్నారో, ఆ యిబ్బందులకు కారణములు యేమిటో, దీనికి బాధ్యులు ఎవరో, యివన్నీ తెలుసుకోవల్సివుంది. దీని కన్నిటికి ప్రభుత్వమే కారణము కాగలదా? ప్రభుత్వము క్రింద వున్న రివిన్యూ వుద్యోగస్థులు, గ్రామ మునసబు కరణాలు, రివిన్యూ యిన్స్పెక్టరు, తహశ్శీలుదారు వీరందరు యీ యిబ్బందులు కలుగజేస్తున్నారని కొంతమంది సభ్యులు అంటున్నారు. అనేకమంది గౌరవ సభ్యులు ఒక్కొక్క గ్రామం గురించి వివరించారు. ఈ విషయాలన్నియు ప్రభుత్వము పరిశీలించ వలసి యున్నది. అందువల్ల ప్రభుత్వము శీఘ్ర కాలములోనే వీలు అయినంత త్వరలో పేదవారికి యిండ్లస్థలాలు

సంపాదించి యివ్వాలనే వుద్దేశ్యముతో వున్నది. ఆలస్యం కాకుండానే ప్రభుత్వము చర్య తీసుకుంటుందని చెబుతున్నాను.

సభ్యులు కొంతమంది యీ గ్రామకంఠాలు నత్తాల విషయము చెప్పారు. మన దేశములో రాను రాను జనసంఖ్య పెరుగుతున్నది. జనసంఖ్య పెరగడమువల్ల గ్రామాలలో వున్న ఖాళీప్రదేశాలన్నియు ఆక్రమించుకొనిగాని, కొనుక్కొనిగాని యిళ్ళు కట్టుకున్నారు. రాను రాను ఈ ఖాళీస్థలాలు బొత్తిగా లేకుండా పోయినవి. అందువల్ల ప్రజలు యిళ్ళకు స్థలము దొరకకుండా యిబ్బందులు పడుతున్నారు, ఈ యిబ్బంది శీఘ్రకాలంలోనే నివృత్తి చేయమని ప్రతి సభ్యుడు కోరుతున్నాడు. Population increase అయింది. నూటికి పది పదకొండు వంతులు పెరిగిపోయిందని స్పష్టమగుచున్నది. గోపాలకృష్ణయ్యగారు ఒక గ్రామ విషయం చెప్పారు. ఆ గ్రామములో మాత్రం నూటికి ముప్పది మందో, ముప్పది అయిదుమందో పెరిగారని అంటున్నారు. ఆ ప్రకారంగా చూస్తే పూర్వములాగా ప్రభుత్వం ఎంతమందికి యిళ్ళ స్థలాలు సంపాదించి యివ్వగలదు? నిజానికి యిటువంటి పరిస్థితులు ఆంధ్రదేశములో ఏర్పడి యుంటే ప్రభుత్వము యింతవరకు అవలంబిస్తున్న విధానం మాత్రం మార్చుకోవలసి వుంటుందని నా అభిప్రాయము. నేనేగాదు ప్రభుత్వము కూడా కాదు, పలువురు ఆలోచించవలసిన విషయమే. కొన్ని దేశాలలో Population పెరగకుండా ఏవో నవీన పద్ధతులను అవలంబిస్తున్నారని కొంతమంది పెద్దలద్వారా తెలుసుకుంటున్నాము.

రష్యా దేశములోనూ, జర్మనీ దేశములోను వారు అవలంబించే విధానాలు నేను చెప్పదలచుకోలేదు. పశ్చిమ దేశము నుంచి కొంతమంది వచ్చి నవీన పద్ధతులు బోధింప సాగించారు. పేదవారైన వారికి యిళ్ళ స్థలాలు మనరాష్ట్రములో దొరకగలవు. ప్రభుత్వము సంపాదించ గలదు. వారు యీ నవీన పద్ధతులు

అవలంబించేటంతటి అవసరము కనబడదు డబ్బుకలవారికి ఉచితముగా స్థలాలు అనవసరం. మన దేశము వ్యవసాయిక దేశము. గొప్పనదులున్నవి జనసంఖ్య పెరిగినను ఫరవాలేదు. ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవాలి. వ్యవసాయము వృద్ధికి తెచ్చుకుంటే, ఒక పంటకు నాలుగు పంటలు పండించుకోవచ్చు. కనుక భయపడనవసరము లేదు.

ఒకవేళ శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు చెప్పిన ప్రకారం జనసంఖ్య పెరుగుతే, మనం యేమైనా ఆలోచించవలసి వుంటుందేమోగాని, కొద్ది పెరుగుదల అంటే, 10% జనాభివృద్ధి పెరిగిన యెడల, యేమీ చేయనక్కరలేదు. Population ను తగ్గించవలసిన విధానము గురించి మీరు భయపడనవసరం లేదు. జనసంఖ్య నూటికి పదివంతులు increase అవుతే, వారికి కావలసిన house-sites కు సంబంధించిన భారం మేము వహిస్తాము. ఒక వేళ నూటికి ముప్పదివంతులు చొప్పున పెరుగుతే, ఆ విషయంలో ప్రభుత్వం యేమైనా ఆలోచించవలసి వున్నది. లేకపోతే, అటువంటి అధిక జనాభాకు యిండ్లస్థలములు చూపిస్తాము అని చెబుతున్నాను. ఇప్పుడు తీసుకువచ్చిన తీర్మానం ప్రకారం ఇంతవరకు వున్నటువంటి పరిస్థితులనుబట్టి అవలంబించాలంటే (శ్రీ గోపాలకృష్ణయ్యగారు కూడా చెప్పారు), actual గా ఆ wording ప్రకారము అవలంబించ నక్కరలేదని చెప్పారు. ఉదహారణకు ఒక revenue village వుందనుకోండి. ఆ revenue village లో hutments వుండే స్థలమును గ్రామ నత్తములో చేర్చమని చెప్పారు. అనేక గ్రామాలు చూస్తున్నాము. అక్కడ వక రోడ్డుప్రక్కన కొన్ని యిండ్లు వుంటవి. అక్కడక్కడ కొన్ని కొన్ని ఇండ్లు దగ్గరదగ్గరగా వుంటున్నవి. అక్కడక్కడ యీ hutments పెరగడం జరుగుతూ వుంటుంది. Strict గా ఈ resolution ప్రకారం జలపాలంటే, ఆయా hutmentsను ఆయా గ్రామ కంఠాలలో చేర్చాలంటే కష్టము. 20, 30 యిండ్లు వక చిన్న గ్రామానికి ప్రక్కన దగ్గరగా వుండే hutments అన్నిటినీ ఆ గ్రామంలో చేర్చ వీలుంటుందని శ్రీవావిలాలగోపాలకృష్ణయ్యగారు అన్నారు. అటువంటి సందర్భాలు వచ్చినప్పుడు, వాటి విషయం ఆలోచించవలసి వుంది.

కొన్ని కొన్ని చోట్ల నల్లరేగడి ప్రాంతాలు వున్నవి. అట్టి నల్లరేగడి ప్రాంతాలు అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలలో అంతా వున్నవి. ఆ ప్రాంతాలు ఆ విధంగా వున్నాయని చెప్ప వచ్చు. అక్కడ 1, 2, 3 ఇండ్లుకూడా వున్న గ్రామాలు ఈ నాడు వున్నాయి. నేను పుట్టిన గ్రామంలోకూడ 7, 8 ఇండ్లకు పైన లేవు. ఒక స్వంతదారుని భూమిలో 4, 5 ఇండ్లు కట్టుకో వలసి వున్నప్పుడు, ఆతని దాయాదులు పట్టాలు లేకుండగనే ఇండ్లు కట్టుకోవడం జరుగుతోంది. అవి మీరు శివార్లు అంటారు. పల్లెటూర్లని మే మంటాము. ఆ శివార్లలో కొంతమంది పట్టాలు లేకుండగనే ఇండ్లు కట్టుకొని ఐకమత్యముతో వున్నారు. వారిలో యెలాంటి తగాదాలు లేవు ఆ రీతిగావుండే గ్రామాలు అనేకముగా వున్నవి. ఇప్పుడు నిజంగా వారికి యెలాంటి ఇబ్బంది లేదు. వారికి యెటువంటి ఇబ్బందులు లేని సందర్భంలో వాటిని శివార్లకు మార్చవలసిన అవసరం లేదు. ఆ భూములుపై చెల్లించే పన్ను రు. 0–6–0, 0–4–0 తగ్గించవచ్చు. నిజంగా బీదలుగా వుండి, ఇండ్లపై పన్నును యెంతోమంది రైతులు ఇస్తామన్నారు. వారు బీదలు కారా? ఆ రైతులకు యే ఇబ్బందులు లేవు అక్కడ వారు పట్టాలు తీసుకొంటూ వచ్చినా కూడా వాటిని గ్రామకంఠాలకు, గ్రామనత్తాలకు మార్చమంటే కష్టం. పనిచేసే పేదలు వుండే భూమిపై వాటికి యెటువంటి నిర్బంధము లేకుండా వుండి, అటువంటివారికి హక్కులు లేకుండా వుంటే వారికోసము చేయవలసివస్తుంది. (interruption)

Sri R. SIDDANNA GOWD:— అధ్యక్షా, రైతుల హక్కులను యీనాడు protect చేయటం అత్యవసరం. వారు వారి హక్కుల కోసమని, వారికుండే ఆస్తి పాస్తులను తాకట్టులుపెట్టి, ఆ తాకట్టులను వారు తీర్చుకొనలేక, ఆ కొదువబెట్టిన భూములను పోగొట్టుకుంటున్నారు. కాబట్టి, వారికి ఆ భూములపై పట్టాలు యివ్వ వలసినదని, ఆ విధంగా చేయటం అత్యుత్తమమని నా అభిప్రాయం.

The Hon. Sri K. KOTI REDDI:—మా గౌడుగారు నేను చెప్పినది గ్రహించలేదని అనుకొంటున్నాను. కొన్ని కొన్ని ప్రదేశాలలో ఒక రైతుకు 6 గురుమంది కొడుకులు. దాయాదులు 3 గ్గురు, యీ 9 మందిచేరి, ఒక పట్టాభూమిలో యిండ్లు

కట్టుకొని, సఖ్యతతో కాలం గడుపు కొంటున్నారు. ఈ పెద్ద సంసారమునకు 4, 5 యెకరాలువుంటే, ఒక్కొక్కడు 10, 15 సెంట్లు భూమిసాగుచేసు కొంటున్నారు. వారు ఒండొరులతో తగాదాలు పడటంలేదు ఆ విధంగాగాక, యిబ్బందులు పడే గ్రామాలు లేవు. అటువంటి చోటులలో యీ విధంగా మార్పులు అవసరం కాకపోవచ్చు. అటువంటప్పుడు లేని తగాదాలు తెచ్చిపెట్టుకోవటం యెందుకు? ఒక దానికి ఒప్పుకుంటే, అంతా చేయవలసి వస్తుంది. అందుచేతనే నేను వుదహారణ చెప్పుతూ, యింతా mention చేశాను.

Government శ్రద్ధవహించి వీలుండేచోట్ల పేదలకు భూములు applications పెట్టుకుంటే, యిండ్ల స్థలాలు యిస్తున్నాము. పట్టాలు యివ్వడానికి తగిన financial సహాయము కోరితే, తప్పకుండా చేస్తాము. Government యే అభ్యంతరం లేకుండా సహాయము యిస్తుంది, రెండవది Government స్వాధీనములో వుండే భూములు, ఇతరుల ఆక్షేపణలు లేనిభూములు గ్రామకంఠాలలో చేర్చడానికి ప్రయత్నిస్తాము అటువంటి సందర్భాలలోతప్ప మిగతా విషయాలలో ముఖ్యంగా చేయవలసింది యేమీలేదు. Private lands ఇప్పుడు పేదరైతుల చేతుల్లో వుంటే ఆ భూమిని public property గా declare చేయాలంటే, అది constitutional గా విరుద్ధము. అది మంచిది కాదు. అట్లాచేస్తే తగాదాలకు పోవాలి. (Interruption) అసలు Constitution పుట్టింది అటువంటి మహాను భావుల కోసమే; ప్రజలు యితరులకు అయిష్టమైన కోర్కెలు కోరుతుంటే ఈ Constitution వ్రాయబడింది. Constitution ప్రజల హక్కులను కాపాడటకే చేయబడింది. Public rights secure చేయడానికి Constitution వుంది కాని మనం కోరిన కోర్కెల నన్నిటినీ యివ్వడానికి Constitution వుందా? అలానే West Godavary District లో ఒక గ్రామంలో ఇదివరకటినుంచీ ఉన్నటువంటి ఒక పశువుల stand ను మొన్న Grow More Food Campaign క్రింద దాన్ని సాగుచేసుకోడానికి ఎవరో అడిగితే ఇచ్చారు. దాన్ని ఒకటి రెండు సంవత్సరాలు చేసుకొన్నాడు, తరువాత దానికి పట్టా ఇమ్మని అడిగితే

పట్టా ఇవ్వలేదు. మనుష్యులకు ఉన్న అవసరాలన్నీ పశువులకు కూడా ఉంటాయి. కాబట్టి ఆ stand పశువులకు అవసరం అని చెప్పాను. కావలిస్తే మీరు Department కు వ్రాసుకోండి అని చెప్పాను. అందువల్ల ఇదివరకు కొంతమంది సభ్యులు చెప్పిన వాటి విషయములో Government ఆలోచిస్తుంది. ఇంకా అనేక విషయాలు ఉన్నాయి, వాటిని గురించి కూడా ఆలోచిస్తుంది.

Deputy SPEAKER —మీరు 30 నిముషాలు అడిగారు. దాన్ని బట్టి నేను fix చేశాను.

The Hon. Sri K. KOTI REDDI — శ్రీ గోపాల కృష్ణయ్య గారు చెప్పినదాని సారాంశము ఒప్పుకుంటున్నాం. దాన్ని గురించి ఆలోచిస్తాం అని చెప్పుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI — శ్రీ గోపాల కృష్ణయ్యగారికి రెవిన్యూ మినిష్టరు చెప్పిన దానిమీద వీలుగా వుంటే విరమించుకోవచ్చు, లేకపోతే తెలియచేయవచ్చు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH — అందరూ చెప్పినదాన్ని నేనెందుకు కాదనాలి? అందరూ ఒప్పుకుంటేసరే! లేకపోతే నేను ప్రెస్ చేస్తున్నాను. నేను ప్రెస్ చేస్తున్నానండి.

DEPUTY SPEAKER — ఇది శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారి resolution. దీనిమీద House యొక్క అభిప్రాయాన్ని తీసుకుంటాను.

The question is

"This Assembly recommends to the Government that all the hutments and houses constructed or built along the sites within any revenue village, be included in the Gramakantham and exempted from the land revenue, ground rent, etc, except the house tax, and further recommends that all applications pending for house sites be granted within three months, so as to enable them to construct within six months."

The resolution was carried.

Deputy SPEAKER — నేటికి ఈ సభా కార్యక్రమం ముగిసింది. రేపు (శుక్రవారం 14 వ మే 1954) ఉదయం 9 గంటలకు తిరిగి సభా కార్యక్రమము ప్రారంభమవుతుంది.

The House will now adjourn to meet again at 9.00 A. M. to-morrow, the 14th May 1954.

The House then adjourned.